

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-5-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 89 పేజీలు: 10+4 వెల: 6.50



కాళేశ్వరం ఇఎన్‌సి హరీరాంపై సస్పెన్షన్ వేటు 2

భాక్రా మిగులు నీటిని మాకిచ్చేయండి: హర్యానా 5


## జనాభా లెక్కలతోనే కులగణన

### కేంద్ర కేబినెట్ ఆమోదం



రూ.18,658 కోట్ల రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం

కేబినెట్ వివరాలు మీడియాకు వెల్లడించిన కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** జనాభా గణనలో భాగంగానే కులగణనను కూడా చేపట్టేందుకు ప్రధానిమోడీ ప్రభుత్వం నిర్ణయించింది. జనాభా గణనలోనే కులగణను అత్యంత పారదర్శకపద్ధతిలో చేరుస్తామని తేల్చింది. ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ రానున్న జనాభా గణనలో కులగణను చేర్చాలని నిర్ణయించింది. కులగణన చుట్టూనే ఉన్న రాజకీయ చర్చపై కేబినెట్‌లో చర్చజరిగింది. ఇండియా కూటమి ఈ కులగణను రాజకీయ సాధనంగా ఉపయోగించుకోడానికి ప్రయత్నిస్తోందని కూడా ప్రస్తావనకు వచ్చింది. కేబినెట్ వివరాలను కేంద్రసమాచారమంత్రి అశ్వినివైష్ణవ్ మీడియాకు వివరించారు. కాంగ్రెస్ ఇండియా కూటమి భాగస్వాములు కులగణను రాజకీయ అస్త్రంగా మాత్రమే ఉపయోగిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి సర్వేలు సమాజంలో పలు సందేహాలను లేవనెత్తాయని సామాజిక నిర్మాణం రాజకీయాలవల్ల చెదిరిపోకుండాచూసుకోడానికి సర్వేలకు బదులుగా కులగణను జనాభా గణనలో చేర్చాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. జనాభా గణనలో ప్రతి వ్యక్తినుంచి డేటాను సేకరిస్తారని, అయితే సర్వేలోజనాభా నమూనా లేదా ఉపవిభాగాలనుంచి మాత్రమే డేటాను సేకరిస్తారని >>2



బుధవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో టెన్త్ ఫలితాలు విడుదల చేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో డి.సిఎం భట్టి, మంత్రి పొన్నం తదితరులు

## పదో తరగతి ఫలితాల్లో 92.78% పాస్

### బాలికలు 94.26%.. బాలురు 91.32 శాతం ఉత్తీర్ణత

ఫలితాలను విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్

జూన్ 3 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మార్చిలో జరిగిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతఏడాది కంటే ఈ ఏడాది 1.47% ఉత్తీర్ణత పెరిగింది. గత ఏడాది 91.31 శాతం మంది ఉత్తీర్ణులు కాగా.. ఈఏడాది అదికాస్త 92.78 శాతానికి పెరిగింది.10వతరగతి ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో విడుదల చేశారు. ఎస్ఎస్‌సీ వార్షిక పరీక్షలు మార్చి 21 నుంచి ఏప్రిల్ 3 వరకు జరిగిన విషయం తెలిసిందే. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ఈ ఏడాది కూడా బాలికలే టాప్‌లోనిలిచారు.ఫెయిలైన విద్యార్థులకు జూన్03నుంచి 13వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నారు. ఎస్ఎస్‌సీ ఫలితాల విడుదల కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, పాఠశాల విద్య డైరక్టర్ ఈవి నరసింహారెడ్డి, ప్రభుత్వ పరీక్షల సంచాలకులు కృష్ణారావు, అడిషనల్ డైరక్టర్లు లింగయ్య, శ్రీనివాసాచారి, రమణ కుమార్ పాల్గొన్నారు. ఎస్ఎస్‌సీ పరీక్షలకు 5,07,107 మంది >>2

## 'ఫామ్‌హౌస్' కెసిఆర్‌కు అభివృద్ధి కనిపిస్తదా?

కాలుకదపని కెసిఆర్ ప్రతిపక్ష నాయకుడిగా జీతభత్యాలు, సకల సౌకర్యాలకు అనర్హుడు

ఆయన మనసంతా విషంతో నిండింది..

తెలంగాణ రాష్ట్రం ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయ్యిందా?

పదేళ్లు దోచుకున్న బిఆర్‌ఎస్‌కు కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు లేదు

కెసిఆర్‌పై సిఎం రేవంత్‌రెడ్డి ఫైర్



బుధవారం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** శాసనసభలో ప్రతిపక్ష నాయకుడి హోదాలో ప్రభుత్వ నిర్ణయాలు, ప్రజాసమస్యల పరిష్కారం, పథకాల అమలులో లోపాలను ఎత్తిచూపడం, తగిన సూచనలు ఇవ్వడంతోతోపాటు ప్రభుత్వం చేస్తున్న మంచిపనులను అభినందించాల్సిన పోయి పార్టీ ఓటమితో మనసంతా విషంతో నింపుకొని తెలంగాణ రాష్ట్రమిచ్చిన కాంగ్రెస్ ఆనాడైనా ఈనాడైనా తెలంగాణకు విలన్ అంటావా అని బిఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, నేటి ప్రతిపక్షనాయకుడు హోదా అనుభవిస్తున్న కెసిఆర్‌ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఫామ్‌హౌస్‌లో పడుకునుండే ఆయనకు కాంగ్రెస్ ప్రజాపాలనా, రాష్ట్రాభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ ప్రజాపథకాలు ఎక్కడ కనబడతాయని, ఇంట్లో నుండి కాలుపదపని ఆయనకు ప్రతిపక్ష నాయకుడి హోదా, తీసుకుంటున్న జీతభత్యాలు, పొందుతున్న సకల సౌకర్యాలకు అర్హతలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. పదేళ్ల రాష్ట్రాన్ని దోచుకున్న నీకు కాంగ్రెస్‌ను విమర్శించే హక్కులేదు. ఆగమైంది తెలంగాణకాదు కెసిఆర్ కుటుంబమన్నారు. తెలంగాణ ప్రభుత్వం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో బుధవారం మధ్యాహ్నం అధికారికంగా నిర్వహించిన శ్రీ మహాత్మ బసవేశ్వర 892వ జయంతోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రేవంత్‌రెడ్డి విశిష్ట అతిథులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ, వేం నరేందర్‌రెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎంపి సురేష్ షెట్కర్, మాజీ ఎంపి, >>2



## కులగణనకు కాంగ్రెస్ మద్దతు

### తెలంగాణ సర్వేను ఆదర్శంగా తీసుకోవాలి: రాహుల్ గాంధీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్30:** దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తే, కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా సహకరిస్తుందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ కీలక >>2

## మోడీకి థాంక్స్

తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోంది..


జనాభా లెక్కల్లో కులగణన చేయాలన్న కేంద్ర నిర్ణయంపై సిఎం రేవంత్ హర్షం 7


## యాసంగి ధాన్యం కొనుగోలుకు రూ.15,000 కోట్లు




బుధవారం కలెక్టర్లతో విడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న మంత్రి ఉత్తమ్

ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు

బోనస్‌ను ఎప్పటికప్పుడు చెల్లించాలి: అధికారులకు మంత్రి ఉత్తమ్ కీలక ఆదేశాలు

కలెక్టర్లతో మంత్రి విడియోకాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 30:** యాసంగిలో పండిన పంటను కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15,000 కోట్లు విడుదల చేసిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయాలని, రైతుల నుంచి సేకరిస్తున్న సన్న ధాన్యం క్వింటాల్‌కు రూ.500లు చొప్పున ఇస్తున్న బోనస్ ఎప్పటికప్పుడు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం దిగుబడిలో ఖరీఫ్ సీజన్‌లో యావత్ భారతదేశంలోనే రికార్డ్ సృష్టించిన తెలంగాణ రాష్ట్రం రబీ సీజన్‌లోనూ అదే రికార్డ్ సృష్టించబోతుందని పేర్కొన్నారు. యాసంగిలో తెలంగాణ రైతాంగం 54.89 లక్షల ఎకరాలలో సాగు చేయగా 127లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేస్తున్నామని తెలిపారు. 70లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గాను ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించుకున్నట్లు ప్రకటించారు. బుధవారం పౌర సరఫరాల శాఖా కేంద్ర కార్యాలయం నుండి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై మంత్రి ఉత్తమ్ కలెక్టర్‌లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. వేరువేరు ప్రాంతాల నుండివ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరాల శాఖా రూపొందించిన విధివిధానాలను పౌర సరఫరాల శాఖా ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ మంత్రి ఉత్తమ్‌కు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ ఆయా జిల్లాల కలెక్టర్‌లతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సునిషితమైనదని రానున్న 20 రోజులు అత్యంత కీలకమైనవని ఈ సమయంలో కలెక్టర్లు >>2



## జాతీయ భద్రతా సలహా బోర్డు పునరుద్ధరణ

### ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర సర్కార్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** పహల్గామ్ దాడితో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాతున్న వేళ జాతీయ భద్రతా సలహా బోర్డును కేంద్రం పునరుద్ధరించింది. బోర్డు ఛైర్మన్‌గా రీసెర్చి అనాలిసిస్ వింగ్ మాజీ చీఫ్ అలోక్ జోషిని నియమించింది. ఏడుగురు సభ్యులతో ఏర్పాటు చేసిన ఈ బోర్డులో విశ్రాంత మిలిటరీ, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు ఉన్నారు. బోర్డు సభ్యులుగా శిలీ సిన్హా, తిరీ సింగ్, మోంటీ ఖన్నా, మాజీ ఐఎఎస్‌లు రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్, మాజీ ఐఎఫ్ఎస్ అధికారి బి. వెంకటేశ్ వర్మలకు చోటు కల్పించింది. మరోవైపు పహల్గాం ఉగ్రవాద దాడి తరువాత ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో బుధవారం కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ(సిసిఎస్), రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిపిఎ), ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఇఎ) సమావేశాలు జరిగాయి. పాక్‌తో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మోదీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు పాల్గొన్నట్లు తెలుస్తోంది. భారత పర్యటకులపై పహల్గాంలో ముష్కరులు రెచ్చిపోయిన తర్వాత రెండోసారి కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ (సిసిఎస్ ) సమావేశం జరిగింది. అంతకుముందు ఏప్రిల్ 23న ఓసారి జరిగింది. జమ్ముకశ్మీర్‌లో విజయవంతంగా ఎన్నికలు నిర్వహించడం, అక్కడ అభివృద్ధి, ఆర్థిక వృద్ధి, స్థిరమైన పురోగతిని ఓర్వలేకే ముష్కరులు పహల్గాంలో రెచ్చిపోయారని అభిప్రాయపడ్డారు. ఆ తర్వాత పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదానికి మద్దతు ఇస్తుందని, సింధూ జలాల ఒప్పందాల రద్దు సహా పలు కఠిన నిర్ణయాలు తీసుకున్నారు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో మంగళవారం కీలక భద్రత సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్‌తో పాటు త్రివిధ దళాల అధిపతులు పాల్గొన్నారు. ఈ క్రమంలో భారత సాయుధ దళాల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉందని ప్రధాని మోదీ తెలిపారు. ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ప్రకటించారు.



## ఆప్ పాలనలో రూ.2వేల కోట్ల కుంభకోణం

### సిసోడియా, జైన్‌లపై మరోకేసు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు, మాజీ మంత్రులు మనీశ్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లకు మరో అవినీతి కేసు చుట్టుకుంది. ఢిల్లీ వ్యాప్తంగా ఆప్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పాఠశాలలు, క్లాస్ రూంల నిర్మాణంలో భారీ కుంభకోణం జరిగిందని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆరోపించింది. ఆప్ హయాంలో మొత్తంగా 12 వేల స్కూళ్లు, క్లాస్ రూంల నిర్మాణం చేపట్టగా అందులో రూ.2 వేల కోట్ల అవినీతి జరిగిందని తేల్చింది.దీనిపై నాటిఉప ముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోడియా, మాజీ మంత్రి సత్యేంద్ర జైన్‌లపై కేసు నమోదు చేసింది. >>2

## దేశంలోని 440 జిల్లాల్లో ప్రమాద ఘంటికలు




### భూగర్భ జలాల్లో అధిక మోతాదులో నైట్రేట్

విచ్చల విడిగా యూరియా వాడకం

రాష్ట్రంలోని రంగారెడ్డి, ఆదిలాబాద్, సిద్దిపేట జిల్లాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నైట్రేట్ అత్యధికంగా ఉండి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ప్రధానంగా దేశంలోని 440 జిల్లాల్లోని భూగర్భ జలాల్లో నైట్రేట్ అత్యధికంగా ఉంది. 20 శాతం నమూనాల్లో అనుమతించదగినదాని కన్నా ఎక్కువ నైట్రేట్ ఉన్నదని గుర్తించడం జరిగింది. భూగర్భ జలాల్లో నైట్రేట్ అత్యధికంగా ఉన్న జిల్లాలు దేశవ్యాప్తంగా 15 కాగా, వీటిలో తెలంగాణలోని రంగారెడ్డి, ఆదిలాబాద్, సిద్ధిపేట, ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు ఉన్నాయి. ఈ మేరకు దీనికి సంబంధించిన వివరాలను కేంద్ర భూగర్భ జలాల మండలి (సీజీడబ్ల్యూబీ) విడుదల చేసిన వార్షిక భూగర్భ జలాల నాణ్యత నివేదిక-2024-25లో వెల్లడించింది. ఈ మేరకు విడుదల చేసిన ఒక నివేదికలో ఈ విషయాలను వెల్లడించింది. నైట్రేట్ కాలుష్యం వల్ల పర్యావరణం, ప్రజారోగ్యం దెబ్బతింటాయి. ముఖ్యంగా నైట్రోజన్ ఆధారిత ఎరువులు, పశువుల పెంటలను ఉపయోగించే వ్యవసాయ ప్రాంతాలపై ఈ ప్రభావం తీవ్రంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేసింది. 9.04 శాతం నమూనాల్లో ఫ్లోరైడ్ స్థాయిలు సురక్షిత పరిమితి కన్నా అధికంగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందని వెల్లడించింది. అలాగే 3.55 శాతం నమూనాల్లో ఆర్సెనిక్ కాలుష్యం ఉన్నట్లు పేర్కొంది. నైట్రేట్ స్థాయిలు 40 శాతానికిపైగా నమూనాల్లో కనిపించిన రాష్ట్రాలు రాజస్థాన్, కర్ణాటక, తమిళనాడు కాగా, మహారాష్ట్రలో 35.74శాతం, తెలంగాణలో 27.48 శాతం, ఆంధ్ర ప్రదేశ్‌లో 23.5 శాతం, మధ్య ప్రదేశ్‌లో 22.58 శాతం నమూనాల్లో నైట్రేట్ అధికంగా కనిపించింది. ఉత్తరప్రదేశ్, కేరళ, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల్లో నైట్రేట్ స్థాయి తక్కువగా ఉంది. సురక్షితత పరిమితి పరిధిలో ఉన్న రాష్ట్రాలు అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, గోవా, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్‌ఉన్నాయి. కాగా తెలంగాణలో వ్యవసాయ పంటల సాగులో రసాయనిక ఎరువుల వాడకం ఏటా భారీగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. పైర్లు పచ్చగా, ఏపుగా పెరిగి అధిక దిగుబడులు సాధించాలన్న ఉద్దేశ్యంతో రైతులు >>2

## రూ.1,400 కోట్లు రుణం సేకరించిన సర్కార్



### వెల్లడించిన ఆర్బీఐ

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కారు రిజర్వు బ్యాంకు నుంచి మరో 1,400 కోట్ల రూపాయల మేర రుణం తీసుకుంది. ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను తనఖా పెట్టడం ద్వారా ఈ రుణాన్ని సేకరించింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.14 వేల కోట్ల రుణ సమీకరణ కోసం ఆర్బీఐకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ఈ నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో బహిరంగ మార్కెట్లో నిర్వహించిన ఈ వేలం ద్వారా ఈ మొత్తం సేకరించినట్టు ఆర్బీఐ వెల్లడించింది.

ఈ సొమ్ములో 27 ఏండ్లకాల పరిమితితో 6.79 శాతం వార్షిక వడ్డీకి 700 కోట్ల రూపాయలు తీసుకున్నది. మరో 700 కోట్ల రూపాయలను 31 ఏండ్లకాల పరిమితితో 6.79 శాతం వార్షిక వడ్డీకి సేకరించింది. కాగా ఈ నెలలో ఇప్పటి వరకు మూడు దఫాల్లో 4,400 కోట్ల రూపాయల చొప్పున రుణాన్ని సేకరించింది. ఇందులో భాగంగా ఈ నెల 8వ తేదీన 1,000 కోట్ల రూపాయలు, 15వ తేదీన 2 వేల కోట్ల రూపాయలు, ఇప్పుడు మరో 1,400 కోట్ల రూపాయలను రిజర్వ్ బ్యాంక్ నుండి తీసుకున్నది. ఇక ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ రుణాల కింద 64,539 కోట్ల రూపాయలను సమీకరించనున్నట్లు వార్షిక అంచనా బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.


ముగిసిన ఎప్ సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు 2

రేపటి నుంచి 4 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు

124 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు



ఐసిఎస్ఇ బోర్డు 10వ తరగతి, 12వ తరగతి ఫలితాలు బుధవారం విడుదల చేయడంతో గురుగ్రామ్‌లోని ఒక పాఠశాల విద్యార్థుల ఆనందోత్సాహాలు

## జనాభా లెక్కలతోనే కులగణన

>> మంత్రి ఆరోపించారు. జనాభా, కులగణన అనేది కేంద్రం పరిధిలోనిది అయినా కూడా కొన్ని రాష్ట్రాలు సర్వేలపేరిటచేసి పారదర్శకత పాటించలేదని విమర్శించారు. భారత రాజ్యాంగంలోని 246 అధికరణం ప్రకారం జనాభా గణన ఏడవ షెడ్యూలులోని యూనియన్ జాబితాలో 69వ స్థానంలో ఉందని గుర్తుచేసారు. కొన్ని రాష్ట్రాలు కులాలను లెక్కించేందుకు సర్వేలునిర్వహించాయని, మరికొన్ని రాష్ట్రాలు సత్ఫలితాలు సాధించాయన్నారు. కొవిడ్19 తర్వాత జనాభా గణన 2021లో వాయిదాపడింది. నాలుగేళ్ల తర్వాత ఆలస్యం తర్వాత ఈ ఏడాది కేంద్రం జాతీయ జనాభాగణను తిరిగి ప్రారంభిస్తోందని ఇప్పటికే 1951నుంచి ప్రతి దశాబ్దంలోనిర్వహిస్తున్న జనాభా గణన గణనీయమైన మార్పులు జరిగినట్లు మంత్రి వివరించారు. ఇతర వెనుకబడిన తరగతుల ఒబిసి జనాభా గురించి స్పష్టమైన అవగాహనకోసం కాంగ్రెస్‌తో సహా రాజకీయ పార్టీలు కుల ఆధారిత జనాభా గణనకోసం వాదిస్తున్నాయి. కులగణనతోపాటే 2025 సీజన్‌లో చెరకు కనీస మద్దతుధరను 4.41శాతంపెంచి క్వింటాలుకు 3.55కి పెంచింది. అలాగే భూగర్భజలాలను పెంపొందించేందుకుగాను పిఎం కెఎస్‌వై కింద పైపులద్వారా పొలాలకు నీటిసరఫరాకోసం 1600 కోట్ల పథకాన్ని కూడా ఆమోదించింది. మూడు రాష్ట్రాల్లో 18,658 కోట్ల విలువైన నాలుగు రైలుప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో ఉత్పాదకత ఆధారిత ప్రోత్సాహక పథకం పిఎల్ఐను దేశీయ ఎలక్ట్రానిక్స్, ఉత్పతినత సెమికండక్టర్ పరిశ్రమ, లిథియం ఇయాన్‌సెల్ తయారీ, ప్రింటెడ్ సర్క్యూట్‌బోర్డులు, డిస్ప్లే మాడ్యూల్ తయారీ, కెమెరామోడ్ ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీకోసం రూ.23వేల కోట్ల పిఎల్ఐపథకం కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

## రూ.2వేల కోట్ల కుంభకోణం

>> ఆప్ ప్రభుత్వంలో మనీశ్ సిసోడియా ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరించడంతో పాటు విద్యాశాఖ బాధ్యతలు కూడా నిర్వర్తించారు. సత్యేందర్ జైన్ ప్రజాపనులశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆప్ హయాంలో మొత్తంగా 12,748 క్లాస్ రూంలు నిర్మించారు. ఈ పనులకు సంబంధించిన కాంట్రాక్టులు దక్కించుకున్న వారిలో ఎక్కువ మంది ఆమ్ ఆద్మీ పార్టీతో సంబంధం ఉన్న వారేనని ఏసీబీ ఆరోపించింది. నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయలేదని, దాంతో కాంట్రాక్ట్ వ్యయం ఏకంగా ఐదు రెట్లు పెరిగిందని పేర్కొంది. ఈ నిర్మాణ పనుల్లో అక్రమాలు జరిగాయని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ కూడా నివేదిక ఇచ్చిందని, అయితే, ఆ నివేదికను ఆప్ సర్కారు దాదాపు మూడేళ్ల పాటు తొక్కిపెట్టిందని ఆరోపించింది. క్లాస్ రూం నిర్మాణ వ్యయం దాదాపుగా ఐదు రెట్లు పెరగడంపై బీజేపీ నేతల ఫిర్యాదుతో ఈ వివరాలు వెలుగులోకి వచ్చాయని సమాచారం. ఢిల్లీ ప్రభుత్వంలో కీలక శాఖలను నిర్వహించిన వీరిద్దరూ గత కొంతకాలంగా పలు ఆరోపణలపై చట్టపరమైన చర్యలను ఎదుర్కొంటున్నారు. ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన కేసులో సిసోడియా, మనీ లాండరింగ్ ఆరోపణలపై సత్యేందర్ జైన్ లు జైలుకు వెళ్లి వచ్చారు. ప్రస్తుతం ఈ ఇద్దరు నేతలు బెయిల్ పై బయట ఉన్నారు. ఈ పరిస్థితుల్లో వారిపై తాజా ఆరోపణలు, కేసు నమోదు కావడం ఆప్ వర్గాల్లో కలకలం రేపుతోంది.

## ప్రమాద ఘంటికలు

>> అధిక శాతం విష రసాయనాలను విచ్చలవిడిగా వాడుతున్నారు. దీంతో పంట పొలాల్లో భాస్వరం నిల్వలు భారీగా పేరుకుపోయినట్లు అధికారులు గుర్తించారు. తెలంగాణలో ప్రతీ ఏటా వానాకాలం, యాసంగి వ్యవసాయ సీజన్లలో ఒక్క యూరియానే 20 లక్షల టన్నులకు పైగా వినియోగిస్తున్నారని అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రసాయనిక ఎరువులు, క్రిమి సంహారిక పురుగు మందుల వినియోగం అధికంగా ఉంది. కొన్ని జిల్లాల్లో భాస్వరం, నత్రజని, పొటాష్ ఎక్కువగా ఉన్నా మళ్లీ రసాయనిక ఎరువులు వినియోగిస్తున్నారు. ఏడేళ్ల కాలంలో తెలంగాణలో ఏకంగా 38 శాతం డై అమ్మోనియం ఫాస్ఫేట్ వినియోగం పెరిగింది. ప్రధాన వాణిజ్య పంట పత్తితో సహా పసుపు, వేరుశెనగ తదితర పంటలు, కూరగాయలు, పండ్ల తోటలు అధికంగా సాగు చేసే ప్రాంతాల్లో భూసార పరీక్షలు నిర్వహిస్తే అందులో అవసరానికి మించి భాస్వరం ఉన్నట్లు తేలింది. అయినా రాష్ట్రంలో వానాకాలం, యాసంగి సీజన్లలో ప్రతీ ఏటా 5 లక్షల టన్నులకు పైగా డై అమ్మోనియం ఫాస్ఫేట్‌ను పొలాల్లో చల్లుతున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో సాగునీరు, నేల మాత్రమే కాకుండా పర్యావరణంలోకి సైతం కాలుష్యం విడుదలై పలు సమస్యలు ఉత్పత్తన్నమవుతున్నాయని అధికారులు గుర్తించారు.

## కులగణనకు కాంగ్రెస్ మద్దతు

>> ప్రక్రియను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో నిర్దిష్ట కాలపరిమితిని కేంద్రం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కులగణన చేపట్టాలనే ఆలోచన తమ పార్టీ దార్శనికతే అని, ఒత్తిడి కారణంగానే కేంద్రం ఈ దిశగా అడుగులు వేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. బుధవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కులగణన సమానత్వాన్ని సాధించే దిశగా వేసే మొదటి అడుగు అని అభిప్రాయపడ్డారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతోనే ఇది విజయవంతమవుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని, అయితే దీని అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక, కాలపరిమితి అవసరమని నొక్కి చెప్పారు. ఇటీవల తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేను రాహుల్ గాంధీ ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా చేపట్టే కులగణనకు తెలంగాణ సర్వే ఒక నమూనా లాంటిదని ఆయన అన్నారు. 'కులగణన అనేది సామాజిక న్యాయం దిశగా ఒక నూతన అభివృద్ధి నమూనా. ఇది మా దార్శనికతే. కేంద్రం దీనిని స్వీకరించడం స్వాగతించదగ్గ పరిణామం' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## 2 రోజుల వ్యవధిలోనే శశాంక్ గోయల్ పోస్టింగ్ మార్పు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్30:** సీనియర్ ఐఏఎస్ అధికారి శశాంక్ గోయల్ పోస్టింగ్‌లో రాష్ట్ర సర్కార్ స్వల్ప మార్పు చేసింది. శశాంక్ గోయల్‌ను ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రత్యేక సీఎస గా నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రెండు రోజుల క్రితం ఐఏఎస్‌ల బదిలీలో భాగంగా శశాంక్ గోయల్‌ను సీజీజీ డీజీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. రెండు రోజులు కూడా గడవక ముందే ఆ పోస్టింగ్‌ను మార్చుతూ ఆయనకు ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రత్యేక సీఎస్‌గా పోస్టింగ్ ఇచ్చింది.

## కాళేశ్వరం ఇఎన్‌సి హరీరాంపై సస్పెన్షన్ వేటు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో ఎసిబి అధికారులు అరెస్టు చేసిన కాళేశ్వరం ఇంజనీరింగ్ చీఫ్ హరిరాంపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఆదేశాలు వెలువడ్డాయి. వారం రోజుల క్రితం హరిరాంను ఎసిబి అధికారులు ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో అరెస్టు చేయడం తెలిసిందే. ఆయన వద్ద నుంచి సుమారు 200 కోట్ల రూపాయల అక్రమాస్తులు స్వాధీనం చేసుకోవడం వి దితమే. దీని తరువాత ఆయనను చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు. ఆయనను కస్టడీ తీసుకుని విచారించాలని భావిస్తున్న ఎసిబి అధికారులు ఈ మేరకు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# ధాన్యం కొనుగోలుకు రూ.15,000 కోట్లు

>> క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికార యంత్రాంగాన్ని సమన్వయం చెయ్యాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలులో ఎటువంటి అవాంతరాలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడినట్లు కలెక్టర్ల దృష్టికి వస్తే సత్వరమే చర్యలు తీసుకోవడంతో పాటు చౌహాన్‌ను సంప్రదించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లకుగాను ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 8,381 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు 13.71 కోట్ల గోనె సంచులు అందుబాటులో ఉంచామని, మరో 3.79 కోట్ల గోనె సంచులు సమీకరిస్తున్నట్లు తెలిపారు. తేమ శాతాన్ని పరిశీలించిన మీదటనే రైతులకు గోనె సంచులు పంపిణీ చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ ఉంచేందుకు గోదాములు అందుబాటులో లేని చోట్ల నేరుగా రైస్ మిల్లులకు తరలించాలని, మధ్యంతర గోదాముల వసతి ఉన్న చోట్ల కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని ఆయా గోదాములకు తరలించాలని అధికారులకు సూచించారు. అవసరం అని భావించిన ప్రాంతాల్లో ఇప్పటికే పది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిలువ ఉంచే సామర్థ్యం కలిగిన గోదాములను కేటాయించినట్లు చెప్పారు. ఇప్పటికే 29 లక్షల మెట్రిక్ టన్నులకుపైబడి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరిందని, సుమారు 2.55 లక్షల రైతుల నుండి 19.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వం అందించే మద్దతు ధర ప్రకారం రూ.4,545.72 కోట్లు కాగా ఇప్పటివరకు రూ.2,289 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు. సన్నాలకు ప్రభుత్వం అందిస్తున్న బోనస్ మొత్తం రూ.444.20 కోట్లను రైతుల ఖాతాలో జమ చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమోతుందన్నారు. వాతావరణంలో సంభవిస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు రైతాంగానికి తెలియ జెప్పేందుకు వీలుగా కొనుగోలు కేంద్రాలలో ప్రతి రోజు ఉదయం వాతావరణ సమాచారాన్ని వివరిస్తున్నట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటుగా ఎండ వేడిమికి ఇబ్బంది పడే రైతులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామన్నారు. తేమ శాతాన్ని తెలియజెప్పే దయ్యర్‌లను కొనుగోలు చేసిన కరీంనగర్ కలెక్టర్‌ను అభినందిస్తూనే మిగిలిన జిల్లాలలో కుడా ఇది అమలు పరచలన్నారు. ధాన్యం నాణ్యతతో పాటు త్వరితగతిన కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు దోహదపడుతుందన్నారు. అదే సమయంలో ఆయా జిల్లాల కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించేందుకు వీలుగా వాహనాల ఏర్పాటు చేయడంతో పాటు హమాలీల సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలని నిబంధనల మేరకు హార్వెస్టర్ల పనితీరును పరిశీలించడంతో పాటు బ్లోయర్ల పని తీరును గమనించాలని అధికారులను ఆదేశించారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని 1,579 రైస్ మిల్లులను సి.ఎం.ఆర్ నిమిత్తం గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటికే 45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఆయా రైస్ మిల్లులకు కేటాయించినట్లు మంత్రి స్పష్టం చేశారు. కొత్తగా మంజూరు చేయనున్న తెల్ల రేషన్ కార్డుల కోసం లబ్ధిదారులు పెట్టుకున్న దరఖాస్తులను సునిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పరిశీలన పూర్తి అయిన వాటిని ఎప్పటికప్పుడు అప్డేట్ చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

## ముగిసిన ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు
### రేపటి నుంచి 4 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్ సెట్-2025 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మంగళవారం జరిగిన పరీక్షలకు 93 శాతం మంది విద్యార్థులు హాజరు కాగా.. బుధవారం జరిగిన పరీక్షలకు 94.48 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 112 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించగా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటన జరగలేదు. ఎప్ సెట్-2025 పరీక్షల సరళిని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, జేఎన్‌టియూ విసి ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి, రెక్టార్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ రెడ్డి, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, ఎప్ సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ పరిశీలించారు. బుధవారం ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు జరిగిన పరీక్షలకు 29,098 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 27,493 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 94.48 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. రేపటి(మే 2)నుంచి 4 వరకు ఇంజనీరింగ్ పరీక్షను నిర్వహించనున్నారు. ఎప్‌సెట్‌కి 3,06,796 మంది దరఖాస్తు చేసుకున్నారు. మే 2 నుంచి 4 వరకు జరిగే ఇంజనీరింగ్ పరీక్షలకు 124 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంజనీరింగ్‌కి 2,20,049 దరఖాస్తులు వచ్చాయి. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు.. తిరిగి మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు నిర్వహించనున్నారు. కాగా జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం(జేఎన్‌టియు) పరిధిలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు యూనివర్సిటీ అనుబంధ గుర్తింపు ఇవ్వడం కోసం నిర్వహించే ఫైన్డ్‌ఫ్యాక్ట్ కమిటీ(ఎఫ్ఎఫ్‌సి) తనిఖీలు ముగిశాయి. ప్రతి సంవత్సరం అఫిలియేషన్ ప్రక్రియలో భాగంగా నిర్వహించే నిజ నిర్ధారణ కమిటీ తనిఖీలు విద్యా సంవత్సరం 2025-26కి కూడా ముగించినట్టు వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు.

జేఎన్‌టీయూ హైదరాబాద్ పరిధిలోని 133 ఇంజినీరింగ్, 71 ఫార్మసీ, 6 ఎంబీఏ అఫిలియేటెడ్, ఆటోనమస్ కాలేజీల్లో తనిఖీలు నిర్వహించినట్టు తెలిపారు. తనిఖీలను ఏప్రిల్ 16న ప్రారంభించి 30 వరకు నిర్వహించినట్టు చెప్పారు. తనిఖీలు విజయవంతంగా ముగియగా.. తదనుగుణంగా అందిన నివేదికలను పరిశీలించిన తరువాత అర్హత పొందిన కళాశాలలకు అనుబంధం (అఫిలియేషన్) గుర్తింపును మంజూరు చేయనున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ స్పష్టంచేశారు. తనిఖీలను అఫ్లియేటెడ్ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ ఎస్ తార కళ్యాణి, ఆటోనమస్ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ బి రవీంద్రారెడ్డి అధ్వర్యంలో నిర్వహించినట్టు తెలిపారు.

## సింహాచలం అప్పన్న చందనోత్సవంలో అపశ్రుతి
### గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** సింహాచలంలో జరిగిన చందనోత్సవములో అపశృతి చోటు చేసుకుంది. స్వామి వారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు 300 రూపాయల లైన్లో ఉన్న సమయంలో గోడ కూలడంతో ఏడుగురు మృతిచెందగా పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులలో ముగ్గురు మహిళలు నలుగురు పురుషులు ఉన్నారు. బుధవారం వేకువ జామున 3 గంటల సమయంలో ఒక్కసారిగా గాలితో కూడిన భారీ వర్షం పడింది. దీంతో భక్తులు వర్షంలో తడిచిపోకుండా అవకాశం ఉన్నంతవరకు పరుగులు తీసి తలదాచుకున్నారు. అయితే షాపింగ్ మాల్ వెనక నుండి 300 రూపాయల దర్శనానికి ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. దీంతో ఆ టికెట్లు ఉన్నవారు ఆ లైన్ క్యూలైన్‌లోకి వెళ్లారు భారీ వర్షం కారణంగా ఆ సిమెంట్ గోడ కూలి భక్తులపై పడింది. దీంతో అప్రమత్తమైనా ఆలయ అధికారులు పోలీసులు క్షతగాత్రులకు వైద్య సేవ నిమిత్తం అంబులెన్స్‌కు సహాయార్థం ఎన్ డి ఎఫ్ ఏ సిబ్బంది సహాయం తీసుకున్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సహాయ చర్యలను పర్యవేక్షించారు. మృతదేహాలను కేజీహెచ్ మాచురికి తరలించి, క్షతగాత్రులను వైద్య సేవ నిమిత్తం ఆస్పత్రులకు పంపించారు. పెళ్లయిన 3 సంవత్సరాలకే నూరేళ్లు నిండిపోయాయి... ఇద్దరు ఐటి కంపెనీ ఉద్యోగులే శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పరిసరాల్లో బుధవారం తెల్లవారుజామున జరిగిన గోడ కూలిన దుర్ఘటనలో విశాఖపట్నానికి చెందిన నవ దంపతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర విచారాన్ని నింపింది. మృతులను విశాఖపట్నం మధురవాడ సమీపంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన పిళ్లా ఉమామహేశ్వరరావు(30), ఆయనభార్య శైలజ(26)గా అధికారులు గుర్తించారు. అధికారులు అందించిన వివరాల ప్రకారం, ఉమామహేశ్వరరావు, శైలజ ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా హైదరాబాద్‌లోని వేర్వేరు సంస్థల్లో పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఇద్దరూ ఇంటి నుంచే (వర్క్ ఫ్రమ్ హోం) విధులు నిర్వర్తిస్తున్నారు. వీరికి మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. స్వామివారి దర్శనంకోసం తెల్లవారు జామున 2 గంటల సమయంలో రూ. 300 ప్రత్యేక దర్శనం క్యూలైన్‌లో వీరు వేచి ఉన్నారు. అదే సమయంలో అక్కడున్న ఒక గోడ ఒక్కసారిగా కూలి వారిపై పడటంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు.



బుధవారం సచివాలయంలో సిఎస్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న కె రామకృష్ణారావు

## అన్ని రాష్ట్రాల సిఎస్‌లతో ప్రధాని మోడీ 'ప్రగతి' సమావేశం
### విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సిఎస్ రామకృష్ణారావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్30:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావు తెలంగాణ సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కాగా, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిర్వహించిన "ప్రగతి" సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాన మంత్రి నిర్వహించిన ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల పురోగతి పై సమీక్షించారు. రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తోపాటు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ కూడా పాల్గొన్నారు.

**సిఎస్‌ను కలిసిన అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావును అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు బుధవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

## పదో తరగతి ఫలితాల్లో 92.78% పాస్

>> హాజరు కాగా వారిలో 4,96,374 మంది రెగ్యులర్ విద్యార్థులు .. 10,733 మంది ప్రైవేటు విద్యార్థులున్నారు. గత ఏడాది 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 2650 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని 19 కేంద్రాల్లో నిర్వహిచారు. ఎస్ఎస్‌సి ఫలితాల్లో 92.78 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్టు పాఠశాల విద్య డైరక్టర్ తెలిపారు. వారిలో బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 91.32 శాతం ఉత్తీర్ణత పొందారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు 11,554 పాఠశాలల నుంచి 5,07,107 మంది హాజరయ్యారని తెలిపారు. పరీక్షలకు హాజరైన వారిలో రెగ్యులర్ విద్యార్థులు 4,96,374 మంది ఉండగా.. వారిలో 4,60,519 మంది పాసయ్యారని చెప్పారు. రెగ్యులర్ విద్యార్థుల్లో బాలికలు 94.26 శాతం మంది.. బాలురు 91.32 శాతం మంది పాసైనట్టు తెలిపారు. ప్రైవేటు విద్యార్థులు 10,733 మంది హాజరు కాగా వారిలో 6141 మంది ఉత్తీర్ణత సాధించారని.. వారిలో బాలికలు 61.70 శాతం కాగా.. బాలురు 55.14శాతం ఉన్నారని చెప్పారు. జూన్ 03 నుంచి 13 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్టు చెప్పారు. ఫెయిలైన విద్యార్థులు రీవెరిఫికేషన్, రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 4629 స్కూల్స్ 100 శాతం ఉత్తీర్ణత సాధించారని.. 2 ప్రైవేటు స్కూల్స్‌లో జీరో పాస్ పర్సంటేజ్ వచ్చినట్టు తెలిపారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా 99.29 శాతంతో మొదటి స్థానంలో నిలవగా.. సంగారెడ్డి జిల్లా 99.09 శాతంతో రెండో స్థానంలో ఉంది. 98.81 శాతం ఉత్తీర్ణతతో జనగామ జిల్లా మూడోస్థానంలో ఉంది. ఈసారి కూడా వికారాబాద్ జిల్లా 73.97 శాతంతో చివరి స్థానంలో ఉంది.

**మెమోల్లో పాస్, ఫెయిల్ ముద్రించిన ఎస్ఎస్‌సి బోర్డు..**

ఈ సారి కొత్తగా విద్యార్థులకు వారు వివిధ సబ్జెక్టుల్లో పొందిన మార్కులతో పాటు సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్‌ను ఎస్ఎస్‌సి బోర్డు అధికారులు మెమోల్లో ప్రకటించారు. సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లను ఇచ్చారు. జీపీఏ అనేది తీసేసి మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలో వచ్చిన మార్కులు, ఇంటర్నల్ పరీక్షల మార్కులతో కలిపి మొత్తం మార్కులు ఇవ్వడంతోపాటు గ్రేడులను ఇచ్చారు. దాంతోపాటు ఓవరాల్‌గా విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివరంగా మెమోలోస్పష్టం చేశారు. వాటితోపాటు బోధనేతర కార్యక్రమాల (కో కరిక్యులర్ యాక్టివిటీస్)లోనూ స్టూడెంట్స్‌కు గ్రేడ్లు ఇచ్చారు. వాల్యూఎడ్యుకేషన్ అండ్ లైఫ్‌స్కిల్స్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే 4 కో కరిక్యులర్ యాక్టివిటీస్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా మెమోలో ముద్రించారు.

## వారం - వర్జ్యం

తేది : 01-05-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
చవితి ఉ.11.28
మృగశిర మ.2.26
వర్జ్యం ఉ.10.18-11.49
దు.ఉ.9.58-10.49, 2) మ.3.03-3.54
శుభసమయం : ఉ.7.45-8.15
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆశ్చర్యకర విషయాలు తెలుసు కుంటారు. వస్తులాభం.

**వృషభం :** విద్యార్థులు కొత్త అవకాశాలు పొందుతారు. స్థిరాస్థి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మిథునం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కర్కాటకం :** ఉద్యోగాలలో మీదే పైచేయిగా వుంటుంది. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**సింహం:** నిరుద్యోగుల యత్నాలు ఫలించవు. ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వ్యయ ప్రయాసలు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో తొందర పాటు వద్దు. ఉద్యోగాలలో కొత్త సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**తుల :** చేపట్టిన పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఉద్యోగాలలో కొన్ని చిక్కులు ఎదురువుతాయి.

**ధనుస్సు:** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత ఊరట పొందుతారు. శ్రమకు ఫలితం కనిపించదు

**మకరం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**మీనం:** ఉద్యోగాలలో వ్యతిరేక పరిస్థిలయ ఏర్పడతాయి. యుక్తితో సమస్యల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బసవేశ్వర జయంతి సందర్భంగా బుధవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆయన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో డి.సిఎం భట్టి, మంత్రి పొన్నం తదితరులు

## కెసిఆర్‌కు అభివృద్ధి కనిపిస్తదా?

>> కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు, తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ తొలి ఛైర్మన్ బాద్మి శివకుమార్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి బసవ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ప్రసంగించారు. ముందుగా రాష్ట్ర 10వ తరగతి ఫలితాలను ప్రకటించి అనంతరం బసవ ఉత్సవ కమిటీ డైరీ, ప్రత్యేక సంచికలను ఆవిష్కరించారు. సమాజంలో ప్రతీమనిషి గౌరవంగా ఆత్మాభిమానంతో బతికేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని చెప్పారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పాలకపక్ష నిర్ణయాలలో లోపాలుంటే ఎత్తిచూపించేందుకే ప్రతిపక్షం అనే వ్యవస్థను ప్రజల సంక్షేమం, అభివృద్ధి, జీవనప్రమాణాలు పెంచడానికే ఏర్పాటు చేసుకున్నాం.. అదే భారత రాజ్యాంగమన్నారు. ఎన్నికల్లో తామిచ్చిన హామీలను అమలుచేసే ప్రయత్నం చేస్తున్నాం. అనుమానాలను శాసనసభలో నివృత్తిచేస్తున్నాం. నిన్నకాక మొన్న ఒకాయన వరంగల్‌లో సభపెట్టి కాంగ్రెస్‌ను విమర్శించాడు. వాళ్ల రజతోత్సవాలు, విజయోత్సవాలు ఏర్పాటుచేసుకుంటే రాష్ట్రప్రభుత్వం అన్నివిధాలా వెసులుబాటులు కలిగించి సంపూర్ణంగా సహకరించింది. సభలో మేంచేసిన మంచిని అభినందించి ప్రజాసమస్యలను, మా నిర్ణయాల్లో లోపాలు వైఫల్యాలను ప్రస్తావించివుంటే నిజంగా ప్రజలంతా ఆయన్ను అభినందించేవాళ్లు. 16నెలలనుంచి విధులు నిర్వహించకుండా 65లక్షల జీతభత్యాలతోసహా అన్నివసతులు ప్రతిపక్ష నాయకుడు హోదాలో అనుభవించడం ఏచట్టంలో ఉంది.. అసలాహక్కు మీకుందా ? ఫామ్‌హౌస్‌లో పడుకుని ప్రజలకు ఏం సందేశమివ్వదలిచారని ఎద్దేవా చేశారు. ఆయన మాట్లాడినట్లు ఏ సంక్షేమ పథకాలు ఆగిపోలేదన్నారు. పైగా సన్నబియ్యం ఇస్తున్నాం, పేదవాళ్ల ఇళ్లకు 200యూనిట్ల ఉచిత కరెంటు, 500రూపాయలకు గ్యాస్‌సిలిండర్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, నిరుద్యోగులకు 60వేల ప్రభుత్వ ఉద్యోగాలివ్వడం, ప్రైవేట్‌లో ఉద్యోగాలిప్పించడం, రెండున్నరలక్షల కోట్లరూపాయల పెట్టుబడులు తీసుకొచ్చింది కనిపించలేదా... కడుపునిండా విషంపెట్టుకొని విద్వేషపూరిత ప్రసంగంచేసి ప్రజల్ని రెచ్చగొట్టడం, చిచ్చుపెట్టడం మంచిదికాదని, ప్రజలు విజ్ఞులని గుర్తించాలన్నారు. తమ అభివృద్ధి, సంక్షేమ పథాకాలపై చర్యచేద్దాంరండని సవాలు విసిరారు. మహాత్మ బసవేశ్వరుడు సామాజిక చైతన్యం కలిగించిన సంఘ సంస్కర్తనే కాదు సమాజంలో అనేక మార్పులకు పునాదులువేసి 12వ శతాబ్దంలోనే ప్రపంచ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని సమాజంలో రావాల్సిన మార్పులను ఏవిధంగా తీసుకురావాలో అవగాహన కల్పించిన గొప్ప విప్లవకారుడని, కుల, మత, లింగ వివక్షలకు వ్యతిరేకంగా పోరాడిన అభ్యుదయవాది, శ్రీ మహాత్మ బసవేశ్వరుడని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కీర్తించారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న అస్పృశ్యత, అంటరానితనం వంటి అవలక్షణాలను, అనవసర సమస్యలన్నింటిని తొలగించుకోవాలని, సమసమాజాన్ని నిర్మించుకోవాలి, దళితులు గిరిజనులకు అన్యాయం జరుగకూడదు అనే విధానాన్ని అందించారని, బసవన్న స్ఫూర్తితో తమ ప్రభుత్వం పనిచేస్తుందని, అలాగే పంచాయతీరాజ్, పార్లమెంటరీ వ్యవస్థలను తెచ్చుకున్నామన్నారు. అలాంటి మహాత్ముని జయంతి రోజున 10వ తరగతి పరీక్షా ఫలితాలు విడుదల చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4లక్షల96వేల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై ప్రభుత్వ పాఠశాలలు, ముఖ్యంగా రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుకుంటున్న విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకంటే మెరుగైన ఫలితాలు సాధించడం తమ ప్రజాప్రభుత్వ పనితీరుకు గీటురాయని స్పష్టం చేస్తూ విద్యార్థులను, సిబ్బందిని అభినందించారు. చివరిగా బసవన్న స్ఫూర్తిగా ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ ప్రజలకు మేలు అభివద్ధి చేయడమే మాపని .. ప్రజలే మా బ్రాండ్ అంబాసిడర్లు అన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తమ ప్రజాప్రభుత్వం బసవేశ్వరుడి ఆశయాలను, సూచనలకు, మార్గదర్శానికి అనుగుణంగా ప్రజాహిత కార్యక్రమాలు అమలుచేస్తూ సుస్థిర పాలన అందిస్తున్నామని సవివరపరిచారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు.

# ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌పై విచారణ

## మిర్చి అక్రమాలపై రంగంలోకి మార్కెటింగ్ శాఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డులో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరుగుతోంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకే ఈ ఎంక్వైరీ జరుగుతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అధికారుల కమిటీ ఖమ్మం మార్కెట్లో రైతులతో మాట్లాడి మిర్చి కొనుగోళ్లకు సంబంధించి వివరాలు ప్రస్తుతం తెలుసుకుంటున్నారు. ఖరీదుదారులు, ట్రేడర్లకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడంతో పాటు రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఖమ్మం మార్కెట్లో రేట్ డిఫరెన్షియేట్ పేరుతో జరుగుతున్న దందాపై విచారణను వేగవంతం చేసినట్లు సమాచారం. ఉన్నతాధికారుల కమిటీలో మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి కీలకంగా ఉన్నారు. ఈమె మార్కెటింగ్ శాఖలో రీజనల్ విజిలెన్స్ ఆఫీసర్‌గా కూడా పని చేస్తున్నారు. ఆమెతో పాటు పెద్దపల్లి, వరంగల్ డీఎంవోలు ప్రవీణ్ రెడ్డి, సురేఖ ఖమ్మంలో మకాం వేశారు. మరో రెండు రోజులు ఈ కమిటీ ఖమ్మంలోనే ఉంటుందని తెలుస్తోంది. అయితే జిల్లా మార్కెటింగ్ అధికారులు మాత్రం ఖమ్మంలో మిర్చి అమ్మకాలు, కొనుగోళ్లకు సంబంధించి సాధారణ తనిఖీల్లో భాగంగానే ఆఫీసర్లు వచ్చారని చెబుతున్నారు.

# నకిలీ విత్తనాల అడ్డుకట్టకు సమగ్ర విత్తన చట్టం

## రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ, కల్తీ విత్తనాలకు అడ్డుకట్ట పడాలంటే సమగ్ర విత్తన చట్టం అవసరమని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ అభిప్రాయపడింది. ఫలితంగా నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోకుండా ఉంటారని కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి వెల్లడించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నేపథ్యంలోనే తెలంగాణలో సమగ్ర విత్తన చట్టాన్ని అందుబాటులోకి తీసుకురావాలని రేవంతరెడ్డి ప్రభుత్వానికి సూచించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ రైతుకు భూ భారతి చట్టం, దానిలోని అంశాలను గూర్చి అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతులకు, ప్రభుత్వానికి రైతు సంక్షేమ కమిషన్ వారధిగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. కాగా రైతు కమిషన్ ఏర్పడిన ఆరు నెలల కాలంలో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని చెప్పారు. అలాగే మొక్కజొన్న విత్తనోత్పత్తి విషయంలో మల్టీ నేషనల్ కంపెనీలు చేసిన మోసాలను వెలికితీయడమే కాకుండా రైతులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుని, వారికి నష్ట పరిహారం అందించేలా కృషి చేసినట్లు తెలిపారు. అలాగే పసుపు రైతుల సమస్యలను తెలుసుకుని, అందుకు అవసరమైన పసుపు బోర్డు ఏర్పాటులో రైతు సంక్షేమ కమిషన్ కీలకంగా వ్యవహరించిందని చెప్పారు.

## విద్యుత్ సంస్థల్లో పదోన్నతులను నిలిపివేయాలని

# హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలంగాణలోని విద్యుత్తు సంస్థల్లో పనిచేస్తున్న వారికి పదోన్నతులు కల్పించే ప్రక్రియ వివాదాస్పదం కావడంతో ఈ వ్యవహారం చివరకు హైకోర్టుకు చేరింది. అన్ని క్యాటగిరీల ఉద్యోగుల సీనియార్టీని సమీక్షించి బీసీ, ఓసీ ఉద్యోగులకు కూడా ఆయా నిష్పత్తి మేరకు పదోన్నతులు కల్పించే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ తాజాగా పిటిషన్లు దాఖలయ్యాయి. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది గోడ శివ వాదనలు వినిపిస్తూ, సుప్రీంకోర్టు, హైకోర్టు గతంలో జారీచేసిన ఉత్తర్వుల మేరకు తెలంగాణలోని ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థల్లోని ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని అన్నారు. తెలంగాణ ఏర్పాటు జరిగిన జూన్ 2,2014 నుంచి ఇచ్చిన పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులతో సమానంగా సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించకపోవడం వల్ల బీసీ, ఓసీ ఉద్యోగులు నష్టపోతున్నారని చెప్పారు. దీనిపై విద్యుత్తుసంస్థల తరఫు న్యాయవాదులు స్పందిస్తూ ఇప్పటికే రివ్యూ పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందున పిటిషనర్లకు అనుకూలంగా ఏ విధమైన ఉత్తర్వులనూ జారీ చేయవద్దని కోరారు. ఇరుపక్షాల వాదనల విన్న హైకోర్టు ఓసీ, బీసీలకు కూడా పదోన్నతులు కల్పించాలని ఉత్తర్వులు వెలువడి ఇప్పటికే ఏడు సంవత్సరాల కాలం అయిపోయిందని గుర్తు చేసింది. ధర్మాసనం 2018లో ఉత్తర్వులు ఇచ్చిందని, దీనిపై దాఖలైన రివ్యూ పిటిషన్ మీద కూడా విచారణ పూర్తిచేసి తుది ఉత్తర్వులను వెలువరించే వరకు అన్ని విద్యుత్తు సంస్థల్లోని సిబ్బందికి ఎలాంటి పదోన్నతులు ఇవ్వరాదని పేర్కొంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# కులగణన వ్యతిరేకి జాతీయ కాంగ్రెస్

## రాష్ట్ర ప్రభుత్వ కులగణన తప్పుల తడకే: కేంద్ర మంత్రి బండి


**హైదరాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కుల గణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. కులగణనపై బుధవారం ఒకన ప్రకటన విడుదల చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ కుల గణనకు వ్యతిరేకి అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శ మన్నారు. జనగణన సమయంలో కూడా కులాన్ని చేర్చలేదన్నారు. కులగణన చేపట్టాలంటూ 2010లో దేశవ్యాప్తంగా చాలా రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తే ఈ అంశంపై మంత్రుల బృందాన్ని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. కానీ కుల గణనకు బదులుగా సర్వే మాత్రమే నిర్వహించాలని నిర్ణయించిందే తప్ప శాస్త్రీయ పద్ధతిలో కుల గణన నిర్వహించనే లేదన్నారు. కేంద్ర నిర్ణయాన్ని రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, కుల సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు స్వాగతిస్తూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పారదర్శకత కోసమే వక్ఫ్ చట్టం

## వక్ఫ్ బిల్లుపై ఎఐఎంపిఎల్‌బి, ఎఐఎంఐఎంలు నాటకాలు: ఎన్‌వి సుభాష్

**హైదరాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** వక్ఫ్ సవరణ బిల్లుపై ఏఐఎంపిఎల్‌బి, ఏఐఎంఐఎంలు కలిసి చేసే లైట్లు ఆర్పే నిరసన ఒక రాజకీయ నాటకం అని బిజెపి అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్ అన్నారు. ఈమేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మరోసారి ముస్లింలను మోసం చేసే ప్రయత్నమే ఇది అన్నారు. తెలంగాణలో ఎంఐఎం పార్టీ, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు కలిసి వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ తలపెట్టిన లైట్లు ఆర్పే నిరసనను బిజెపి తీవ్రంగా ఖండిస్తోంది. ఈ నిరసన ద్వారా ముస్లిం సమాజాన్ని తప్పుదారి పట్టించేందుకు చేసిన ఒక రాజకీయ నాటకంగా భావిస్తున్నామని అన్నారు. పార్లమెంటు ఆమోదించిన చట్టాన్ని వ్యతిరేకించడమంటే రాజ్యాంగ వ్యవస్థను అవమానించడమే అన్నారు. లోక్ సభలో చర్చించి ఆమోదించిన చట్టాన్ని బహిష్కరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం అన్నారు.

# డ్రగ్స్ కంట్రోల్ డిజిగా షా నవాజ్ ఖాసీం



షా నవాజ్ ఖాసీం

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్‌గా సీనియర్ ఐపిఎస్ అధికారి షా నవాజ్ ఖాసీం నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. సిఎం కార్యాలయంలో కార్యదర్శిగా వున్న ఖాసీం 2003 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. ఇంతకు ముందు ఆయన నగర పోలీసు విభాగంలోని తూర్పు మండల డిసిపిగానూ, వక్ఫ్ బోర్డు కార్యదర్శిగానూ, సైబరాబాద్ జాయింట్ సిపిగానూ పనిచేశారు. డ్రగ్స్ కంట్రోల్ బోర్డు డిజిగా నియమితులైన ఖాసీంకు అబ్కారీ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఇక్కడ వున్న కమలాసన్ రెడ్డి బుధవారం నాడు పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో ఖాసీంకు బాధ్యతలకు అప్పగించారు.

# జూన్ 26నుంచి హైదరాబాద్‌లో బోనాలు

## గోల్కొండ బోనాల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,ఏప్రిల్30,ప్రభాతవార్త :** గోల్కొండ బోనాలు 2025 సంవత్సరానికి గానుషెడ్యూల్ విడుదలైంది. జూన్ 26 నుంచి హైదరాబాద్ లో బోనాలు ప్రారంభం అవుతాయని జగదాంబిక మహంకాళీ దేవాలయం షెడ్యూల్‌లో పేర్కొంది. తెలంగాణాలో బోనాల జాతరను అంగరంగ వైభవంగా జరుపుతారు. తెలంగాణ రాష్ట్ర పండుగగా జరుపుకునే ఈ బోనాలకు ప్రభుత్వం ప్రతీ ఏడాది పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుంది. సాంప్రదాయం ప్రకారం ప్రతీ ఏడాది ఆషాఢమాసం తొలి గురు లేదా ఆదివారంతో ఈ బోనాలు ప్రారంభమవుతాయి. గోల్కొండలోని జగదాంబికా అమ్మవారు తొలి బోనంతో హైదరాబాద్‌లో ప్రారంభమయ్యే ఉత్సవాలు మళ్లీ గోల్కొండలోనే చివరి బోనం తో ముగుస్తాయి. అయితే ఈ ఏడాది ఆషాఢమాసం ప్రారంభమైన తర్వాత జూన్ 26 గురువారం తొలి బోనంతో ప్రారంభమై జూలై 24 గురువారం తుది బోనంతో ఉత్సవాలు ముగుస్తాయని పేర్కొంది. మొదటి బోనం జగదాంబిక అమ్మవారి ఆలయంలో సమర్పించగా రెండో బోనం బల్కంపేట రేణుక ఎల్లమ్మ గుడిలో, మూడో బోనం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ఎత్తుతారు. బోనాల జాతరలో రంగం ప్రత్యేకం. ఈ రంగంలో ఓ మహిళ మట్టికుండ మీద నిలబడి భవిష్యవాణి చెబుతుంది. ఈ ఏడాది జూన్ 26 మొదటి పూజ, 29న రెండో పూజ, జులైలో 3న మూడవ పూజ, నాల్గవ పూజ 6, ఐదవ పూజ 10న, ఆరవ పూజ 13న, ఏడవ పూజ 17న, ఎనిమిదో పూజ 20న ,తొమ్మిదవ పూజ 24న నిర్వహించనున్నట్లు తన షెడ్యూల్లో పేర్కొంది.

# ఖైదీలకు పదవ తరగతి చదువుకునే అవకాశం


**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో గల జైళ్లలో శిక్ష పడ్డ ఖైదీలకు దూర విద్యద్వారా పదవ తరగతి చదువుకునేందుకు జైళ్ల శాఖ ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు జైళ్ల శాఖ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. జైళ్ల శాఖలో ఇప్పటికే నిరక్ష రాస్యులను అక్షరాస్యులు చేసే థమ్ ఇన్ సైన్ అవుట్ అనే కార్యక్రమం కొనసాగుతుండగా ఇప్పుడు దూర విద్య ద్వారా ఖైదీలకు పదవ తరగతి చదువుకునే అవకాశం కల్పించారు. 2024-2025 సంవత్సరానికిగానూ మొత్తం 108 మంది ఖైదీలు ఇందులో చేరారు. వీరిలో చర్లపల్లి జైలు నుంచి 73 మంది, నిజామాబాద్ జైలు నుంచి 20 మంది, కరీంనగర్ నుంచి ఐదుగురు, మహబూబ్‌నగర్ నుంచి ఇద్దరు, చంచల్‌గూడ మహిళా జైలు నుంచి ఎనిమిది మంది వున్నారు. పదవ తరగతి చదవి ఖైదీలకు పాఠ్యాంశాలుగా సామాజిక శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, బిజినెస్ స్టడీస్, ఇంగ్లీష్‌తో పాటు ద్వితీయ భాషగా తెలుగు లేదా ఉర్దూ, హిందీ వుంటుంది.

పాఠ్యాంశాలు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూలలో అందుబాటులో వుంటాయి. చదువుకునే ఖైదీలకు పాఠ్య పుస్తకాలు, ఇతర అవసరమైన వనరులు, గైడ్లు జైళ్ల శాఖ అందుబాటులో వుంచుతుంది. కాగా పరీక్షలు ఈ ఏడాది అక్టోబర్ నెలలో జరుగుతాయి. ఫలితాలు వచ్చే ఏడాది జనవరి నెలలో వెలువడుతాయి. ఉత్తీర్ణులైన వారికి 2026 ఫిబ్రవరి నెలలో సర్టిఫికేట్లు అందజేస్తారు. కాగా దీనికి సంబంధించి చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో బుధవారం ఒక కార్యక్రమం జరగగా జైళ్ల శాఖ డిజి సౌమ్యా మిశ్రా ముఖ్య అతిథిగా హాజరై ఖైదీలు చదువులను కొనసాగించవచ్చని తెలిపారు. జైళ్ల శాఖ కల్పించిన ఈ సదుపాయాన్ని ఎక్కువ మంది ఖైదీలు వాడుకుని, పదవ తరగతి పూర్తి చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఖైదీలు చదువు పట్ల తమకున్న మమకారాన్ని వెలిబుచ్చారు. జైళ్ల శాఖ తమకు కల్పిస్తున్న సౌకర్యాన్ని తాము కచ్చితంగా వినియోగించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ సంస్థ తెలుగు రాష్ట్రాల డైరెక్టర్ పరంప్రీత్ సింగ్‌తో పాటు జైళ్ల శాఖ ఐజిలు రాజేష్, మురళి బాబు, డిఐజి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తికి మరో ముందడుగు

## సౌతాఫ్రికా, తెలంగాణ సంస్థల మధ్య ఒప్పందం: మంత్రి నాగేశ్వరావు

**హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** తెలంగాణలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటు దిశగా మరో ముందడుగు పడింది. ఈ మేరకు దీనికి సంబంధించి హైదరాబాద్‌లో బుధవారం సౌతాఫ్రికాకు చెందిన బయోవేస్ట్ ఎనర్జీ మరియు తెలంగాణకు చెందిన ప్రైవేటు సంస్థలకు మధ్య వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా రెన్యువబుల్ ఎనర్జీ 2030 పాలసీకి అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల నిర్మాణానికి వచ్చే కంపెనీలకు వ్యవసాయశాఖ తమ తోడ్పాటునందిస్తోందన్నారు. దాదాపు 1,500 కోట్ల రూపాయల వ్యయంతో 20 బయోగ్యాస్ ప్లాంట్ల నిర్మాణానికి సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్నారని చెప్పారు. కాగా సౌతాఫ్రికా సంస్థ అందచేసే టెక్నాలజీతో 55 రోజులలో తయారయ్యే బయోగ్యాస్ ను 36 గంటలలో తయారుచేయవచ్చని, ఒక కేజీ వ్యవసాయ





వ్యర్థాల నుండి 800 లీటర్ల బయోగ్యాస్ తయారు చేయవచ్చని తెలిపారు. తెలంగాణ వ్యవసాయశాఖ దగ్గర ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగవుతుందో రైతువారీ అంచనా ఉందని, దీనిని బట్టి ఆయా సంస్థలు ముందుగానే తమకు ఆ పంటకాలంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాల పరిమాణాన్ని ఖచ్చితంగా అంచనా వేసే వెసులుబాటు ఉంటుందని తెలియచేశారు. పంట వ్యర్థాలను తగలబెట్టడం వలన, నేల ఆరోగ్యం క్షీణించడమే కాకుండా, పంటల ఆరోగ్యము కూడా దెబ్బతినడం, ఎరువులు, పురుగుమందుల వాడకం పెరగడం జరుగుతుందని వివరించారు. ఈ దిశగా వ్యర్థాల నుండి బయోగ్యాస్ ఉత్పత్తి చేయడం ద్వారా సహజ వనరుల పరిరక్షణ, ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా రైతులకు పంట వ్యర్థాల నుండి ఆదాయం పొందే మార్గం చూపడం ద్వారా వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచవచ్చని తెలియచేశారు.

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయం: మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** జనాభా లెక్కల్లో భాగంగా కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం కాంగ్రెస్ ప్రభుత్వ విజయమని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నార. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కులగణనతో తెలంగాణలో ఏ కులం వారు ఎంత నిష్పత్తిలో ఉన్నారని తేల్చి చెప్పిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల బృందం నిర్ణయం తీసుకొని పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. దేశచరిత్రలో మొదటిసారిగా కుల గణన నిర్వహించిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే శాస్త్రీయంగా కులగణనను విజయవంతంగా పూర్తిచేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కులగణన లెక్కల ఆధారంగా తెలంగాణలో బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేస్తూ బీసీలకు 42 రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు.కాంగ్రెస్ నిర్వహించిన



కులగణనను ఇంతకాలం అపహాస్యం చేసిన బీజేపీ ఇప్పుడు దారిలోకి రావడం శుభ పరిణామని..ప్రజాభీష్టానికి లొంగి కులగణనను చేపట్టాలని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వం అదే బాటలో తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును 9 వ షెడ్యూల్ లో చేర్చి చట్టబద్దత కల్పించాలని టీపిసిసి చీఫ్ డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గింది: మధుయాష్కిగౌడ్**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గి కులగణన చేపట్టాలని నిర్ణయించడాని స్వాగిస్తున్నామని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ అన్నారు. దేశంలో 90 శాతం ఉన్న పేద వర్గాలకు వనరుల్లో, సంపదలో వాటా దక్కాలన్న రాహుల్ గాంధీ బలమైన డిమాండ్‌తో కులగణన చేపట్టి, వారి జనాభాకు తగ్గట్టుగా వాటా పంచాలన్న ఆయన న్యాయమైన డిమాండ్ కు కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని అన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా కుల గణన చేపట్టి, న్యాయపరంగా, రాజ్యాంగబద్ధంగా ఎస్సీ, ఎస్టీ బిసి మైనారిటీలకు లభించాల్సిన వాటాను అందించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా బిసిలకు 42 రిజర్వేషన్లు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ ప్రభుత్వ ఒత్తిడితో కేంద్రం కులగణనకు అంగీకారం: మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్,ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మన దేశానికి దిక్సూచిగానాడు బెంగాల్ ఉంటే నేడు తెలంగాణే అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. సామాజిక దృక్పథం కలిగిన తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడితోనే కేంద్ర ప్రభుత్వం కులగణనకు అంగీకారం తెలిపిందని ఆమె అన్నారు.

ఇది తమ నాయకుడు రాహుల్ గాంధీ ఆశ, ఆశయమని తమ రాష్ట్ర ప్రభుత్వ పెద్దల కృషి అని సురేఖ అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అంటూ సురేఖ వ్యాఖ్యానించారు. ఈ పరిణామాల పట్ల ఒక బీసీ బిడ్డగా, బీసీ మంత్రిగా ఎంతగానో సంతోష పడుతున్నట్టు ఆమె వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ నిర్ణయంపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.



కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తా మనడం తెలంగాణ ప్రభుత్వ సంపూర్ణ విజయమని మంత్రి సురేఖ చెప్పుకొచ్చారు.

తమ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు, కుల రుగ్మతలు తొలగించడానికి దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సురేఖ గుర్తు చేశారు. రాష్ట్రంలో తమ మా ప్రభుత్వం చేపట్టిన కులగణన ఆధారంగా బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన ఆధారంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని పేర్కొనడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఒక్క విప్లవాత్మకమైన చర్యగా తాను అభివర్ణిస్తున్నట్టు చెప్పారు.

దీని ద్వారా సామాజిక రుగ్మతలు తొలగి అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షిస్తున్నట్టు మంత్రి సురేఖ చెప్పారు.

## జాతీయ రహదారులపై కొత్త వంతెనలు, అండర్‌పాస్‌ల నిర్మాణం

# 28.97 కి.మీ. నిర్మాణానికి రూ.825 కోట్ల వ్యయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్30:** తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులు 44, 65, 163 పరిధిలోని మొత్తం 28.97 కిలో మీటర్ల మేర రూ.825 కోట్లతో అండర్‌పాస్‌లు, కొత్త వంతెనలు, సర్వీస్ రోడ్లు నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. వచ్చే నెల 5న కేంద్రమంత్రులు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. జాతీయ రహదారి44 పరిధిలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గుడిహత్నూర్ వద్ద కిలోమీటరు మేర అండర్‌పాస్‌ను నిర్మించనున్నారు. మావల చెక్‌పోస్ట్ వద్ద 1.4 కి.మీ.మేర సర్వీస్ రోడ్డు, రిటైనింగ్ వాల్, సీతాగొంది వద్ద రూ.26.17 కోట్లతో కిలోమీటరు మేర 6 వరుసల అండర్‌పాస్, ఉమ్మడి నిజామాబాద్ పరిధిలోని ముప్కాల్ క్రాస్ రోడ్స్ వద్ద కిలోమీటరు మేర అండర్‌పాస్‌లు, సర్వీస్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. సీఎంసీ జంక్షన్ వద్ద సర్వీస్ రోడ్డు, అండర్‌పాస్, చిట్యాపూర్ జంక్షన్ వద్ద 2.7 కి.మీ. మేర సర్వీస్ రోడ్డు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించనున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని బాలానగర్ వద్ద 1.26 కి.మీ. మేర ఆరు వరుసల అండర్‌పాస్ నిర్మాణంతో పాటు వల్లూరు, కోమటిపల్లి జంక్షన్ల అభివృద్ధి, 3.45 కి.మీ. మేర ఆరు వరుసల అండర్‌పాస్‌ల నిర్మాణం చేపట్టనున్నారు. హైదరాబాద్-భూపాలపట్నం జాతీయ రహదారి 163పైన ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని అంకుశాపూర్ వద్ద 2.77 కి.మీ. మేర ఆరు వరుసల అండర్‌పాస్‌ను నిర్మించనున్నారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని ఘట్‌కేసర్ జంక్షన్ వద్ద 1.7 కి.మీ. మేర ఆరు వరుసల ఫ్లై ఓవర్ నిర్మాణం చేపడతారు. హైదరాబాద్-విజయవాడ పరిధిలోని జాతీయ రహదారి 65పై ధర్మోజీ గూడ వద్ద ఆరు వరుసల అండర్‌పాస్,సర్వీస్ రోడ్డు నిర్మాణం టేకుమట్ల సమీపంలో జంక్షన్ తొలగింపుతో పాటు ప్రయాణికుల సౌలభ్యంపై దృష్టి సారించనున్నారు.

**మే 5న పనులకు శంకుస్థాపన చేయనున్న కేంద్రమంత్రులు**

# గ్రూప్-1లో జరిగిన అక్రమాలపై టిజిపిఎస్‌సి చైర్మన్‌కు లేఖ రాసిన కేంద్ర మంత్రి బండి

**హైదరాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో అక్రమాలు, అవినీతి ఆరోపణలతోపాటు తీవ్రమైన తప్పిదాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తుతుండటంతో పాటు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రంగంలోకి దిగారు. వేలాది మంది అభ్యర్థులు ఆయనను కలిసి గ్రూప్ 1 అక్రమాలపై వినతి పత్రాలు అందజేస్తుండటంతో పాటు ఆ నియామకాలను రద్దు చేయాలని, మళ్లీ పరీక్షలు నిర్వహించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్న నేపథ్యంలో బండి సంజయ్ గ్రూప్ 1 పరీక్షా ఫలితాలపై టిజిపిఎస్‌సి నుండి సమాచారం తెప్పించుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు టిజిపిఎస్‌సి చైర్మన్ బుర్రా వెంకటేశంకు లేఖ రాశారు. గ్రూప్ 1 పరీక్ష, ఫలితాలకు సంబంధించి సమాచారాన్ని వారం రోజుల్లో పంపగలరని కోరుతూ లేఖ రాశారు. అందులో ప్రధానంగా మార్కుల ప్రకటన, నోటిఫికేషన్ ఉల్లంఘన, పరీక్షా పత్రాల మూల్యాంకనంలో జరిగిన పొరపాటుతోపాటు ఉర్దూ మీడియంలో రాసిన అభ్యర్థులకు టాప్ ర్యాంకులు రావడాన్ని ఆ లేఖలో ప్రస్తావించారు. వీటికి సంబంధించి సమగ్ర సమాచారాన్ని వారం రోజుల్లో పంపాలని ఛైర్మన్‌ను కోరారు. మరోవైపు హైకోర్టులో గ్రూప్ 1 కేసు విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో టిజిపిఎస్‌సి నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా అవసరమైతే తాను సైతం కేసులో ఇంప్లీడ్ కావాలని నిర్ణయించారు.

## మల్టీలెవల్ మార్కెటింగ్ మోసం

# కాన్పూర్ కేటుగాడి అరెస్టు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మల్టీలెవల్ మార్కెటింగ్ మోసం కేసులో యుపిలోని కార్పూర్‌కు చెందిన ఓ మోసగాడిని సిఐడి పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ శిఖా గోయల్ బుధవారం నాడు మీడియాకు వెల్లడించారు. 2021లో రాష్ట్రంలోని పలుచోట్ల యుపికి చెందిన లలిత్ మోహన్ వర్మ అనే వ్యక్తి అధిక వడ్డీ, పెట్టుబడులపై రెట్టింపు లాభాల పేరిట 400 మంది నుంచి ఐదు కోట్ల రూపాయలు వసూలు చేసి ఉడాయించాడు. దీనికి సంబంధించిన బాధితులు వరంగల్‌లో ఎక్కువగా వున్నారు. దీనిపై మొదట వరంగల్‌లో కేసు నమోదు కాగా ఆ తరువాత ఇది సిఐడికి బదలాయించారు. ఈ కేసులో ఇప్పటికే పలువురు అరెస్టవగా కాన్పూర్‌కు చెందిన ఆనంద్ వర్మ (40)ను తాజాగా సిఐడి పోలీసులు కాన్పూర్‌లో అరెస్టు చేశారు. ఈ గోల్‌మాల్ కేసులో ఆనంద్ వర్మ ఐదవ నిందితుడు. ఇతన్ని వరంగల్ జైలుకు తరలించారు. దీనిపై ఇంకా విచారణ సాగుతోంది.

# కులగణనపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం: బిజెపి ఎంపి ఈటల రాజేందర్



**హైదరాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** కులగణనపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్వతంత్ర భారతదేశంలో 48 ఏళ్ల ఈ దేశాన్ని పాలించిన పార్టీ కాంగ్రెస్, వారు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు బిసిల జనగణన చేపట్టలేదన్నారు. అణగారిన వర్గాలకు ఛాంపియన్ అని చెప్పి బిసి, ఎస్సీ ఎస్టీల ఓట్లు కొల్లగొట్టారంటూ మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు చేయకుండా ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత మొసలికన్నీరు కారుస్తున్నారన్నారు. బిజెపి 2014లో ఒక ఓబిసి బిడ్డను ప్రధానమంత్రిని చేసిందన్నారు. కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఒబిసిలను, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 5 మంది మైనారిటీ లకు స్థానం కల్పించారన్నారు. 60 శాతం మంది ఓబిసి, ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించి గౌరవం ఇచ్చారని అన్నారు. 2014లో ఒక దళిత బిడ్డను 2021లో ఆదివాసి అడవి బిడ్డను రాష్ట్రపతులను చేసిన ఘనత కూడా భారతీయ జనతా పార్టీకి దక్కుతుందని అన్నారు. బిజెపి ఒక్కటే అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని నిరూపించిందన్నారు.

# బధిరుల పాఠశాల పదోతరగతి పరీక్షా ఫలితాలపై మంత్రి సీతక్క హర్షం



**హైదరాబాద్, ఏప్రిల్ 30 ,ప్రభాతవార్త :** బదిరుల పాఠశాల పదోతరగతి పరీక్షా ఫలితాల పట్ల పంచాయితీరాజ్‌శాఖ మంత్రి సీతక్క ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ అందుల, బధిరుల ఆశ్రమ పాఠశాలల ప్రభంజనం వంద శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ప్రభుత్వ ప్రోత్సాహంతో, వైకల్యాన్ని ఎదిరించి విద్యార్థులంతా ఉత్తీర్ణులు కావటంతో అధ్యాపకులకు దివ్యాంగుల శాఖ సిబ్బందికి ఆమె ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# జూన్ 3 నుంచి 13 వరకు టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

## ఈ నెల 15 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం

## ఉదయం 9.30 గంటల నుంచి 12.30 వరకు పరీక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బుధవారం ప్రకటించిన ఎస్ఎస్‌సి ఫలితాల్లో 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫెయిలైన విద్యార్థులకు జూన్ 3 నుంచి 13 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల సంచాలకులు ప్రకటించారు. పరీక్ష ఫీజును విద్యార్థులు స్కూల్స్‌లో ఈ నెల 15వరకు చెల్లించడానికి అవకాశం కల్పించారు.పరీక్షలనుఉదయం 9.30గంటలనుంచి12.30వరకు నిర్వహిస్తారు. **రీవెరిఫికేషన్, రీకౌంటింగ్‌కి 15 రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాలి:** ఎస్ఎస్‌సి పరీక్షల్లో వివిధ సబ్జెక్టుల్లో విద్యార్థులుపొందిన మార్కులను తిరిగి లెక్కింపు(రీకౌంటింగ్) కోసం విద్యార్థులు ఒక్కో సబ్జెక్టుకి రూ.500 చెల్లించి మే 15 లోగా ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తులను ఈ నెల 15వరకు స్వీకరించనున్నారు. ఒక్కో సబ్జెక్టుకి రూ. 1000 చెల్లించాల్సి ఉంటుంది. మే 15లోగా రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌ను ఫీజు చెల్లించాలి.

# ఐఎస్‌డబ్ల్యు ఓఎస్‌డిగా కమలాసన్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** డ్రగ్స్ కంట్రోల్ డిజి, అబ్కారీ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా బుధవారం పదవీ విరమణ చేసిన విబి కమలాసన్ రెడ్డిని ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ (ఐఎస్‌డబ్ల్యు) ఓఎస్‌డిగా నియమించారు. దీంతో పాటు బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రం డైరెక్టర్‌గా పూర్తి బాధ్యతలను ఆయనకు అప్పగించారు.

ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు ఆదేశాలు జారీ చేశారు.. ఉమ్మడి ఎపి హయాంలో పోలీసు శాఖలో డిఎస్‌పిగా చేరిన కమలాసన్ రెడ్డి అనేకచోట్ల పనిచేసి సమర్థుడైన అధికారిగా పేరొందారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డిసిపిగానూ, సెంట్రల్ జోన్ డిసిపి గానూ ఆయన పనిచేశారు. నిఘా విభాగంలో ముఖ్య మైన ప్రముఖుల భద్రతను పర్యవేక్షించే ఐఎస్‌డబ్ల్యు బాధ్యతలను సర్కారు ఆయనకు అప్పగించింది.

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయం పోచారం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా
తైబజార్ బహిరంగ వేలము ప్రకటన
తేది: 26.04.2025
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా ! తేది: 06.05.2025 మంగళవారము రోజున మధ్యాహ్నం గం.12.30ని.లకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి తైబజార్ బహిరంగ వేలము నిర్వహించుటకు నిర్ణయించడమైనది. క్రమ సంఖ్య : 1. బహిరంగ వేలము వివరములు: తైబజార్ (పోచారం, నారపల్లి, యంనంపేట్, అన్నోజిగూడ, చౌదరిగూడ, వెంకటాపూర్, కొర్రెముల, ప్రతాప్సింగారం, కాచవాని సింగారంతో కూడిన పోచారం పురపాలక సంఘము పరిధి) వేలము డిపాజిట్ రూ.లు: 50,000/-, దరఖాస్తు ఫారం వెల రూ.లు. 2,000/-. కావున వేలములో పాల్గొనుటకు ఆసక్తి కలిగినవారు తేది: 28.04.2025 నుండి తేది: 05.05.2025 సాయంత్రం 5.00 గంటలలో మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించగలరు. పూర్తి వివరాలకు మున్సిపల్ కార్యాలయము పోచారం లేదా మొబైల్ నెం: 9154812775లకు కాల్ చేసి సంప్రదించండి.
సం/-. కమిషనర్, పోచారం పురపాలక సంఘం.
DIPR.NO. 1113-PP/CL/ADVT/1/2025-26 తేది: 30.04.2025

వార్త

నాయ్యం గెలవడానికి ఒక్క కారణం చాలు.
అన్యాయం నిలవడానికి సవాలక్ష సాకులు కావాలి.

-తిరుక్కురళ్

# అష్ట దిగ్బంధం !


దాయాది దేశాల మధ్య యుద్ధం తథ్యమని దాదాపు ఖాయమని తేలిపోయింది. భారత్‌తో తలపడక తప్పదని ముందస్తుగానే పాక్ యుద్ధ వ్యూహాన్ని అమలు చేస్తోంది. సిమ్లా ఒప్పందం రద్దు చేసుకున్నట్లు ప్రకటించింది. సరిహద్దుల్లో సైన్యాన్ని మోహరించింది. వాటి కవ్వింపు చర్యలను భారత్ నిలువరిస్తోంది. ఫిరంగులు గర్జిస్తున్నాయి. పాక్ దుష్కృత్యాలకు ఎదురు వ్యూహం చేయడం భారత్‌కు తప్ప లేదు. ఒకవైపు పాక్‌కు భయాందోళనలు ఉన్నా మేక పోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. పాక్ ఆర్మీ చీఫ్ భారత్‌ను రెచ్చగొట్టే ప్రసంగం మానలేదు. పహల్గాంలో ఉగ్రవాదుల దుశ్చర్యలను దాదాపు అగ్రదేశాలు సైతం ఖండించాయి. చైనా ఒకటే వారి పట్ల మెతక వైఖరి వహిస్తోంది. పహల్గాం దుశ్చర్యకు దీటైన సమాధా నం ఇచ్చేందుకు ప్రధాని మోడీ భేటీలో త్రివిధ దళాలు సర్వ సన్నద్ధులవుతున్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిస్తూ ప్రధాని నిర్ణయం తీసుకున్నారు. తాజా వ్యవహారంలోనూ శత్రు దేశం ఉగ్రవాదం జోలికి పోబోమని రాజీకి వచ్చే వరకు భారత్ పట్టు విడచేటట్లులేదు. దేనికైనా సిద్ధమన్న పాక్ అధినేత ష హబాజ్ ఒకపక్క బింకం ప్రదర్శిస్తూనే, మరో పక్క ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనీ గుటెరస్ జోక్యం కోరుతున్నారు. ఆయన అంగీకరించారు కూడా. దేశ జనులంతా ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్న ఈ దశలో ఎవరేం చెప్పినా భారత్ వెనకడుగు వేసే పరిస్థితి. కేంద్ర హోం సెక్రటరీ పారా మిలటరీ చీఫ్‌తో కూడా సమాయత్తత గురించి భేటీ అయ్యారు. సరిహద్దు గ్రామాల ప్రజల భద్రత కోసం బంకర్లు నిర్మించారు. బ్రిటన్ పార్లమెంటు, కొన్ని దేశాల పార్ల మెంట్లు, కాశ్మీర్ అసెంబ్లీతోసహా చాలా దేశాలు మొన్నటి ఉగ్రవాద చర్యలను ఖండించాయి. భారత్ తన ప్రతీకార చర్యలను ముమ్మరం చేసింది. గగనతల నిషేధం, భారత్‌లో పాక్ పౌరుల ఏరివేత, అట్టారీ వాఘా సరిహద్దుల మూసివేత వంటి చర్యలు చేపట్టింది. ఒకపక్క యుద్ధ వ్యూహం అమలు చేస్తూనే మరోపక్క పాక్‌ను ఆర్థికంగా బలపడనీయకుండా ప్రయత్నాలు చేస్తోంది. పాక్‌కి మంజూరు చేసిన 7 మిలియన్ డాలర్ల ప్యాకేజీని బెయిల్ ఔట్ చేయొద్దని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థకు భారత్ విజ్ఞప్తి చేసింది. సదరు నిధులను పాక్ ఉగ్రవాద విస్తరణ కార్యకలాపాలకే వినియోగిస్తోం దని స్పష్టం చేసింది. ఇంత క్రితం ఉగ్రవాద నివారణ కోసం అమెరికా అందించిన నిధులను పాక్ ఉగ్రవాద కార్యకలాపాలకే వినియోగిస్తోందని తెలిసి ఆ నిధులను ఆపేసిందన్న విషయాన్ని ఏకరువు పెట్టారు. ఇదిలా ఉంటే ఇన్నాళ్లూ అమెరికా పశ్చిమ దేశాల కోసమే తాను ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్నట్లు, చెత్త పనులు చేస్తున్నట్లు పాక్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ బహిరంగంగానే అంగీకరించారు. ఆది నుంచిఉగ్రవాదుల శిక్షణ విషయమై అనేక సార్లు, అనేక సందర్భాల్లో బుకాయించిన పాక్ భారత్ కత్తి ఎత్తి పెట్టేసరికి పాక్ నేతల నోటినుంచి నిజాలు తన్నుకుంటూ వచ్చేసాయి. ఆ నేపథ్యంలోనే నెల రోజుల క్రితం ముజా హిదీన్‌లు కాశ్మీర్‌పై దాడిచేసే అవకాశం ఉందన్న హెచ్చరికలు ఆ దేశ ఆర్మీ పాక్‌చీఫ్ నోట వినవచ్చాయి. ఆ తర్వాత కాశ్మీర్ తమ వశమవుతుందనికూడా ఆ హెచ్చరికల్లో ఉంది. దాదాపు చాలా దేశాలు భారత్‌లో జరిగిన పెహల్గాం దుశ్చర్యను ఖండిస్తుంటే, కొన్నిదేశాలు మాత్రమే అవకాశవాదంతో మాట్లాడుతున్నాయి. నియంత్రణరేఖకు ఆవల పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నిర్వహిస్తోందని పాక్‌కు వ్యతిరేకంగా భారత్ ఏనాడో ఆరోపించింది.కానీ ఎటూస్పందన లేదు. తమ వద్దనున్న 130అణు బాంబులు భారత్ పై ఎక్కుపెట్టామని, ఎటు పక్కనుంచి ఇటు పక్కకు ఏ నిమిషంలో పేలుతాయో చెప్పలేమన్న ధోరణిలో పాక్ మంత్రి హనీఫ్ అబ్బనీ బాహాటంగానే హెచ్చరించారు. పరోక్షంగా భారత్ పై కాలు దువ్వుతున్నట్లుగానే కనపడుతోంది. సీమాంతర ఉగ్రవా దాన్ని ప్రోత్సహిస్తున్న పాక్‌ను చూసి క్షమించే పరిస్థితి లేదు. దానికితోడు ఇప్పుడు విపక్షాలతో సహ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు లభించింది. ఉగ్రవాదంపై పోరాటంలో జవాన్లకు పూర్తిస్వేచ్ఛగా వ్యవహరించాలని ప్రధాని ఆదేశించారు. ఉగ్రవాదులకు జన్మలో మర్చిపోలేని గుణపాఠం చెప్పితీరాల్సిందే. ఇది ఇప్పుడు అందరి నోట వినిపిస్తున్న మాట. ఇదే సందర్భంలో ఆర్‌ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా మోడీతో సమావేశం అయ్యారు. పాక్‌తో పోరులో ఏమాత్రం తగ్గవలసిన అవసరం లేదని సూచించినట్లు తెలుస్తోంది. ప్రధానితో బిఎస్ఎఫ్, ఎస్ ఎస్బీ ,అస్సాం రైఫిల్స్, కీలక దళాలు కూడా ఈ భేటీలో పాల్గొనడం విశేషం. భారత్ నుంచి పాక్‌ను ఎదుర్కొనే తరుణం లాంటి దౌత్యపరమైన చర్చలు జరగలేదు. కాశ్మీర్‌లో 45 పర్యాటక ప్రాంతాలు దాదాపు మూసివేసారు. బుధవారం ఉదయంనుంచీ వరుసగా జరిగిన జాతీయ భద్రతా వ్యవ హారాల కేబినెట్ సమావేశాల్లో భవిష్యత్ కార్యాచరణ మీదనే చర్చ సాగినా పాలనాసంబంధిత వివరాలనే బయటకు విడుదల చేయడం వెనుక సస్పెన్స్ ఉందని అర్థమవుతుంది. జూలైలో జరిగే అమర్‌నాథ్ యాత్రకు ముందే ఉగ్ర చర్యలకు చెక్ పెట్టాలనే యోచన చేస్తున్నట్లు సమాచారం. కాశ్మీర్‌లో మరిన్ని ఉగ్రవాద దాడులు జరిగే అవకాశముందని నిఘా వర్గాలు వెల్లడి చేస్తున్నందున ఆ సందర్భంలోనే యుద్ధవ్యూహాలు అమలు చేసేందుకు భారత్ సైన్యం ముందుకురుకుతోంది. భారత నావికాదళం అయితే తమ ప్రతాపం చూపించేందుకు ఆరాటపడుతోంది.

గొప్ప లక్ష్యాన్ని సాధించాలని ప్రయత్నించి విఫలం కావడం నేరం కాదు. గొప్ప లక్ష్యం లేకపోవడం నేరం.



లోవెల్

మనలో చాలా మందికి ఏమీ తెలియదు. తెలిసిన కొద్దిపాటి జ్ఞానంతో మనల్ని మనం గొప్పగా ఊహించుకుంటాం. ఇదే మన అజ్ఞానం.



సోక్రటీస్

## ప్రజావాక్కు



### ఐక్యరాజ్యసమితి జోక్యం అవసరం

భారత ప్రభుత్వం పహల్గామ్ దాడికి కారణమైన వారిపై కఠినంగా బదులు తీర్చుకునేందుకుత్రివిధ దళాధిపతులకు సంపూర్ణ స్వేచ్ఛను ఇచ్చింది.వీరు కార్యాచరణను ఎప్పుడు మొదలు పెడతారో ఇంకా నిర్ణయం తీసుకోవాలి. అటు పాకిస్థాన్ కూడాయుద్ధానికి సన్నాహాలు చేస్తోంది. చైనా, తుర్కియే దేశాలు ఇప్పటికే పాక్ కు అండగా ఉంటాయని హామీలు ఇచ్చాయి.యుద్ధం అంటే మాటలుకాదు. ప్రాణ నష్టం, ఆస్తినష్టం అపారంగా ఉంటుంది. ఆర్థిక వ్యవస్థలు తీవ్రంగా కుంటుపడతాయి.మిగిలిన స్నేహ బంధం ఉంటే అదికూడాతెగిపోతుంది.అణుయుద్ధ పర్యవసానాలు ఎంత ఘోరంగాఉంటాయో జపాన్‌లోనిహిరోషిమా, నాగసాకిలు ప్రత్యక్ష సాక్షులు.భారత్ మన సైనికులకు యుద్ధానికి సంబంధించి పూర్తి అధికారాలు యిచ్చినా, ఫలితాల బాధ్యత అంతా ప్రభుత్వానిదే. యుద్ధాలలో గెలుపు ఓటమిలను పక్కన పెడితే అయ్యేది మాత్రం సర్వనాశనమే.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అబల కాదు సబల

దేశ స్వాతంత్ర్యం కోసం వీరనారీమణులు ప్రాణాలు సైతం పణంగా పెట్టిన సందర్భాలు అనేకం.ఇంటా బయటా పెను సవాళ్లను ఎదుర్కొని పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారు.పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం కూడా అమ్మాయిలదే పై చేయిగా ఉంటోంది. మగవారి విజయం వెనుక స్త్రీ పాత్ర ఉంటుందన్న విషయం జగమెరిగిన సత్యం. ఇక కుటుంబ వ్యవహారాల్లో కూడా ఓర్పు,నేర్పు, సహనం, చాకచాక్యంగా నిర్ణయాలు తీసుకోవడంలో అబలకాదు, సబల అని నిరూపించుకుంటున్నారు.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయాలి

వేసవిలో ఉష్ణోగ్రతల తాకిడికి, వడగాలులు వంటి వాటి నుండి వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడానికి ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా విజ్ఞానానికి సంబంధించిన వినోదానికి సృజనాత్మకతకు, సంస్కృతిక కార్యక్రమాలు, ఆటలుపాటలు డ్రాయింగ్ వంటిసబ్జెక్టులను కొంత జ్ఞానం సంపాదించడానికి గాను ప్రత్యేకక్లాసులు అవసరం. విద్యార్థులకు ఆసక్తికలిగిన నైపుణ్యాలను పెంచుకోవడానికి ప్రతి గ్రామంలో వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### ఆదర్శ నేతలు అవసరం

నిజమే లోక్‌సభ స్పీకర్‌గా విధులు నిర్వర్తించిన సోమ్‌నాథ్ చటర్జీ లాంటి నేతల అవసరం ఉంది. ప్రస్తుత ఉపరాష్ట్రపతి సుప్రీంఅధికారాలను వికట్టహాసం చేస్తూ మాట్లాడారు. తమిళనాడు ప్రభుత్వం గవర్నర్ ఆర్ఎన్ రవి వ్యవహారం ముదిరి పాకానపడడంతో సుప్రీం తమసంపూర్ణ అధికారాలను ఉపయోగించుకొని బిల్లులు పాస్ అయ్యేట్టు చూసారు. అందులో తప్పేమీ రాజ్యాంగం తమకు కల్పించిన అధికారాలను వాడుకోవడం కూడా ఉప రాష్ట్రపతి మనసులో తప్పు అయితే ఎట్లా పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా పని చేసినప్పుడు కూడా ఇదే రాజకీయ పోకడలకు ఉపరాష్ట్రపతి శ్రీకారంచుట్టారు. అయితే ఇక్కడ గమనించవలసిన అంశం ఏమిటి? ఉపరాష్ట్రపతి కానీ గవర్నర్ కానీ ప్రభుత్వానికి మార్గదర్శకంగా ఉండాలి తప్ప రాజకీయ పోకడలకు పోకూడదు. ఆదర్శ భావాలు కలిగిన నేతలను ఈ దేశం చూసింది కావున ఇప్పుడు అలాంటి నేతల అవసరం ఉంది.

- భారత అవినాష్, జనగామ

### ఉద్యోగుల విన్నపం

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సమ్మర్‌లో విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం సమ్మర్ కోచింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తుంది. వికలాంగులైనలెక్చరర్స్, టీచర్స్ గురుకులాలలోనూ పాఠశాల కళాశాల లోనూ సబ్జెక్టులు బోధిస్తున్నారు. ఇంటర్మీడియేట్ ఫెయిల్ అయిన వారికి ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ గురుకులాలలో సమ్మర్ క్యాంపలలో వేసవి సెలవులలో అదనపు విధులు నిర్వహిస్తున్న వికలాంగులైన లెక్చరర్స్ టీచర్స్‌కు అదనపు విధుల కింద పరిక నుంచి అదనపు ఎర్నుడు లీవ్స్‌లలో వీరికి టీఏ, డీఏలు, అదనపు అలవెన్స్‌లు మంజూరు చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### పెరుగుతున్న అపరిష్కృత కేసులు

ఏపి రాష్ట్ర హైకోర్టు, ఏఎన్‌యు నిర్వహించిన కార్యకలాపాల వివరాల ప్రకారం దేశంలో అపరిష్కృత కేసుల సంఖ్య ఐదు కోట్లకుదాటడం ఆందోళన కలిగిస్తుంది. సమాజంలో వ్యక్తుల మధ్య సంఘీభావం పూర్తిగా కొరవడటం, ప్రతీకారధోరణి, ఆధిపత్య ధోరణి, అమానుష చర్యలు చాలా వరకు కేసుల పెరుగుదలకు కారణం. గ్రామ స్థాయిలోనే పెద్దల సమక్షంలో వివాదం తేల్చుకోవచ్చు. పంతాలు,పట్టింపులు ఎక్కువై పైస్థాయికి వెళ్తున్నారు. ధనం,కాలం, శ్రమపూర్తిగా ఇరుపక్షాలకు నష్టమే. వివాదం లేకుండా ప్రవర్తించడం సమస్యను జటిలం చేస్తుంది.

-కె.రామకృష్ణ, హైదరాబాద్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఉపాధి పనుల నిధుల్లో కోత

***లిబ్టెక్ ఇండియా సంస్థ 2024ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు చేసిన సర్వే రాష్ట్రంలోని 27 జిల్లాలకు గాను 17 జిల్లాల్లో ఉపాధిపని తగ్గిందని, ప్రతికుటుంబం సగటున 6 శాతం పనిదినాలు కోల్పోయింది. ఇదేపరిస్థితి అనేక రాష్ట్రాల్లో ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా ఉపాధిపనుల ఎడల కూలీల్లో విముఖత ఏర్పడి, పనులకు వెళ్లేవారి సంఖ్య తగ్గుతూ ఉంది. కేంద్ర ప్రభుత్వానికి కావాల్సింది ఇదే. ఉపాధి కూలీల వెడల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ, జాబ్కార్డుకి దరఖాస్తు చేసుకున్న అందరికీ పనులు కల్పించాలి. కనీస వేతనం 500 రూపాయలు ఇవ్వాలి. పనిచేసే ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలి. స్త్రీ కూలీల అవసరాలకు అనుగుణంగా వారికి ఏర్పాట్లు చేయాలి. ప్రతివారం వేతనాలు చెల్లించాలి. ఇందుకోసం ఉపాధి కూలీలు ఉద్యమించాలి.***

**బొల్లిముంత సాంబశివరావు**

పేదల ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చి వారి జీవితాల్లో వెలుగును నింపేందుకు మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిపథకాన్ని ప్రవేశపెట్టి అమలు జరుపుతున్నట్లు యూపీఏ, ఎన్డీఏ కూటమి పార్టీలు ప్రచారం చేసుకుంటున్నాయి. ఆచరణలో మాత్రం పథకాన్ని నిర్వీర్యం చేసే విధానాలనే అమలు చేశాయి, చేస్తున్నాయి. యూపీఏ ప్రభుత్వంతో ప్రారంభమైన ఈవిధానం, ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో తీవ్రమైంది. మోడీ నాయకత్వాన ఉన్న కూటమి ప్రభుత్వం పని దినాలు తగ్గించటం,బడ్జెట్ కేటాయింపుల్లో కోత విధించటం, కూలీలకు వేతన బకాయిలుపెట్టటం, కూలీల హాజరుకు నిబంధనలు వంటి చర్యలతో ఉపాధి పనులనుంచి కూలీలు తప్పుకునేలా చేసిపథకాన్ని నిర్వీర్యం చేయదలచింది. దేశ వ్యాప్తంగా గ్రామీణ ఉపాధి పథకం జాబ్ కార్డులు కలిగిన కుటుంబాలు 15కోట్ల,3లక్షలమంది. యాక్టివ్ కార్డులు కలిగిన వారు 8కోట్ల, 18లక్షలమంది. మొత్తం కూలీలు 25 కోట్ల, 92లక్షలమంది. యాక్టివ్కూలీలు11 కోట్ల, 66 లక్షలు. ఈ పథకం ద్వారా గ్రామీణ పేదలకు కొంతమేర పనులు దొరుకుతున్నాయి. ఈపథకం పనుల్లో 45శాతం మహిళలు ఉపాధి పొందుతున్నారు. కోవిడ్ కాలంలో పట్టణాల నుంచి గ్రామాలకు వచ్చిన పేదలకు ఈపథకమే ఉపాధి పనులు కల్పించింది. పథకం ప్రారంభమైన దగ్గర నుంచి, దాన్ని నీరుకార్చే విధానాలు పాలకులు చేపట్టారు. నేడు ఎన్డీఏ ప్రభుత్వం ఒకపద్ధతి ప్రకారం పథకాన్ని బలహీనపర్చటానికి అన్నివిధాల ప్రయత్నిస్తున్నది. సమయానికి వేతనాలు జమచేయటం లేదు. చట్టప్రకారం 15 రోజుల్లో వేతనాలు జమచేయకపోతే, రోజువారి లెక్కలప్రకారం పరిహారం ఇవ్వాలి. దీన్ని అమలు జరపటంలేదు. ఆధార్ నంబర్ లాంటి సాంకేతిక అంశాలను అడ్డుపెట్టుకుని పథకాన్ని నీరుగారుస్తున్నది. జాబ్‌కార్డుకి, బ్యాంకు అకౌంట్‌కి ఆధార్ అనుసంధానం చేయటం, పేర్లు, పుట్టిన తేదీల్లోని వివరాలు సరిపోక పోవటం లేదంటూ 6కోట్ల, 70 లక్షల మందిని ఉపాధి పథకానికి ఎన్డిఏ కూటమి ప్రభుత్వం దూరం చేసింది. చాలామందికి తమ పేర్లు జాబితాలో ఎందుకు లేదో కూడా తెలియదు. 71 శాతం మంది కూలీలకు సరైన సమయంలో వేతనాలు అందించలేకపోయింది. బెంగాల్ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా ఉపాధి పనులు నిలిచిపోయాయి. ఈ పథకం అమలు కోసం రాష్ట్రాలకు నిధుల విడుదలలో కేంద్రం వివక్షచూపుతున్నది. ఎన్డీఏకి వ్యతిరేకమైన తెలంగాణ, తమిళనాడు, బెంగాల్, కేరళ రాష్ట్రాలకు నిధుల విడుదలలో తీవ్రజాప్యం చేస్తున్నది. బెంగాల్ రాష్ట్రానికి గత మూడు సంవత్సరాలుగా ఒక్కరూపాయి విడుదలచేయలేదు. పథకానికి కూడా నిధులు తగ్గిస్తూఉంది. 2021-22బడ్జెట్లో 98 కోట్లు కేటాయించిన కేంద్రం, 2022-23 బడ్జెట్లో 73 వేల కోట్లు, 2023-24లో 61కోట్లు మాత్రమే కేటాయించింది. సాధారణ ఎన్నికల దృష్ట్యా ప్రయోజనం పొందేందుకు 2024-25లో 86వేలకోట్లు కేటాయించింది. నిధులు తగ్గింపు ద్వారా ఉపాధి పథకాన్ని అడ్డుకోవాలనిచూస్తున్నది. గ్రామీణ ఉపాధిహామీ పథకం పనిదినాల్లో కేంద్రప్రభుత్వం భారీగా కోతపెడుతున్నది. 2025-26 ఆర్థికసంవత్సరానికి12 కోట్లపనిదినాలు కేటాయించాలని తెలంగాణ ప్రభు



త్వం కోరగా,6.5కోట్లపని దినాలు మంజూరు చేసింది. గత ఆర్థికసంవత్సరం 8కోట్ల పనిదినాల కేటాయింపు జరిగింది. దీన్ని గమనిస్తే పనులు పెంచకపోగా తగ్గించటం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 2023-24లో 21.50 కోట్ల పని దినాలు కేటాయించగా, 2024-25లో 8కోట్ల పనిదినాలు మాత్రమే కేంద్రం కేటాయించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 12 కోట్ల పనిదినాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపగా, 6.5 కోట్లపనిదినాలనే మంజూరు చేసింది. భారీగా రెండు రాష్ట్రాల్లో ఉపాధి పని దినాలు తగ్గిపోయాయి.కేంద్రం నుండి రాష్ట్రాలకు రావాల్సిన ఉపాధి పనుల బకాయిలు 26 వేలకోట్లు. దీన్ని రాజ్య సభలో సిపియం సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్రగ్రామీణ అభివృద్ధి మంత్రిత్వశాఖ ఇచ్చిన సమాధానంలో చెప్పటం జరిగింది. ఈమొత్తంలో కార్మికుల వేతనాల కింద 15,277 కోట్లు,పాలనాపరమైన ఖర్చులకింద 10,820 కోట్లుగాఉంది. 2025 మార్చి21 నాటికి కేంద్రం రాష్ట్రాలకు ఇవ్వాల్సిన బకాయిల వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు 2,030.47 కోట్లు, కేరళ 1,055.82 కోట్లు, రాజస్థాన్‌కు 2,129.51 కోట్లు, ఉత్తరప్రదేశ్‌కు 3,668.29కోట్లు, మధ్య ప్రదేశ్‌కు 1,151.35 కోట్లు, తమిళనాడుకి3,725.11 కోట్లు, మహారాష్ట్రకి 2,825.46కోట్లు, కర్ణాటకకి 609.98 కోట్లు, ఒడిశాకు 586.68 కోట్లు, బీహార్కి 2,849.35 కోట్లు, జార్ఖండ్‌కి 662.88 కోట్లు, తెలంగాణ 577.89 కోట్లు, అస్సాంకి 538.47కోట్లు, ఛత్తీస్‌గఢ్‌కి 586.82 కోట్లు, పంజాబ్‌కి 243.84కోట్లు, హిమాచల్‌ప్రదేశ్‌కి 292.13 కోట్లు, హర్యానాకి 161.34 కోట్లు కేంద్రం ఇవ్వవలసిన బకాయిలున్నాయి. కనీస వేతనచట్టంలో వ్యవసాయ కూలీలకు ఇచ్చేవేతనాలు ఉపాధికూలీలకు ఇవ్వటం లేదు.2024 25 సంవత్సరంలో కనీస ఉపాధి కూలి 300 రూపాయలు కాగా, 2025-26 సంవత్సరంలో 307 రూపాయలుగా ఉంది. పెరుగుదల 7రూపాయలు మాత్రమే. నేటి నిత్యావసర ధరల దృష్ట్యా ఈవేతనం సరిపోదు. కనీసం 500 రూపాయల వేతనం ఉండాలి. దేశంలోని చాలారాష్ట్రాల్లో నెలలతరబడి కూలీలకు వేతనాలు అందక కుటుంబ పోషణ కష్టంగా మారింది. ఆంధ్రప్రదేశ్లో 47 లక్షల కుటుంబాలకు చెందిన 75 లక్షల మందికి ఉపాధి పనులే జీవనాధారం. వీరికి 60 రోజులపైగా వేతనాలు అందలేదు. ఇన్నిరోజులు వేతనాలు అందకపోవటంతో కూలీల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతూ వేతనాల కోసం ఎదురుచూస్తున్నారు. లిబ్టెక్ ఇండియా సంస్థ 2024ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు చేసిన సర్వే రాష్ట్రంలోని 27 జిల్లాలకు గాను 17 జిల్లాల్లో ఉపాధిపని తగ్గిందని, ప్రతికుటుంబం సగటున 6 శాతం పనిదినాలు కోల్పోయింది. ఇదేపరిస్థితి అనేక రాష్ట్రాల్లో ఉంది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా ఉపాధిపనుల ఎడల కూలీల్లో విముఖత ఏర్పడి, పనులకు వెళ్లేవారి సంఖ్యతగ్గుతూ ఉంది. కేంద్రప్రభుత్వానికి కావాల్సింది ఇదే. ఉపాధికూలీల వెడల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ, జాబ్కార్డుకి దరఖాస్తు చేసుకున్న అందరికీ పనులు కల్పించాలి. కనీస వేతనం 500రూపాయలు ఇవ్వాలి.పనిచేసే ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలి. స్త్రీకూలీల అవసరాలకు అనుగుణంగా వారికి ఏర్పాట్లు చేయాలి. ప్రతివారం వేతనాలు చెల్లించాలి. ఇందుకోసం ఉపాధికూలీలు ఉద్యమించాలి. •

# తాగునీటి కష్టాలు తీరేదెన్నడు?

**డాక్టర్ మోటె చిరంజీవి**

ఒకప్పుడు ఊళ్లో ఉన్నటువంటి ప్రజలంతా మంచినీళ్ల బాయి కాడికి వెళ్లి, బాయినీళ్లు తాగే వాళ్ళం.తర్వాత నల్లా నీళ్లు తాగడం ఆరంభించాం. తరువాత మినరల్ వాటర్‌కి అలవాటుపడ్డారు. ఇప్పటికీ కొన్నిచోట్ల నల్లా ద్వారా వచ్చే నీటినే పట్టుకొని మంచినీటిగా తాగుతున్నారు ప్రజలు. చాలావరకు గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకొని, వాటిద్వారా మినరల్ వాటర్‌ను తాగుతున్నారు. అంతలా మినరల్ వాటర్‌కు అలవాటు పడ్డారు. క్యాన్ల ద్వారా తీసుకపోయే వాటర్‌పోయి, వాటర్ బాటిల్స్ ద్వారా నీటిని తాగుతున్నారు. ఈ బాటిల్స్‌కూడా 200 ఎంఎల్, 500 ఎంఎల్, 1లీటర్, 2లీటర్స్,5లీటర్స్, 20లీటర్స్‌గా అందుబాటులో ఉన్నాయి.ఆయా కంపెనీలను బట్టి మినరల్ వాటర్ లీటర్‌కు రూ.20 నుండి రూ.1500 వరకు ప్రజలు కొనుక్కొని తాగుతున్నారు. నీటి వ్యాపారం కాసుల వర్షం కురిపిస్తుంది. విచ్చలవిడిగా ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసి నీటిశుద్ధి పేరుతో సాధారణ నీటిని నింపి ప్రజల గొంతును తడుపుతున్నారు. నిబంధనలకు నీళ్లు వదిలి ప్రమాణాలకు పాతరేస్తున్నారు. అత్యధిక శాతం కుటుంబాలు మినరల్ వాటర్ తాగడానికి అలవాటు పడడం వ్యాపారులకు వరంగా మారింది. గ్రామస్థాయి నుండి పట్టణస్థాయి వరకు ప్రతి ఒక్కరూ మినరల్ వాటర్‌నే తాగుతున్నారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో సుమారు 1000 నుంచి ఈ 2000 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్ఓ ప్లాంట్లు గ్రామీణ స్థాయిలో తక్కువగాను,పట్టణ స్థాయిలలో ఎక్కువగానుఉన్నాయి. నీటి శుద్ధి పేరుతో గ్రామస్థాయిలో అయితే రూ.10మించకుండా, పట్టణాల్లో అయితే లీటర్‌కు రూ.15 చొప్పున సరఫరా చేయగా వేసవిలో రూ.20కి పెంచి విక్రయించారు.పట్టణ ప్రాంతాల్లో ప్రతి వార్డుకు,ప్రతి డివిజన్‌కు పదుల సంఖ్యలో ఆర్వో ప్లాంట్‌లు పుట్టుకొచ్చి నీటి వ్యాపారం జరుపుతున్నారు. చాలా చోట్ల అనుమతి లేకుండానే నీటిని విక్రయిస్తున్నారు. నీటి శుద్ధి పేరిట వ్యాపారం చేస్తున్నటువంటి వారిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని అంటున్నారు జనం.ఆర్వో (రివర్స్ అస్మసిస్) ప్లాంట్ల నిర్వాహకులు నిబంధనలు పాటించకుండా శుద్ధ నీటిపేరుతో మోసం చేస్తున్నారు. మైక్రో బయాలజీ, కెమిస్ట్రీ అర్హతకలిగిన వారిని టెక్నీషియన్‌గా నియమించాలి. పీహెచ్ (పొటెన్షియల్ ఆఫ్ హైడ్రోజన్) స్థాయి పదికంటే తగ్గకుండా చూడడంతో పాటు క్యాల్షియం, మెగ్నీషియం ఎంత మోతాదులో ఉందో గమనించా




లి. శుద్ధి చేసిన నీటిలో టీడీఎస్ (టోటల్ డిజాల్వ్ సాలిడ్స్) స్థాయి గరిష్టంగా లీటర్‌కు 500 మిల్లీ గ్రాములలోపు ఉండాలి. టీడీఎస్ సమతుల్యత పాటించకుండా నిర్దేశిత స్థాయిలో నీటిశుద్ధి చేయకుండానే నీటిని అమ్ముతున్నారు.తాగునీటిలో టీడీఎస్‌లో లెడ్,ఫ్లోరిన్, నైట్రేట్, క్లోరైడ్ వంటివి స్థాయి ఎక్కువగా ఉంటే దీర్ఘకాలంలో కాలేయం, జీర్ణకోశ,నరాల సంబంధిత వ్యాధులు వచ్చేప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. గత 70 సంవత్సరాల్లో ప్రపంచ జనాభా మూడు రెట్లు పెరగగా,నీటి వాడకం ఆరు రెట్లు పెరిగింది.ప్రైవేటు కంపెనీలు అత్యధిక లాభాలకు నీటిని అమ్మడం అంటే అది మానవ జీవనానికి ఇబ్బందే. 75శాతం వరకు నీటి వ్యాపారం కొన్ని యూరోపియన్ దేశాలు, అమెరికా బహుళ జాతి కంపెనీల అదుపులో ఉంది. ఈ కంపెనీలు వివిధ దేశాల ప్రభుత్వాలపై నీటిని, నీటి నిర్వహణను ప్రైవేట్ పరం చేయాలని ఒత్తిడి తీసుకు వచ్చి విజయం సాధించాయి.2002లో భారత ప్రభుత్వం జాతీయ జల విధానాన్ని అమల్లోకి తెచ్చింది. జల విధానం రాకముందే భారత దేశంలో 1990లో జలవనరుల ప్రైవేటీకరణ ప్రారంభమైంది. ఇదే సంవత్సరం పార్లే కంపెనీ మన దేశంలో బిస్లరీ పేరుతో వాటర్ బాటిల్స్‌ను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం మనదేశంలో సుమారు 3000 వరకు అనుమతి పొందిన ,12 వేలవరకు అనుమతి పొందని వాటర్ బాటిల్ కంపెనీలు ఉన్నాయని అంచనా ఉంది. ఇవేకాక పెప్సీ,కోకోకోల వంటి బహుళ జాతి కంపెనీలు బ్రాండ్లతో నీటి వ్యాపారం చేస్తున్నారు. 2022 సంవత్సరంలో రూ.43,663 కోట్ల నీటి వ్యాపారం జరగగా,2024 నాటికి రూ.50వేల కోట్లకు పైగా నీటివ్యాపారం జరుగుతుందని అంచనాఉంది. ప్రకృతి సహజమైన నీరు సకల ప్రాణులకు ఏ విధంగా లభిస్తుందో, వాటర్ ప్లాంట్ ద్వారా కూడా సహజ సిద్ధమైన వాటర్ మాదిరిగా లభించేలా ఆర్వో ప్లాంట్ల పైన అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలి. వాటర్ ప్లాంట్ ద్వారా తాగు నీటిని అధికరేట్లకు సరఫరా చేస్తున్నటువంటి వారిపై ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకున్నప్పుడే శుద్ధమైన నీటిని ప్రజలకు అందించగలుగుతాం. పాలకులు కూడా గ్రామ, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సమస్యను అధిగమించడానికి ఉచితంగా మంచినీటిని సరఫరా చేసేందుకు ఉచితంగా సరఫరా చేసే మినరల్ వాటర్‌ప్లాంట్లను ఏర్పాటు చేయాలి. నల్లాల ద్వారా విడుదల చేసేటువంటి నీటిని శుద్ధిచేసి ప్రతి ఇంటికి సరఫరా చేయాలి. అధికంగా మొక్కలు పెంచుతూ, పర్యావరణాన్ని కాపాడుకున్నప్పుడు మాత్రమే నీటికాలుష్యం తగ్గి,శుద్ధ మైన నీరు ప్రజలకు అందుతుంది. •

# కార్మికుల హక్కుల విజయం మేడే

**వీరబోయిన రామాంజనేయులు యాదవ్**

శ్రామికులు శ్రమ దోపిడీకి చరమగీతం పాడి, కార్మికులు తమ హక్కుల కోసం చేసిన సుదీర్ఘ, నిరంతర పోరాటాల త్యాగాల విజయం ఈ మేడే. శతాబ్దాల తరబడి అణచివేతకు గురైన శ్రామికవర్గం 20 గంటల పని భారం విముక్తి నుండి 8గంటల పనిదినాలు సాధించి తమ హక్కులు సాధించుకున్న విజయాల సందర్భంగా ప్రపంచ కార్మిక లోకం మొత్తం మే 1వ తేదీని ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటుంది. 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం కారణంగా అమెరికా, ఐరోపా దేశాల్లో అనేక పెద్ద పరిశ్రమలు స్థాపించబడ్డాయి. దీంతో పెట్టుబడిదారులు, కార్మికులు రెండు వర్గాలుగా ఏర్పడ్డాయి. 'ప్రపంచ కార్మికులారా ఏకంకండి.. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప' అని కార్ల్‌మార్క్స్ ఇచ్చిన నినాదం యావత్ ప్రపంచం మొత్తం కార్మికులను ఉత్తేజపరిచి పోరాటాన్ని మరింత ముందుకు నడిపించింది. అమెరికా చికాగో నగరం, హేమార్కెట్ స్క్వేర్లో 1886 మే 1న పెద్దఎత్తున కార్మికులు సమ్మె చేపట్టి పని గంటలు 20నుండి 8 గంటలకు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆగ్రహించిన పెట్టుబడిదారులు, పోలీసులతో కలిసి మే 4న కార్మికులపై కాల్పులు జరపగా కార్మికులు కొందరు ప్రాణాలు వదిలారు. దీనితో ప్రపంచ కార్మికులు మొత్తం ఉద్యమించారు. 1889 పారిస్లో జరిగిన రెండవ అంతర్జాతీయ సమావేశంలో హే మార్కెట్ అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు గుర్తుగా 'అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా' గుర్తించారు. చికాగోలో హే మార్కెట్ స్క్వేర్లో కార్మికుల స్మారక చిహ్నం ఏర్పాటు చేశారు. భారత దేశంలో 1923 మే 1 మద్రాస్లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం జరిపారు. భారతదేశంలో కార్మికుల హక్కులను పరిరక్షించడానికి అనేక చట్టాలు వచ్చాయి అవి: కనీస వేతన చట్టం (1948),వేతనాల చెల్లింపుల చట్టం (1936), పారిశ్రామిక వివాదాల చట్టం (1947), కార్మిక సంఘాల చట్టం (1926), పారిశ్రామిక ఉపాధి చట్టం (1946), వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలన చట్టం (1976), బాల కార్మిక నిరోధక చట్టం (1996), మెటర్నిటీ బెనిఫిట్ చట్టం (1961), కార్మాగారాల చట్టం (1948), ప్లాంటేషన్ కార్మికుల చట్టం (1951), గనుల చట్టం (1951), బోనస్ చెల్లింపుల చట్టం (1965), అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం (1979), మోటార్ రవాణా కార్మిక చట్టం (1961). భారత రాజ్యాంగంలోని నాలుగో భాగంలో ఉన్న ఆదేశిక సూత్రాలు/ నిర్దేశిక నియమాల్లో కార్మికుల సంక్షేమం గురిం




చి పేర్కొన్నారు. ఆర్టికల్ 39 (డి) స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. ఆర్టికల్ 39 (ఇ) కార్మికులు వారి శారీరక దారుఢ్యానికి మించి పని చేయకుండా చూడాలి. ఆర్టికల్ 42 కార్మికులకు పని ప్రదేశాలలో గౌరవ ప్రదమైన వాతావరణాన్ని కల్పించాలి. భారత దేశంలో ముఖ్యంగా 12 ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వంచే గుర్తించబడ్డాయి. బి.ఎం. ఎస్., ఐ.ఎన్.టి.యు.సి., ఎ.ఐ.టి.యు.సి, హెచ్.ఎం.ఎస్. సి.ఐ.టి.యు.సి, ఎ.ఐ.యు.టి.యు.ఎ.సి., టి.యు.సి.సి., యస్.ఇ.వి.ఎ., ఎ.ఐ.సి.సి.టి.యు., ఎల్.పి.ఎఫ్., యు.టి.యు.సి., ఎన్.ఎఫ్.ఐటి.యు., వీటితో పాటు రైల్వే కార్మిక సంఘాలు, బ్యాంకు ఉద్యోగుల సంఘాలు, పారిశ్రామిక కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు పని చేస్తున్నాయి. కార్మికులకు అనారోగ్యం, ప్రసూతి,ఉద్యోగం కారణంగా గాయపడిన సందర్భాలలో కొన్ని కొన్ని ప్రయోజనాలను అందించడానికి రూపొందించబడిన చట్టం. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లు భారత దేశంలోని కార్మిక చట్టాలను ఏకీకృతం చేయడానికి క్రమబద్ధీకరించడానికి ఉద్దేశించబడ్డాయి. ఇవి కార్మికుల, యాజమాన్యాల మధ్య సంబంధాలను నియంత్రిస్తాయి. ఈకోడ్లు కార్మికులపై వివిధ రకాల ప్రభావం చూపుతాయి. కొన్ని అనుకూలమైనవిగా, మరికొన్ని ప్రతికూలమైనవిగా ప్రభావం చూపుతాయి. 29 పాత కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్లనుప్రవేశ పెట్టడం జరిగింది. అవి వేతనాల కోడ్ (2019),పారిశ్రామిక సంబంధాల కోడ్(2020), సామాజిక భద్రత కోడ్(2020), వృత్తి పరమైన భద్రత, ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ (2020). ఈ కోడ్లు కార్మిక చట్టాలను సరళీకృతం చేయడం ద్వారా వ్యాపారం సులభతరం చేయడమే కాకుండా, కార్మిక హక్కులను కూడా పరిరక్షిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. అయితే కొన్ని కార్మిక సంఘాలు ఈకోడ్లలోని కొన్ని నిబంధనలు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రప్రభుత్వం కార్మికుల కోసంవారి సామాజిక భద్రత, ఆరోగ్యం,విద్య,నైపుణ్యాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ద్వారా ప్రవేశపెట్టింది. అవి ప్రధాన మంత్రి శ్రమ యోగిమాన్ ధన్ యోజన పథకం, నేషనల్ పెన్షన్ స్కీం ఫర్ ట్రేడర్స్ సెల్ఫ్ ఎంప్లాయిడ్ పర్సన్స్, ఎంప్లాయిడ్ పెన్షన్స్ స్కీం, అటల్ బీమ్ వ్యక్తి కళ్యాణ్ యోజన, ఈశ్రామ్ పోర్టల్, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్., ఆయుష్మాన్ భారత్, గరీబ్ కళ్యాణ్ రోజ్ గార్ అభియాన్. కార్మికుల సంక్షేమం, ఉపాధి కల్పన కోసం రికార్డ్‌స్థాయిలో 32,646 కోట్లు కేటాయించబడ్డాయి. వీటిని గిరి కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం,పట్టణ కార్మికుల కోసం జీవనోపాధిని మెరుగుపరచడం కోసం ఉపయోగించారు. ఈ మే డే సందర్భంగా కార్మికుల తరపున వారి హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేద్దాం, పోరాడుదాం, వారి త్యాగాలను స్మరించుకుందాం. పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటునందిద్దాం. •



## భాక్రా మిగులునీటిని మాకిచ్చేయండి

### పంజాబ్‌కు హర్యానా సర్కారు విజ్ఞప్తి

**చండీఘర్, ఏప్రిల్ 30:** పంజాబ్‌వద్ద భాక్రా రిజర్వాయర్‌లో అదనంగా మిగిలిపోయిన తాగునీరు తమకు ఇవ్వాలని హర్యానా అభ్యర్థిస్తోంది. లేకపోతే ఆ నీరు పాకిస్థాన్‌కు వెళ్లడం మినహా ప్రయోజనం ఉండదని వెల్లడించింది. భారత్ సింధూజలాల ఒప్పందం నిలిపివేత క్రమంలో హర్యానా సిఎం నాయబ్‌సింగ్ సైనీ కీలకప్రకటనచేసారు. సింధుజలాల ఒప్పందంపరిధిలోని అతిపెద్ద ఆనకట్టల్లో భాక్రా ఒకటి. జూన్‌నాటికి భాక్రానంగల్ ఆనకట్టను ఖాళీ చేయడం అవసరం. అప్పుడే వర్షాకాలంలో నదీజలాలు నిల్వచేసుకోవచ్చు. రిజర్వాయరులో నీరులేకపోతే అదనపు జలాలు హరి-కె-పట్టాన్‌నుంచి పాకిస్థాన్‌లోకి వెళ్లిపోతా యని, అటు పంజాబ్ ఇటు హర్యానాకు ఎలాంటి మేలు జరగదని నాయ్‌సింగ్ చెప్పారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ అధికారంలో ఉన్నరోజులన్నీ నీటి విడుదలకు పంజాబ్ ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరాలులేవు. ప్రస్తుతం అక్కడ ఆప్‌ప్రభుత్వం లేదు. అలాంటి సమయంలో ఢిల్లీప్రజలను శిక్షించేలా అలాంటిప్రకటనలు ఎందుకుచేస్తున్నారు. అసలు హర్యానాకు రావాల్సిన వాటా జలాలే అందుబాటులోకి రాలేదు. గతనెల భాక్రాబేస్‌మేనేజ్‌మెంట్‌బోర్డు విడుదలచేసిన నీటిలో పంజాబ్, రాజస్థాన్, ఢిల్లీకి పోగా హరియానాకు మిగిలింది కేవలం 6800 క్యూసెక్కులుమాత్రమే ఉంది. ఇక న్యాయంగా హర్యానాకు వాటా ఇచ్చినా అది భాక్రా ప్రాజెక్టులో నిల్వ ఉండే నీటిలో 0.0001శాతంతో సమానం అని నాయబ్‌సింగ్ అన్నారు.

## మోస్ట్‌వాంటెడ్ హాఫీజ్‌సయీద్‌కు

# పాక్ పటిష్టభద్రత!





**లాహోర్, ఏప్రిల్ 30:** జమ్మూ కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పెహల్‌గామ్ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా టాప్ కమాండర్ హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దాడికి పాల్పడింది తామే అని 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)' ప్రకటించినప్పటికీ.. దీని వెనుక హాఫీజ్ హస్తం ఉందని ఇప్పటికే పలు కథనాలు వెలుగులోకి వచ్చాయి. అయితే, ఈ కరుడు గట్టిన ఉగ్రవాదికి పాకిస్థాన్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతను కల్పిస్తుండటం గమనార్హం. హాఫీజ్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది అయినప్పటికీ రహస్య ప్రదేశంలో కాకుండా లాహోం లోని జోరమ్ తౌమ్ అనే అత్యంత రద్దీ ప్రాంతంలో తన ఫ్యామిలీతో కలిసి నివాసం ఉంటున్నాడు.

అతడికి పాక్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతను కల్పిస్తుండటం గమనార్హం. హాఫీజ్ నివాసం వద్ద పాక్ ప్రభుత్వానికి చెందిన సెక్యూరిటీ సిబ్బంది నిరంతరం భద్రత కల్పిస్తున్నట్లు నిఘా సంస్థలు గుర్తించాయి. ఇందుకు సంబంధించిన ఉపగ్రహ చిత్రాలు కూడా ప్రస్తుతం బయటకు వచ్చాయి. హాఫీజ్ ఇంటి వద్ద 24 గంటలూ ప్రభుత్వం భద్రత కల్పిస్తున్నట్లు సమాచారం. అతని ఇంటి వద్ద పార్క్, మసీదు, మదర్సాలు కూడా ఉన్నట్లు ఉపగ్రహ చిత్రాల ద్వారా తెలుస్తోంది. భవనం కింద ఓ బంకర్ కూడా ఉందని నిఘా సంస్థలు పసిగట్టాయి. అయితే పాక్ ప్రభుత్వం మాత్రం హాఫీజ్ జైల్లో ఉన్నాడంటూ బుకాయిస్తుండటం ఆందోళన కలిగించే విషయం. ఉగ్ర సంస్థకు నిధులు సమకూర్చిన కేసులో అతడికి 31 ఏళ్ల జైలు శిక్ష పడిందని, అతడు జైల్లోనే ఉన్నాడని వాదిస్తోంది.

కానీ, హాఫీజ్ మాత్రం చాలా ఏళ్లుగా బహిరంగంగా ప్రజల మధ్యలోనే స్వేచ్ఛగా తిరుగుతున్నట్లు నిఘా సంస్థలు చెపుతున్నాయి. లష్కరే తోయిబాకు అనుబంధంగా ఉండే కరుడుగట్టిన ఉగ్రవాదుల బృందం ఈనెల 22న బైసరాన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను పొట్టనపెట్టుకున్న విషయం తెలిసిందే. నిఘా వర్గాల సమాచారం ప్రకారం ఆ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. ఆ ఉగ్రవాదులకు స్థానిక ఉగ్రవాదులతోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు కొందరు సహకరించినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పాకిస్థాన్ ప్రభుత్వ మద్దతుతో హాఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సాయపడి ఉండవచ్చని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. ముంబైలో 26/11 దాడికి కారకుడైన హాఫీజ్ సయీద్ ఈ దాడిలో పాల్గొన్న టెరరిస్టులకు కూడా అన్ని రకాలుగా సహాయసహకారాలు అందించి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఉగ్రదాడికి పాల్పడిన బృందం చాలాకాలంగా కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్నట్టు నిఘా వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది సోనామార్గ్, బూతాపత్రీ, గండేర్బల్ దాడుల్లో ఈ బృందమే పాలుపంచుకున్నట్లు తెలిసింది. గత అక్టోబర్‌లో బూతాపత్రిలో జరిగిన దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు.

అదే నెలలో సోనామార్గ్ టన్నెల్ కార్మికులను టార్గెట్ చేస్తూ జరిగిన దాడిలో ఆరుగురు కార్మికులతో పాటు ఓ డాక్టర్ మరణించారు. ఇక సయీద్‌ను భారత్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా ప్రకటించింది. ఐక్యరాజ్య సమితి కూడా అతడిని అంతర్జా తీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. అతడి తలపై అమెరికా 10 మిలియన్ డాలర్ల రివార్డ్ ప్రకటించింది.



## వారంరోజులుగా సరిహద్దుల్లో పాక్ కవ్వింపు కాల్పులు

### తిప్పికొడుతున్న భారత్ బలగాలు

**శ్రీనగర్, ఏప్రిల్ 30:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్, భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో సంయవనం పాటించాల్సి న పాకిస్థాన్ సరిహద్దులో వక్రబుద్ధిని ప్రదర్శిస్తోంది. నియంత్రణ రేఖ వద్ద దుశ్చర్యకు పాల్పడుతోంది. గత ఐదు రోజులపాటు సరిహద్దులోకాల్పుల విర మణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన దాయాది దేశం తాజాగా బుధవారం 6వ రోజు కూడా భారత సైన్యంపై కాల్పులకు తెగబడింది. దీంతో పాక్‌భారత్ సరిహద్దులో రెండు దేశాల మధ్య ఏం జరుగుతోందో అన్న భయాందోళనలు నెలకొన్నాయి. గతఅర్ధరాత్రి జమ్ముకశ్మీర్‌లోని నాలుగు సరిహద్దు జిల్లాల్లో పలు సెక్టార్లలో భారత సైన్యం పైకి కాల్పులు జరిపింది. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఉన్న పరగ్వాల్ సెక్టార్‌తో పాటు రాజౌరీ జిల్లాలోని సుందర్‌బనీ, నౌషెరా, అఖ్నూర్ సెక్టార్లలో పాక్ సైన్యం కాల్పులు జరిపినట్లు సైనిక వర్గాలు తెలిపాయి. అయితే భారత సైన్యాన్ని లక్ష్యంగా చేసుకొని పాకిస్థాన్ కాల్పులకు పాల్పడినట్లుగా పేర్కొన్నాయి. అటూ బారాముల్లా, కుప్వారా జిల్లాల్లోనూ కవ్వింపు చర్యలకు దిగినట్లుగా తెలుస్తోంది. శత్రువుల దాడికి మన బలగాలు సమర్థమంతంగా తిప్పికొట్టాయని సైనిక వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ 24 అర్ధరాత్రి నుంచి వరుసగా ప్రతిరోజూ పాక్ సైన్యం భారత దళాలపై ఎల్ఓసీ వెంబడి కాల్పులు జరుపుతున్నాయి. దీటుగా భారత్ ఆర్మీ బదులిస్తోంది. బుధ వారం అర్ధరాత్రి అనేక రౌండ్ల కాల్పులు జరిగినట్లు శబ్దాలు వినిపించాయని పరగ్వాల్ స్థానికులు చెబుతున్నారు. దాదాపు 1012 రౌండ్ల కాల్పులు జరిగా యని, అందుకు భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుందని పరగ్వాల్ నివాసి అంకుర్ సింగ్ తెలిపారు. అయితే దాదాపు 78 సంవత్సరాల తర్వాత ఈ రకమైన కాల్పుల విరమణ ఉల్లంఘన జరగడం చూశామని తెలిపారు.

## మాదేశంపై సైనిక చర్యకు భారత్ కుట్రలు

### పాక్ మంత్రి అతవుల్లా తరార్

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 30:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాక్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఇప్పటికే సింధూ జలాలను నిలిపివేసిన మోడీ సర్కారు ఏ క్షణమైనా ఉగ్రమూ కలకు సహకరించిన వారికి బుద్ధిచెప్పాలని భావిస్తోంది. మరోవైపు ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ప్రధాని నరేంద్రమోడీ ప్రకటిం చారు. ఈ నేపథ్యంలోనే పాకిస్థాన్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. రానున్న 24 గంటల్లో తమ దేశంపై భారత్ సైనిక చర్య చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తోందని పాకిస్థాన్ సమాచార మంత్రి అతవుల్లా తరార్ పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ సైనిక చర్య తీసుకునేందుకు భారత్ ప్రణాళికలు రచిస్తోంది. అందుకు కచ్చితమైన నిఘా సమాచారం మా దగ్గరఉంది. రానున్న 24నుంచి 36 గంటల్లో సైనిక చర్యలు తీసుకుంటుంది. మేంకుడా ఉగ్రవాద



బాధితు లమే. బాధ్యతయుతమై దేశంగా పహల్గాం దాడికి సంబంధించి వాస్తవాలను తెలుసుకునేందుకు తటస్థ, పారదర్శక, స్వతంత్ర దర్యాప్తునకు సహకరిస్తామని ఇప్ప టికే చెప్పాం. అయినా సరే మా దేశంపై భారత్ సైనిక చర్యకు సిద్ధమవుతోంది. ఒకవేళ దాడికి పాల్పడితే ప్రతి చర్య తీవ్రంగా ఉంటుంది. దానికి భారత్ పూర్తి బాధ్యత వహిస్తుంది అని తరార్ వ్యాఖ్యలు చేశారు.

పహల్గామ్ ఉగ్రదాడి త్వరాత భారత్‌పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తీవ్రతరంచేయవద్దని అమెరికా పిలుపు నిచ్చింది. కశ్మీర్ పరిస్థితులపై మాట్లాడేందుకు అమెరికా, భారత్‌పాక్ రెండు దేశాలను సంప్రదిస్తున్నట్లు అమెరికా విదేశాంగ ప్రతినిధి టామీ బ్రూస్ తెలిపారు. వచ్చే రెండు రోజుల్లో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత్, పాకిస్థాన్‌కు సంబంధించిన విదేశాంగ మంత్రులతో మాట్లాడతారని తెలి పారు. ప్రస్తుతం పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నామని అన్నారు.

## కోల్‌కతా హోటల్‌లో భారీ అగ్నిప్రమాదం

### 14 మంది మృతి, పలువురికి గాయాలు

**కోల్‌కతా, ఏప్రిల్ 30:** బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఓ హోటల్‌లో మంగళవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 14మంది మృతి చెందినట్లు ఓ సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. మరికొంత మందిని రెస్క్యూ బృందాలు రక్షించినట్లు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, ఫల్పట్టి మచ్చువ అనే ప్రాంతంలో ఉన్న రితురాజ్ హోటల్‌లో మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవిం చింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే 10 అగ్నిమాపక యంత్రాలు ఘటనాస్థలికి చేరి 8 గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. అనేక మంది రక్షించారు. ఈ ఘటనలో దాదాపు 14మరణిం చగా, 13మంది గాయపడ్డారు. మృతుల్లో హోటల్ సిబ్బంది, మహిళ, ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు సమా చారం. సహాయక చర్యలు ఇంకా కొనసాగు తున్నాయని కోల్‌కతా పోలీసు కమిషనర్ మనోజ్ కుమార్ వర్మ తెలిపారు.


## భారత్‌లో ఐస్‌క్రీమ్‌లు అమ్ముకుంటున్న పాక్‌మాజీ ఎంపి

**ఫతేబాద్(హర్యానా), ఏప్రిల్ 30:** పాకిస్థాన్ మాజీ ఎంపీ ప్రస్తుతం భారత్‌లో ఐస్‌క్రీములు అమ్ముకుంటున్నారు. పాక్ మాజీప్రధాని బెనజీర్ భుట్టో ప్రభుత్వ హయాంలో ఎంపీగా ఉన్న దివాయా రామ్, హరియాణాలోని ఫతేబాద్‌లో ఐస్‌క్రీమ్ వ్యాపారం చేసుకుంటున్నారు. 25ఏళ్ల క్రితం భారత్‌కు వచ్చిన ఆయన ఇక్కడే స్థిరపడిపోయారు. తాజాగా భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో వీసాలు రద్దు చేయగా ఈయన వ్యవహారం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. పాకిస్థాన్‌కు చెందిన దివాయా రామ్ 1989లో మైనార్టీల రిజర్వ్ స్థానంలో ఎంపీగా ఎన్నికయ్యారు. అయితే, పార్లమెంట్ సభ్యులుగా ఉన్నా ఆయన కుటుంబంపై దాడులు మాత్రం ఆగలేదు. ఒకసారి దివాయా రామ్ కూతురిని కిడ్నాప్ చేసినా, ఆయన ఏం చేయలేకపోయారు. దీంతో ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, ఎంపీ పదవికి రాజీనామా చేసి కుటుంబంతో సహా భారత్‌కు వచ్చేశారు. భార్య రాజో రాణి, 8మంది కుమారులు, ఇద్దరు కూతుళ్ల సహా 13 మంది వచ్చారు. ఆ తర్వాత ఒక కుమార్తె జన్మించగా, ప్రస్తుతం వీరి కుటుంబ సభ్యుల సంఖ్య 30కి చేరింది. తొలుత నెల రోజుల టూరిస్ట్ వీసాతోవచ్చిన ఆయన, తర్వాత ప్రతి ఏడాది రెన్యూవల్ చేసుకుంటూ వస్తున్నారు. అనంతరం ఐదేళ్లకు ఆయన వీసాను 2018 వరకు పొడిగిం చారు. 2018 వరకు వీసాతో ఉన్న దివాయా రామ్ కుటుంబం శరణార్థిగా భారత్‌లోనే ఉంటున్నారు. అనంతరం 2018లో వీసా గడువు పెంపునకు దరఖాస్తు చేసుకున్నారు. ఆ తర్వాత తన వీసాగడుపు పెంచడానికి స్థానిక నేతలతో పాటు అందరిచూట్టూ తిరిగారు. భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకుని ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం వీరి దరఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. బిజెపి నేతలనుకలిసి రామ్ ఈ నేపథ్యం లోనే పౌరసత్వం కోసం దివాయా రామ్ బీజేపీ అధ్యక్షుడు మోహన్‌లాల్ బరోలిని కలిశారు. తన కుటుంబం పాకిస్థాన్ తిరిగి వెళ్లేందుకు సిద్ధంగా లేదని పౌరసత్వం ఇప్పించేందుకు సాయం చేయాలని కోరారు. అక్కడికి వెళ్తే తన కుటుంబాన్ని అక్కడి ముస్లింలు వేధిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వాణిజ్య ఒప్పందం దిశగా భారత్ యుఎస్ చర్చలు

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** యూఎస్, భారత్ మధ్య వాణిజ్య సుంకాలపై చర్చలు చాలా బాగా జరుగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. త్వరలో భారత్‌తో వాణిజ్య ఒప్పందం జరిగే అవకాశం ఉందన్నారు. వైట్‌హౌస్ వద్ద విలేకరులతో సమావేశంలో సుంకాలు, భారత్ అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం గురించి ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు భారత్‌తో సుంకాల చర్చలు బాగా జరుగుతున్నాయి. ఇండియాతో వాణిజ్య ఒప్పందం ఉంటుందని భావిస్తున్నాను. భారత ప్రధాని నరేంద్ర మోడీ మూడు వారాల క్రితం అమెరికాకు వచ్చారు. ఆ సమయంలో సుంకాలపై ఒక ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఏమి జరుగుతుందో చూద్దాం అని ట్రంప్ వ్యాఖ్యానించారు. మరోవైపు, భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందంపై అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ స్పందించారు. ఇరుదేశాల మధ్య టారిఫ్ చర్చల్లో పురోగతి కనిపిస్తోందని తెలిపారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి కుదుర్చుకోవడానికి అమెరికా చాలా దగ్గరగా ఉందన్నారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత పర్యటనలో ప్రధాని మోడీతో వాణిజ్య చర్చలు జరిగాయని పేర్కొన్నారు. దీనిపై త్వరలో ఢిల్లీ ఒక ప్రకటన చేసే అవకాశం ఉందన్నారు. ఇతర దేశాలతో పోలిస్తే ఇండియా వంటి సానుకూలమైన దేశాలతో చర్చలు జరపడం సులభమని కొనియాడారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటన తర్వాత అమెరికా ఇండియా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం జరిగిన చర్చల్లో గణనీయమైన పురోగతి లభించిందని వాన్స్ కార్యాలయం ప్రకటించింది. చర్చల కోసం నిబంధనలను ఖరారు చేస్తున్నట్లు ప్రకటించింది. ఉమ్మడి ఆర్థిక ప్రాధాన్యతల గురించి మరిన్ని చర్చలకు రోడ్ మ్యాప్‌ను కూడా నిర్దేశించింది. పరస్పర ప్రయోజనకరమైన రీతిలో ద్వైపాక్షిక వాణిజ్యంపై చర్చలు జరుగుతాయని వెల్లడించింది. ఏప్రిల్ ప్రారంభంలో ట్రంప్ పలు దేశాలపై టారిఫ్‌ల మోత మోగించారు. అయితే 90 రోజుల పాటు ఈ సుంకాల అమలుకు అమెరికా బ్రేక్ ఇచ్చింది. ట్రంప్ విధించిన సుంకాలపై చాలా దేశాలు ప్రతీకార చర్యలకు దిగాయి. అయితే, భారత్ మాత్రం ఆచితూచి వ్యవహరించింది. ప్రతీకార సుంకాలకు బదులుగా అగ్రరాజ్యంతో ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టి పెట్టింది. ఇటీవల ప్రధాని మోడీ అమెరికా పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి అడుగులు పడ్డాయి.

## పాక్‌లో 50 డిగ్రీలకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 30:** పొరుగు దేశం పాకిస్థాన్‌లో ఎండలు మండిపోతున్నాయి. ఈ వారం ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో 50 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకో వచ్చని, ఇది ఏప్రిల్ నెలకు సంబంధించి ప్రపంచ రికార్డును బద్దలు కొట్టవచ్చని అంచనాలు వెలువడు తున్నాయి. పాకి స్థాన్ వాతావరణ శాఖ ఇప్పటికే ఏప్రిల్ 26 నుంచి 30 వరకు దేశంలో తీవ్ర వడ గాల్పుల పరిస్థితులు నెలకొంటా యని హెచ్చరికలు జారీ చేసింది. గత వారాంతంలోనే పాకిస్థాన్‌లోని మధ్య, దక్షిణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 48 డిగ్రీల సెల్సియస్‌ను తాకాయి. బుధ, గురువారాల్లో ఇది 49 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగే అవకాశం ఉందని ప్రముఖ ఇసిఎండబ్ల్యూఎఫ్ వాతావరణ నమూనా అంచనా వేస్తోంది. అయితే, గత వారాంతపు ఉష్ణోగ్ర తలను ఇదే మోడల్ సుమారు 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా అంచనా వేసిందని, అందువల్ల వాస్తవ గరిష్ట ఉష్ణోగ్రత 50 డిగ్రీల మార్కును దాటే అవకాశం ఉందని అంతర్జాతీయ ఆంగ్లపత్రిక ప్రత్యేక కథనం ప్రచురించింది. ప్రజలు అత్యవసర మైతేతప్ప బయ టకు రావొద్దని, తగిన జాగ్రత్తలు తీసుకో వాలని పాకిస్థాన్ వాతావరణశాఖ పిఎండి సూచించింది. ఈ తీవ్రమైన వేడి ప్రభావం కేవలం పాకిస్థాన్‌కే పరిమితం కాలేదని తెలుస్తోంది. ఈ వారం పాకిస్థాన్‌తో పాటు భారత్, ఇరాన్, కువైట్, సౌదీఅరేబియా, ఇరాక్, ఖతార్, సుడాన్, యూఏఈ, ఒమన్, దక్షిణసుడాన్, బహ్రె యిన్, మాలి, సెనెగల్, చాద్, ఇథియోపియా, నైగర్, ఎరిత్రియా, నైజీరియా, బుర్కినా ఫాసో సహా మొత్తం 21 దేశాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల సెల్సియస్ అంటే 110డిగ్రీల ఫారెన్‌హీట్ కంటే ఎక్కు వగా నమోదయ్యే అవకాశంఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.


BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(12-05-25) అదిలాబాద్ - ద్వారకా నగర్; PEK4SGL11123649, 1219158. ఆర్మూర్ - అంబేడ్కర్ చౌరస్తా; PB56SGL11009082, 1060142, 1120701. బాన్సువాడ - బస్ స్టాండ్; PCV9SGL10934151, 1147957, 1252756. భద్రాచలం - ఆర్‌టిసి బస్ స్టాండ్; PEK5SGL10941461, 0941940, 1021731, 1033770, 1130762, 1205332, 1255663, 1278631. భోంగిర్ - హైదరాబాద్ రోడ్; PCW1SGL11148023, 1247127, 1271671. భూపాల్‌పల్లి - మెయిన్ రోడ్; PCW2SGL10681988, 0974530, 1137570, 1235693, 1255643, 1322690, 1346697. గద్వాల్ - రాజీవ్ మార్గ్; PCW4SGL10988664, 1037221, 1100146, 1089633, 1152517, 1291611, 1306779. (13-05-25): గజ్వేల్ - పిడ్చేడ్; PEJ6SGL11270112. గోదావరిఖని - కల్యాణ్ నగర్; PEK6SGL10964093, 1370137. హాలియా - దేవరకొండ మెయిన్ రోడ్; PGC7SGL11182486, 1324932, 1339842. హుస్నాబాద్ - అక్కన్నపేట చౌరస్తా; PCW5SGL10935909, 1071601, 1180619, 1197616, 1293702. హుజూరాబాద్ - వరంగల్ రోడ్; PJH1SGL10941286, 1099097, 1207101. ఇబ్రహింపట్నం - బిజిఎల్; P19WSGL11306785. (14-05-25); జనగాం - బాలాజీ నగర్; PCW7SGL11310006. కాగజ్‌నగర్ - పటేల్ రోడ్; PGM7SGL10987248, 1077330, 1186213, 1227564, 1246156. కామారెడ్డి - నిజాంసాగర్ రోడ్; P86QSGL10934736, 0955037, 1009069, 1043531, 1063754, 1057507, 1070658, 1108572, 1092911, 1135697, 1167638, 1168491, 1163726, 1181205, 1186272, 1276488, 1312216, 1302502, 1340464, 1338911, 1365092, 1358413. కరీంనగర్ - సివిఆర్ఎస్ రోడ్; PCW8SGL11294092, 1312235, 1331835. ఖమ్మం - గాంధీ చౌక్; PB54SGL10811953, 0937632, 0958080, 0977657, 0993258, 1205482. ఖమ్మం - జమ్మిబండ రోడ్; PGG1SGL10957650, 0988714, 1002694, 1061571, 1077372, 1197462, 1296752, 1284697, 1305930, 1341533, 1361898. (15-05-25): కొండ - మల్లేపల్లి సాగర్ రోడ్; PJV4SGL11340065. కోరుట్ల - బీజీఎల్; PV44SGL11037238, 1361629. కొత్తగూడెం - మధురా బస్తీ; PEJ5SGL10935936, 1009334, 1020868. మంచెరియాల్ - హైదరాబాద్ రోడ్; PCW9SGL10954711, 1314769, 1332657, 1367520. మనుగూరు - అశోక్ నగర్; PCX1SGL10952401, 1009728, 1120155, 1186206. మెదక్ - టివిఎల్ బ్రాంహ్మణ్ వీధి; PCX2SGL10988635, 1042589, 1058474, 1271568. (16-05-25) మిర్యాలగూడ - బిజిఎల్; P7B7SGL11038573, 1137065, 1181805, 1256670, 1268167, 1321533. ములుగు - గాంధీ చౌక్; PJV5SGL10960585, 0959052, 1276209, 1311855, 1330566. నాగర్‌కర్నూల్ - బిజిఎల్; P21DSGL11008508, 1167541. నల్గొండ - బిజిఎల్; P558SGL11201401, 1274310. నారాయణ్‌పేట్ - నర్సిరెడ్డి చౌరాస్తా; PJH5SGL11342458. నర్సంపేట్ - జై శ్రీ థియేటర్; PCX3SGL11034469, 1086886, 1124570, 1151414. (17-05-25) నిర్మల్ - గంగా కాంప్లెక్స్; PCX4SGL10987760, 1009599, 1035285, 1035475, 1203548, 1231466, 1273447, 1312298, 1327363. నిజామాబాద్ - కపిలా హోటల్ రోడ్; PB94SGL10934616, 0962516, 0974066, 0992581, 0987244, 1164049. నిజామాబాద్ - వినాయక నగర్; PCX5SGL11235229, 1267826. పర్కల్ - బస్ స్టాండ్; PJG8SGL11054189, 1182375, 1365886. పటాన్‌చెరు - బిజిఎల్; PY29SGL11019494, 1258174. పెద్దపల్లె - సుభాష్ నగర్; PEO3SGL10939385, 0970723, 1078019, 1110503, 1131852, 1145503, 1360378. (19-05-25): సదాశివపేట్ - రాచయ్య నగర్; PCX6SGL11366839. సహాద్‌నగర్ - వెంకటేశ్వర కాలనీ; PCX7SGL11291497. సంగారెడ్డి - బిజిఎల్; P4D3SGL11164383, 1168869, 1166848, 1205080, 1248280, 1303030, 1365490. సంగారెడ్డి - పాత బస్ స్టాండ్; PJG6SGL11172019. సత్తుపల్లి - సూపర్ మార్కెట్; PCX8SGL10938923, 1024770, 1068802, 1078508, 1120131, 1362575. శంశాబాద్ - బిజిఎల్; PY30SGL10971117, 1313537, 1328411. (20-05-25) సిద్దిపేట్ - మెదక్ రోడ్; PGM8SGL10959372, 0988448, 1059658, 1255196. సిరిసిల్ల - మెయిన్ రోడ్; PB66SGL10991543, 1077407, 1087423, 1131574, 1179332, 1206721, 1344775. సూర్యపేట్ - గాంధీ విగ్రహం; PJG4SGL10986406, 1035738, 1078625, 1129168, 1135790, 1258537, 1288191. తాండూర్ - ఇందిరా చౌక్; PDA6SGL11256601. తొర్రూర్ - వరంగల్ రోడ్; PJH3SGL11076780, 1126848. వనపర్తి - రాజీవ్ చౌక్; PCX9SGL11005652, 1135081, 1183786. (21-05-25) వరంగల్ - కెయు క్రాస్ రోడ్; PGP7SGL11117145, 1129845, 1151320, 1275701. వరంగల్ - సుబేదారి; PB55SGL10780286, 0935786, 0975466, 0991364, 1056675. యెల్లందు - బుగ్గవాగు; PGC4SGL11208680. జాహిరాబాద్ - ఆర్‌టిసి బస్ స్టాండ్; PER4SGL11191432, 1294272.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

గిగ్, ప్లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు త్వరలో తీసుకొస్తాం

# మే డే సందర్భంగా కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్30:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తుందని, కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని అన్నారు. శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడుతుందని అన్నారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. మే డే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం రూ.5 లక్షల ప్రమాద బీమా అమలు చేసిందన్నారు. తెలంగాణ గిగ్, ప్లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు-2025 త్వరలో తీసుకవస్తామన్నారు. ఉత్పత్తి, సేవారంగాలను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం, ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలను అందుకుంటూ విజయవంతంగా అమలవుతుందని చెప్పారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని సీఎం పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను భర్తీ చేశామన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికే తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికులకు, దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేలు చొప్పున బోనస్ ఇవ్వడంతో పాటు, పలు బ్యాంకుల సహకారంతో కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. గల్ఫ్ దేశాల్లో పని చేసే తెలంగాణ కార్మికుల సంక్షేమానికి ప్రవాసీ ప్రజా వాణి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణ కార్మికులు ఆయా దేశాల్లో ఏ కారణంతో మరణించినా వారి కుటుంబ సభ్యులకు రూ.5లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. చేనేత కార్మిక కుటుంబాలను ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు రుణమాఫీ అమలు చేశామన్నారు.

# రైతుకు భరోసా..భూభారతి చట్టం

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సంక్షేమం: రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



బుధవారం భూభారతి అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హాజరైన ప్రజలు

చిన్న చింతకుంట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : రైతన్నకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి 2025 చట్టంతో రైతులకు భరోసాగా నిలుస్తుందని రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు బుధవారం మండలంలోని శ్రీ కురుమూర్తి దేవస్థానం వద్ద చిన్న చింతకుంట కౌకుంట్ల మండలాలకు సంబంధించిన రైతులకు భూభారతి అవగాహన సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల అభిప్రాయం లేకుండానే నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులతో తీసుకొచ్చిన ధరణి చట్టంతో రైతులు ఎన్నో అవస్థలు పడ్డారని ఆయన దుయ్యబట్టారు ఈ భూభారతి చట్టాన్ని తీసుకురావడానికి దేశంలోని 18 రాష్ట్రాలలో అధికారుల బృందం పర్యటించి అక్కడి వ్యవసాయ చట్టాలను అధ్యయనం చేసి భూభారతి చట్టాన్ని రూపొందించామని ఆయన తెలిపారు ధరణిలో భూ సమస్యల పరిష్కారానికి గాను అధికారుల చుట్టూ తిరగలేక రైతన్నలు ఎన్నో అవస్థలు పడ్డారని అలాంటి అవస్థలను పడకుండా రైతులకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే అక్కడనే పరిష్కారం లభిస్తుందని ఇది రైతులకు ఎంతో ఊరటనిస్తుందని ఆయన తెలిపారు. ఈ భూభారతి చట్టంలో 18 అంశాలను పొందుపరిచామని ఈ అంశాలతో భూ సమస్యలను పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. ఈనెల 14న భూభాగ చట్టాన్ని నాలుగు జిల్లాలలో అవగాహన సదస్సుల పేరిట రైతులకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఇకపై నేరుగా రెవిన్యూ అధికారులే గ్రామాలలోకి వెళ్లి గ్రామ ప్రజలకు రైతులకు ఈ చట్టం పై అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ సర్వేయర్లు 300 పైగా ఉన్నారని వీటిని 1000 కి పెంచుతామని మంత్రి తెలిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి 2025 చట్టం చారిత్రాత్మకమని ఈ చట్టం ద్వారా రైతన్న భూమికి భద్రత నిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో దేవరకద్ర కొత్తకోట మండలాలలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని అదేవిధంగా నూతనంగా ఏర్పడిన కౌకుంట్ల మండలంలో రెవిన్యూ కార్యాలయము ఏర్పాటు చేయాలని ఇందిరమ్మ ఇండ్ల సంఖ్యను పెంచాలని మంత్రికి విన్నవించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతితో రైతుల కష్టాలు తొలుగుతాయని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తెలిపారు. అంతకుముందు హెలిప్యాడ్ వద్ద మంత్రికి ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ఘన స్వాగతం పలికి సభ వద్దకు తీసుకువచ్చారు. అక్కడ జ్యోతి ప్రజ్వలనతో సదస్సు ప్రారంభమైంది. ఈ సభలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, స్థానిక సంస్థల డిప్యూటీ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆర్డిఓ నవీన్ కుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కతలప్ప, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, సిసి కుంట కౌకుంట్ల మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, తహసిల్దార్ ఎల్లన్న ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి అభివృద్ధికి తోడ్పాటునివ్వండి

## సిఎస్ రామకృష్ణారావుకు సింగరేణి సీఎండీ బలరామ్ విజ్ఞప్తి



**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ, సహకారాలు అందివ్వాలని రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ఆ సంస్థ సిఎండి ఎన్ బలరామ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణారావును బుధవారం సాయంత్రం బలరామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి తరపున ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రామకృష్ణారావు ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉంటూ సింగరేణి సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఒకరిగా వ్యవహరించిన సమ యంలో సంస్థ అభివృద్ధికి ఎంతగానో సహకరించారని ఈ సందర్భంగా బలరామ్ తెలిపారు. అదే విధంగా ఇప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందిం చవలసిందిగా విజ్ఞప్తి చేశారు.


బుధవారం సికింద్రాబాద్ ఆర్టీఓ కార్యాలయంలో సారథి పోర్టల్‌ను ప్రారంభిస్తున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, రవాణా శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ వికాస్ రాజ్

# రవాణా భద్రతకు సారథి పోర్టల్: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (కంటోన్మెంట్),ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా భద్రతను ఆధునీక రించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం సాయం త్రం సికింద్రాబాద్ తిరుమలగిరిలోని ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సారథి పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొన్నం మాట్లాడుతూ కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ నిర్దేశకత్వంలో ఏర్పాటు చేసిన నేషనల్ ఇన్‌ఫర్ మేటిక్ సెంటర్ ద్వారా అభివృద్ధి చేసిన డిజిటల్ సేవలు అయినా సారథి పోర్టల్‌తో ఎన్నో ప్రయో జనాలు ఉన్నాయన్నారు. రవాణా శాఖలో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సాంకేతిక పరమైన మార్పులతో రోడ్డు ప్రమా దాల్లో మృత్యువాత పడకుండా, అంగవైకల్యం జరుగకుండా చూసుకోవాలన్నారు. రవాణా, రోడ్డు భద్రతలపట్ల డ్రైవర్లకు అవగాహన కల్పించాల న్నారు. కాలుష్యాన్ని నివారించేందుకు తెలంగా ణలో ఇవీ పాలసీ తెచ్చామన్నారు. రవాణా శాఖ నియమ నిబంధనలు పాటించాల న్నారు. లైసెన్ రెనువల్ స్ లో, వాహనాల రిజిస్ట్రేషన్‌లో బ్రోకర్లకు తావులేకుండా చేయాలన్నారు. బీసీ కులగణన 42 శాతం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమాల్ యాదవ్, రవాణా శాఖ ప్రిని స పాల్ సెక్రటరీ వికాస్ రాజ్, కమీషనర్ సురేంద్రమోహన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ ఆర్‌డిఓ ఎర్రి స్వామి, కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, బోర్డు మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్, బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ ఆర్. ఆనంద్ బాబులతో పాటు రవాణా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్ని వీరులకు డ్రైవింగ్ లైసెన్ స లు, హెల్మెట్లను అందజేశారు.


అధికారుల ఎదుట పురుగులమందుతో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళ

# అవగాహన సదస్సులో మహిళ ఆత్మహత్యాయత్నం

**చింతలపాలెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** చింతలపాలెం మండలంలో భూభారతి అవగాహన సదస్సు జరుగుతుండగా దొంగల నాగరాజు పెట్రోల్ బాటిల్ తో తల్లి వీరమ్మ పురుగుల మందు డబ్బాతో ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించారు. భూ సమస్యల పై సమావేశం జరుగుతుండగా తమ భూసమస్యను పరిష్క రించాలని ఎన్నో ఏళ్లుగా రెవిన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అదికారులు పట్టించుకో వడంలేదని ఆరోపించారు. దీంతో పోలీసులు, రైతులు అడ్డుపడి తల్లి కొడుకులకు నచ్చచె ప్పారు. తమ భూమి విషయంలో ఎన్ని సార్లు అధికారుల వద్దకు తిరుగుతున్న భూ సమస్య పరిష్కారం కావడం లేదని అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ స్పందించి, భూ భారతి చట్టం ద్వారా తప్పకుండా న్యాయం జరుగుతుందని, తమ భూసమస్యలో పూర్తిస్థాయి విచారణ జరిపి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## ఇది బిసిల పోరాట విజయం : జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** దేశవ్యా ప్తంగా కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఇది బీసీల పోరాట విజయమని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఒక్రపకటనలో తెలిపారు. ఆలస్యంగానైనా కులగనణన పై చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కులగణన చేపట్టాలని, జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని దశాబ్దాలుగా బీసీలు ఉద్యమిస్తున్నారని, ముఖ్యంగా ఏప్రిల్ రెండవ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల పోరుగర్జన పేరుతో మహా ధర్నా చేపట్టడం జరిగిందని, దేశవ్యాప్తంగా వేలాది మంది పాల్గొన్న ఈ ధర్నకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడం జరిగిం దని, దీనితో కులగనణ డిమాండ్ దేశవ్యాప్తంగా చర్చ జరగడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచినట్లుగా తాము భావిస్తున్నామని జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇదే కాకుండా దేశవ్యాప్తంగా బీహార్, తెలంగాణ రాష్ట్రాలు ఇప్పటికే కులగణన చేపట్టాయని దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా అనివార్యంగా కులగనణ చేపట్టాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం దేశవ్యాప్తంగా కులగణన డిమాండ్‌ను జాతీయస్థాయిలో ఒకఎజెండాగా తీసుకొచ్చారనిఈసందర్భంగా రాహుల్ కూడా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జాజుల పేర్కొన్నారు.

# తెలంగాణ 10వ తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య విజయభేరి




**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** 2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యధిక మార్కులు 594 సాధించి విజయకేతనం ఎగురవేశామని శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. 593 ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు ముగ్గురు, 580 ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు 374 మంది, 550 ఆపైన మార్కులు సాధించిన వారు 3969 మంది విద్యార్థులు ఉన్నారని ఆమె తెలిపారు. ఇంగ్లీషులో 10866 మంది విద్యార్థులు ఏ గ్రేడ్లు, సోషల్లో 10320 మంది ఏన్రగేడ్, సెకండ్ లాంగ్వేజ్‌లో 10158 మంది విద్యార్థులు ఏ గ్రేడ్లు, సైన్స్‌లో 9983 మంది ఏ గ్రేడ్, మ్యాథ్స్‌లో 9898 మంది విద్యార్థులు ఏ గ్రేడ్లు, ఫస్ట్ లాంగ్వేజ్‌లో 9786మంది ఏ గ్రేడ్ సాధించారని తెలిపారు. అదేవిధంగా మొత్తం 11482 మంది విద్యార్థులకుగాను శ్రీ చైతన్య స్కూల్ సగటు మార్కు 600కుగాను 531, ఓవరాల్ పాస్ పర్సంటేజ్ 99.3 శాతం. అత్యధిక బ్రాంచ్‌లు నూటికి నూరుశాతం ఫలితాలు సాధించాయని తెలిపారు. ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 1వ ర్యాంకు, 100 లోపు ర్యాంకులు 19 మంది, 1000 లోపు ర్యాంకులు 123 మంది శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు సాధించారని తెలిపారు.

శ్రీచైతన్య సాధించిన ఇంతటి ఘనవిజయాలకు దరిదాపుల్లో దేశంలోగాని, రాష్ట్రంలోగాని మరే ఇతర విద్యా సంస్థ లేదని శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలియజేశారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియెంటెడ్ టీచింగ్ మెథడాలజీ, సిఓఐపియల్, సిఐపియల్, యమ్‌పియల్, ఐకాన్, సిబ్యాచ్, యస్‌బ్యాచ్, టెక్నో వంటి పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్, మైక్రో లెవల్ టీచింగ్ సిస్టమ్,అంకిత భావంతో పనిచేసే అధ్యాపకులు వలన మాత్రమే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నా యని శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. ఇంతటి అనితర సాధ్యమైన విజ యానికి కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ నాగేంద్ర అభినందనలు తెలియజేశారు.

## కేంద్ర నిర్ణయం చారిత్రాత్మకం: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయం అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య ఒక్రపకటన తెలిపారు. బీసీ సంఘాల, బీసీ ప్రజల మనోభావాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గుర్తించి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం పట్ల వ్యక్తం చేస్తున్నామన్నారు. కుల గణన తర్వాత బీసీలకు చట్టసభలలో 50రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలు కూడా తీసుకుంటారని కృష్ణయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీల ఆశలకు ఆశయాలకు అలాగే డిమాండ్లకు అనుగుణంగా ప్రధానమంత్రి నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే జనగణనలో కులగణన చేయాలని గతంలో సుప్రీం కోర్టులో జాతీయ బి.సి సంక్షేమ సంఘం వేసిన కేసును ఉపసంహరించుకోవాలని నిర్ణయించామనికృష్ణయ్య తెలిపారు.

# కులగణన పేరుతో కాంగ్రెస్, మిత్రపక్షాలు స్వార్థపూరిత రాజకీయాలు

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** కుల గణన పేరుతో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు స్వార్థపూరిత రాజకీయాలకు తెరలేపాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఈ మేరకు కేంద్ర మంత్రి మాట్లాడుతూ కులగణను రాజకీయ అస్త్రంగా వాడుకుని ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు ప్రయత్నించాయన్నారు. జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేయడంతో పాటు ప్రధానమంత్రి నరేంద్రమోడీ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నానని అన్నారు. ప్రజాప్రయోజనాలను కాపాడే విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందన్నారు. గతంలో మోడీ సర్కారు అగ్రవర్ణ పేదలకోసం 10 ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు తీసుకుని వచ్చిందన్నారు. 1881 నుంచి 1931 కులగణన జరిగేది, కానీ స్వాతంత్ర్యానంతరం కులగణన జరగకూడదని కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీని ప్రకారం 1951 నుంచి నేటివరకు ఏనాడూ కులగణన జరగలేదన్నారు. 1951లో జరిగిన కులగణనలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన గణాంకాలను మాత్రమే లెక్కించారని అన్నారు. ఇది ఇవాళ కేంద్రప్రభుత్వం సడన్‌గా తీసుకున్న నిర్ణయం కాదు. 18 సెప్టెంబర్ 2024. కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ కులగణనపై సరైన సమయంలో అందరికీ తెలియజేస్తామని చెప్పారు. తదనుగుణంగానే ఇవాళ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం వెల్లడించిందన్నారు.

# నీట్ అడ్మిట్ కార్డులు విడుదల చేసిన ఎన్‌టిఏ

## 4న మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్ష

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో ఎంబిబిఎస్‌తోపాటు బిడిఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2025 యూజీ పరీక్షకి సంబంధించిన అడ్మిట్ కార్డులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) బుధవారం విడుదల చేసింది. ఈ నెల 4న దేశ వ్యాప్తంగా నీట్-2025 పరీక్ష జరగనున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా విద్యార్థులకి సంబంధించిన అడ్మిట్ కార్డులను ఎన్‌టిఏ విడుదల చేసింది. దీంతో విద్యార్థులు తమకు ఎక్కడ పరీక్షా కేంద్రం వచ్చిందో తెలుసుకొని అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించింది. మే 4న నీట్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. అడ్మిట్ కార్డు కోసం .. విద్యార్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్ వర్డ్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# టెన్త్ ఫలితాల్లో గురుకులాల హవా

## 97.79 శాతంతో బిసి గురుకులాలు

## 97.71 శాతం ఉత్తీర్ణత సాధించిన ఎస్సీ గురుకులాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** బుధవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోని గురుకులాలు ఉత్తీర్ణత సత్తా చాటాయి. 97.79 శాతంతో రెండో స్థానంలో బిసి గురుకులాల విద్యార్థులు సాధించారు. 17431 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వారిలో 17046మంది ఉత్తీర్ణత సాధించారు. 243 గురుకులాల్లో వందశాతం ఉత్తీర్ణతను 143 పాఠశాలలు సాధించాయి. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బిసి సంక్షేమ శాఖ కార్య దర్శి శ్రీధర్, ఎంజేపీ కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు. **97.71 శాతం ఉత్తీర్ణత సాధించిన ఎస్సీ గురుకులాలు:** 10వ తరగతి ఫలితాల్లో ఎస్సీ గురుకులాలు 97 .71 శాతం ఉత్తీర్ణత సాధిం చాయి. గురుకులాల్లోని 113 విద్యాలయాల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినట్టు గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ విఎస్ అలగు వర్షిణి తెలిపారు. ఈ ఏడాది మార్చిలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్) లో చదువుతున్న విద్యార్థులు 10 వ తరగతి ఫలితాల్లో మెరుగైన ఫలితాలను సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 235 పాఠశాలలో 2024-25 విద్యాసం వత్సరానికి గాను మొత్తం 17,712 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 17,307 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తీర్ణత శాతం 92.78శాతం కాగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలసంస్థలో నమోదైన ఉత్తీర్ణత శాతం 97.71శాతం. 113 గురుకులాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. 99 శాతం 95 శాతం వరకు 88, 95 శాతానికి దిగువగా ఫలితాలను సాధించిన గురుకులాలు 34.

# ప్రతిధ్వనించిన నారాయణ స్కూల్స్ విజయశంఖారావం

## 594/600 మార్కులతో స్టేట్ టాప్ మార్కుతో మరోసారి సత్తాచాటిన నారాయణ. అన్ని సబ్జెక్టుల్లో ఏ గ్రేడ్స్ సాధించిన విద్యార్థులు 36876



**హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** తెలంగాణ ఎస్.ఎస్.సి 2025 ఫలితాల్లో నారాయణ హవా కొనసాగింది. ఎప్పటిలాగే నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో పైచేయి సాధించారు. స్టేట్లోనే అత్యధిక మార్కులతో నారాయణ విద్యార్థిని శ్రీమారెడ్డి (హెచ్.టి.నెం: 2521108194) 594 మార్కులతో చరిత్ర సృష్టించింది. అదేవిధంగా 593, 583, 592 వంటి టాప్ మార్కులతో పాటు 590 ఆపైన మార్కులు 22 మంది విద్యార్థులు సాధించారని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ డా పి, సింధూర నారాయణ, పి. శరణి నారాయణ మరియు నారాయణ విద్యా సంస్థల కోర్ కమిటీ సభ్యురాలు శ్రీమతి రమా నారాయణ తెలిపారు. మ్యాథ్స్ సబ్జెక్టులో ఎ గ్రేడ్ సాధించిన విద్యార్థులు 5909, సైన్స్ సబ్జెక్టులో ఎ గ్రేడ్ సాధించిన విద్యార్థులు 5702, సోషల్ సబ్జెక్టులో ఎ గ్రేడ్లు సాధించిన విద్యార్థులు 6485, ఇంగ్లీష్ సబ్జెక్టులో ఎ గ్రేడ్ సాధించిన విద్యార్థులు 7124, ఫస్ట్‌లాంగ్వేజ్ ఎ గ్రేమ్లు సాధిం చిన విద్యార్థులు 5789, సెకండ్ లాంగ్వేజ్‌లో ఎ గ్రేడ్ సాధించిన విద్యార్థులు 5867 మొత్తంగా ఏ గ్రేడ్‌లు 36876మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. నారాయణ మొత్తం విద్యార్థుల సగటు మార్కు 517గా ఉందన్నారు. తెలంగాణలో 517 సగటు మార్కు సాధించిన ఏకైక విద్యాసంస్థ నారాయణ మాత్రమే అని పేర్కొన్నారు. తెలంగాణలో 8059 మంది విద్యార్థులలో 99.4 ఉత్తీర్ణతా శాతం సాధించిన ఘనత ఒక్క నారాయణకే దక్కిందన్నారు. 66 బ్రాంచీలలో 100 పాస్ పర్సంటేజ్ సాధించినట్లు తెలిపారు. అదే సమయంలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీపరీక్షలకు సంబంధించిన సిలబస్ ను తమ రోజు వారిసిలబస్‌లో భాగంగా బోధించటం ద్వారా నారాయణ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. నారాయణ సీఓస్పార్క్, ఒలింపియాడ్, ఈటెక్నో,మెడిస్పార్క్ ప్రోగ్రామ్స్ బోధన చేయటం కారణంగానే ఘనవిజయాలను కైవసం చేసుకున్నట్లు తెలిపారు.అదే విధంగా గ్రేడ్ పాయింట్స్ అయినా లేక మార్కుల్లోనైనా పదవ తరగతి ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల్లో ఎల్లప్పుడూ నారాయణే నెం.1 స్థానంలో నిలుస్తుందని నారాయణ స్కూల్స్ డైరెక్టర్ డా పి. సింధూర నారాయణ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, పటిష్టమైన ఆకథమిక్ ప్రోగ్రామ్స్, ప్రధాన సబ్జెక్టులపై స్ట్రాంగ్ ఫౌండేషన్, సబ్జెక్టులోని కాన్సెప్టులను ఇట్టే అర్థం చేసుకునేలా టీచింగ్ మెథడాలజీ నారాయణ విజయానికి అసలైన రహస్యాలని పేర్కొన్నారు. కోర్ కమిటీ సభ్యురాలు రమా నారాయణ మాట్లాడుతూ నేటి పోటీప్రపంచంలో ఎగ్జామ్స్ అన్ని ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నందున నారాయణ సంస్థ కూడా తన విద్యార్థుల కోసం స్కూల్ స్థాయి నుండే ఆన్‌లైన్ ఎగ్జామ్స్‌పై శిక్షణ అందించేందు ఎన్‌బెర్న్ ప్లాట్ఫామ్ ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ ఫ్లాట్ ఫామ్లో ముఖ్యంగా అంశాల వారీగా, అధ్యాయాల వారీగా పాఠ్యాంశాలపై పట్టు కోసం పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే పరీక్షా సమయంలో ఆందోళనకు గురైయ్యే విద్యార్థుల కోసం దిశ ప్రోగ్రామ్ ను ప్రవేశపెట్టిననట్లు తెలిపారు. ఏదేని కారణం చేత విద్యార్థులు ఒత్తిడికి గురి అయ్యి ప్రవర్తనలో విపరీతమైన మార్పులు వచ్చినట్లయితే వారి కోసం ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించటమే దిశ ప్రోగ్రామ్ లక్ష్యమన్నారు. నారాయణ డైరెక్టర్ శరణి నారాయణ మాట్లా డుతూ విద్యార్థుల్లో ప్రతిభ మెరుగు పరిచేందుకు నారాయణ అధ్వాన్స్ గా ఆలోచిస్తుందన్నారు. పక్కా ప్లానింగ్‌తో బోర్డ్ పరీక్షలతో పాటు ఒలింపియాడ్, ఇతర పోటీపరీక్షలకు సన్నద్ధం చేయటం నారాయణ ప్రత్యేకత అని తెలియ జేశారు. డైలీ ప్రాక్టీస్ టెస్టు (డి.పి.టి) పార్ట్ టెస్ట్లు, స్కిల్ టెస్ట్లు మరియు ప్రత్యేకమైన కాలిగ్రఫీ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిస్క్రిప్టివ్ ఎగ్జామ్స్ పై ప్రత్యేక వర్క్ షాప్స్ నిర్వహణతో విద్యార్థుల్లో ఆత్మవి శ్వాసం నింపుతున్నామన్నారు. ఇంతటి అనితరసాధ్యమైన విజయానికి కారణం అయిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందాన్ని నారాయణ విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.పునీత్ ప్రత్యేకంగా అభినందించారు.

# తెలంగాణ చేసింది, దేశం అనుసరిస్తోంది

### కులగణనపై మోడీకి ధన్యవాదములు
### జనాభా లెక్కల్లో కులగణన చేయాలన్న కేంద్ర నిర్ణయంపై రేవంత్‌రెడ్డి హర్షం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్30:** జనాభా లెక్కల్లో కులగణన కూడా చేయాలన్న కేంద్ర నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ నేడు చేసింది, రేపు దేశం అనుసరిస్తుందని రుజువైందని సీఎం వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర కేబినెట్‌కు ధన్యవాదాలు తెలుపుతూ సీఎం బుధవారం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో ఆందోళన చేయడంతో దేశవ్యాప్తంగా పోరాటం చేసిందన్నారు. రాహుల్‌గాంధీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తన విజన్‌ను పాలసీగా వచ్చేలా చేయడం గర్వకారణమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఓబీసీల సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యలు దేశానికి స్ఫూర్తిని కలిగించడంతో పాటు అనుసరించేందుకు అంగీకరించడం గర్వంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని భారత్ జోడో యాత్రలో మొదటిసారి రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని సీఎం ప్రస్తావించారు. రాహుల్ విజన్ మేరకు దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో కులగణన చేపట్టినట్లు రేవంత్‌రెడ్డి వివరించారు. బ్రిటీష్ హయాంలో 1931లో కులగణన జరిగిందని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో మొదట కులగణన తెలంగాణలో చేసినట్లు సీఎం పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేసిన సమగ్ర సామాజిక, ఆర్థిక, కుల సర్వేలో బీసీలు 56.32 శాతం ఉన్నట్లు తేలిందన్నారు. కులగణన నివేదిక ప్రకారం ఓబీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు.

**జనాభా లెక్కల్లో కుల గణన చేపట్టడం తెలంగాణ ప్రభుత్వ విజయం: బీసీ సంక్షేమ,రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్**

కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామనడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని బీసీ సంక్షేమ,రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు తొలగించడానికి దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం ముందుగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసి దేశానికి దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. కుల గణన ఆధారంగా బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన ఆధారంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని పేర్కొనడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది ఒక్క గొప్ప మార్పుగా భావిస్తున్నాం..దీని ద్వారా సామాజిక రుగ్మతలు తొలగి అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షిస్తున్న అని తెలిపారు. తెలంగాణలో కుల గణన చేయడానికి బిసి రిజర్వేషన్లు 42 శాతం పెంచడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సహచర మంత్రులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## భూదాన్ భూములపై కొనసాగుతున్న ఇడి విచారణ

### మునవర్ ఖాన్, ఖదీరున్నీసాల వద్ద భూములుకొన్న వారికి నోటీసులు?

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన భూదాన్ భూముల గోల్ మాల్ వ్యవహారంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చేపట్టిన విచారణ కొనసాగుతోంది. ఈ భూముల వ్యవహారంపై పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారులు గత అక్టోబర్ నెలలో సీనియర్ ఐఎఎస్ అధికారి అమోయ్ కుమార్‌ను మూడు రోజుల పాటు విచారించగా తాజాగా ఈ నెల 28వ తేదీన పాతబస్తీలోని సంతోష్‌నగర్, కంచన్‌బాగ్‌లో నివసించే మునవర్ ఖాన్, ఖదీరున్నీసా, సర్ఫాన్, షుకూర్ అనే వ్యక్తుల ఇళ్లలో సోదాలు చేపట్టారు. సోదాల సందర్భంగా 45 కార్లను జప్తు చేసిన ఈడీ అధికారులు ఇదే సమయంలో 23 లక్షల రూపాయలు, 12 వేల దిర్హామ్స్‌ను జప్తు చేశారు. భూదాన్ భూముల్లో భారీగా అక్రమాలు జరిగాయని తమ విచారణలో తేలినట్లు ఈడీ పేర్కొంది. ఖదీరు న్నీసా, మునవర్ ఖాన్‌లు ఇక్కడి భూములపై తమకు ఎలాంటి హక్కు లేకున్నా ఇష్టానుసారం, రిజిస్ట్రేషన్లు చేశారని ఈడీ తెలిపింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలో సర్వే నంబర్ 181, 182లో వున్న 103 ఎకరాల భూమిలో 50 ఎకరాలను రైతు నుంచి బలవంతంగా తీసుకుని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడంతో వివాదం మొదలయ్యింది. ఈ భూముల అప్పగింతతో అప్పట్లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా వున్న అమోయ్ కుమార్ సహా పలువురు రెవెన్యూ అధికారులు, రియల్టర్లు, ఇంకొందరు మధ్యవర్తులు వున్నట్లు ఈడీ గుర్తించింది. ఈ క్రమంలోనే దీనిపై బిర్ల మహేష్ అనే వ్యక్తి చేసిన ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపట్టిన ఈడీ పలువురిని వాంగ్మూలాలు నమోదు చేసింది. గత ఏడాది అక్టోబర్ నెలలో అమోయ్ కు మార్‌ను విచారించిన తరువాత కొన్ని నెలల పాటు భూదాన్ భూముల విషయంలో మౌనంగా వున్న ఈడీ మూడు రోజులుగా హఠాత్‌గా వేటసాగిస్తోంది. తాజాగా పాతబస్తీలో సోదాలు చేపట్టిన ఈడీ అధికారులు భూదాన్ భూముల్లో అక్రమాలకు పాల్పడిన నలుగురిని గుర్తించింది. ఇప్పుడు వీరి వద్ద నుంచి భూములను కొన్న వారిని విచారించేందుకు రంగసిద్ధం చేసిందని తెలి సింది.ఈడీ విచారణ ఏ మలుపు తిరుగుతుందో? చూడాల్సివుంది. ఈడీ నోటీసులు అందుకునే వారిలో ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు వుండేవీలుందని ప్రచారం జరుగుతోంది.

## 2 ప్రైవేటు స్కూళ్లలో జీరో ఉత్తీర్ణత

### 4629 స్కూళ్లలో 100 శాతం ఉత్తీర్ణత
### 100 శాతం ఉత్తీర్ణతలో 1748 ప్రభుత్వ, జడ్‌పీ స్కూళ్ల్

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** 10వ తరగతి వార్షిక పరీక్షల్లో జీరో ఫలితాలతోపాటు 100 శాతం ఫలితాలు సాధించిన స్కూల్స్ ఉన్నాయి. జీరో ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ, జడ్‌పీ పాఠశాలలు ఒక్కటి కూడా లేకపోవడం విశేషం. రాష్ట్రంలోని 2 ప్రైవేటు స్కూల్స్‌లో జీరో ఫలితాలు రావడంతో పాటు 100 శాతం ఫలితాలు వచ్చిన స్కూల్స్ 4629 ఉన్నాయి. 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు రాష్ట్రంలో 4629 ఉన్నాయి. వాటిలో ఎయిడెడ్ స్కూల్స్ 28, ఆశ్రమ పాఠశాలలు 81126, బీసీ గురుకుల్స్ 143, కేజీబీవీల్లో 230, మోడల్ స్కూల్స్‌లో 79, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 24, మైనారిటీ గురుకులాల్లో 91, సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో 108, గిరిజన గురుకులాల్లో 45, ప్రైవేటు స్కూళ్లలో 2007, ప్రభుత్వ పాఠశాలలు 73, జిల్లా పరిషత్ పాఠశాలలు 1675 ఉన్నాయి.

**మీడియంల వారీగా ఉత్తీర్ణత:** మీడియం వారిగా చూస్తే తెలుగు – 83.46 శాతం, ఇంగ్లిష్ – 94.01 శాతం, ఉర్దూ – 87.72 శాతం, ఇతర మీడియాల వారు 92.21 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

**సబ్జెక్టుల వారీగా..** సబ్జెక్టుల వారీగా చూస్తే ఫస్ట్‌లాంగ్వేజ్ – 98.62 శాతం, సెకండ్ లాంగ్వేజ్ –99.93 శాతం, థర్డ్ లాంగ్వేజ్ – 99.19 శాతం, గణితం – 96.18 శాతం, జనరల్ సైన్స్ – 96.87 శాతం, సోషల్ స్టడీస్ – 99.43 శాతం ఉత్తీర్ణత సాధించారు.




## పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణతతో త్రివేణి తెలంగాణలో రికార్డు సృష్టించింది

### త్రివేణి విద్యాసంస్థల డైరక్టర్ వీరేంద్ర చౌదరి

**హైదరాబాద్, ఏప్రిల్ 30 ,ప్రభాతవార్త :** త్రివేణి విద్యార్థులు బుధవారం విడుదల చేసిన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను చాటారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు విడుదలైన పదవతరగతి ఫలితాల్లో త్రివేణి విద్యార్థులు విజయదుందిభి మ్రోగించడంతో త్రివేణి విద్యాసంస్థల డైరక్టర్ డా గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. త్రివేణి అన్ని బ్రాంచీలలో గల తమ విద్యార్థులు ఎస్ఎస్ సి లో 600మార్కులకుగానూ 593 మార్కులు సాధించి టాప్ ప్లేస్లో నిలిచారని తెలిపారు. అలాగే వరుసగా 593, 590,587,587,587, 586, 586, 586,586, 584, 583,583, 583, 582, 582, 581, 581, 581, 581, 580, 580, 580 మార్కులు సాధించినట్లు తెలిపారు.570 మార్కులను సాధించిన విద్యార్థులు 61 మంది ఉండగా, 550 మార్కులు సాధించిన విద్యార్థులు 200మంది, అదేవిధంగా 500లకు పైగా మార్కులు సాధించిన వారు 686 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. గతంలో ఉన్న గ్రేడింగ్ విధానంలో కూడా త్రివేణి సాటి తిరుగులేదని, అత్యధిక బ్రాంచ్‌లలో 100 శాతం ఉత్తర్ణతో మరో సారి తెలంగాణలో నెం 1 స్థానం సాధించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించి విద్యార్థులకు సిబ్బందికి అయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## నిజాం షుగర్స్ పునరుద్ధరణ వేగం చేయాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి రైతు ఐక్యవేదిక విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలంగాణలో మూసివేసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణను వేగవంతం చేసేందుకు సిఎం రేవంత్‌రెడ్డి తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతు ఐక్యవేదిక విజ్ఞప్తి చేసింది. పదేళ్ళ క్రితం బోధన్, ముత్యంపేట, ముంభోజిపల్లిలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీలను మూసివేయడంతో చెరుకు రైతులతో పాటు, కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఐక్యవేదిక అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో చెప్పారు. మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించాలని కోరుతూ ధర్నాలు, రాస్తారోకోలు, పాదయాత్ర, అసెంబ్లీ ముట్టడి వంటి ఆందోళన కార్యక్రమాలను రైతులు చేపట్టినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సిఎం చొరవ తీసుకొని మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్ గా, మరో మంత్రి దామోదర రాజనర్సింహ కోచైర్మన్‌గా నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ సిఫార్సుల కమిటీని నియమించిందని తెలిపారు. కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు పెండింగ్ బకాయిలను చెల్లించేందుకు బడ్జెట్‌లో రూ.175 కోట్లను ప్రభుత్వం కేటాయించడంతో చెరుకు రైతుల్లో ఆశలు రేగాయన్నారు. ఈ నేపథ్యంలో ఫ్యాక్టరీల పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సిఎం భట్టి శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్30:** ప్రపంచవ్యాప్తంగా కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్న కర్షకలోకానికి డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. సువిశాల ప్రపంచంలో తమ రెక్కల కష్టంతో పనిచేసి ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తున్న శ్రమవీరులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మే డే అంటేనే ప్రజా ఉద్యమాలను, ప్రగతిశీల పోరాటాలను స్మరించుకునేలా చేస్తుంది. కార్మికుల హక్కులను సాధించుకునే క్రమంలో చిందించిన రుధిరాశ్రులను ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలి. మన తెలంగాణ నేల మీద నిజాంకు ఎదురొడ్డి వెట్టి చాకిరి నిర్మూలనకు బందూకులు పట్టి.. ప్రాణాలు త్రుణ ప్రాయంగా వదిలిన వీరబిడ్డలను కూడా ఈ సందర్భంగా స్మరించుకోవాల్సిన అవసరం ఉంది. సాయుధ తెలంగాణ రైతాంగ పోరాటం కూడా హక్కుల సాధన కోసం.. విముక్తి కోసం.. స్వేచ్ఛ కోసం సాగించిన మహోద్యమమే అని చెప్పక తప్పదు.గత పదేళ్ల కేసీఆర్ పాలనలో కూడా స్వేచ్ఛ లేక నిర్బంధంలో నిలబడ్డ తెలంగాణ సమాజం విముక్తి దిశగా ఆలోచన చేసింది. ఆ క్రమంలోనే ఇందిరమ్మ రాజ్యం మన ముందుకు వచ్చింది. ఆ ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరి కళ్లలో ఆనందం తీసుకువచ్చేందుకు అనేకానేక పథకాలను తీసుకువచ్చింది. తాజాగా శ్రామిక, కార్మిక, కర్షక, నిరుపేద, బడుగు బలహీన వర్గాలుతో సహా అర్హత కలిగిని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తోంది. ప్రతి ఇంట్లో వెలుగులు నింపేలా ఉచిత విద్యుత్ సహా మరింతగా మీకు సేవలు అందించేందుకు మీ ప్రజా ప్రభుత్వం మరింత శక్తివంతంగా మీ వద్దకు రాబొతోంది.

## సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీగా కెఎస్ శ్రీనివాస్ రాజు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్30:** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రిన్సిపల్ సెక్రటరీగా రిటైర్డ్ ఐఎఎస్ అధికారి కేఎస్ శ్రీనివాస్ రాజు నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాస్‌రాజు ప్రిన్సిపల్ సెక్రటరీగా రెండేండ్ల పాటు కొనసాగనున్నారు. శ్రీనివాస్ రాజు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆఫీసర్. గతంలో టీటీడీ జేఈఓగా శ్రీనివాస్ రాజు పని చేశారు. తెలంగాణ రాష్ట్రంలో డిప్యూటేషన్‌పై రహదారులు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శిగానూ పని చేశారు. ఐఎఎస్ క్యాడర్‌లో 2001 బ్యాచ్‌కు చెందిన ఆయన 2011లో వైజాగ్ డిప్యూటీ కమిషనర్‌గా ఉన్న సమయంలో టీటీడీ జేఈవోగా నియమితుల య్యారు. ఏప్రిల్ 20వ తేదీన జేఈవోగా బాధ్యతలు తీసుకుని 2019 జూన్ వరకు ప్రభుత్వాలతో సంబంధం లేకుండా ఎనిమిదేండ్ల రెండు నెలలపాటు పని చేశారు. నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు ప్రభుత్వాల్లో జేఈవోగా విధులు నిర్వహించి, టీటీడీలో తనదైన ముద్ర వేశారు. ఏపీలో జగన్ ప్రభుత్వం వచ్చాక ఆయన ఇంటర్ కేడర్‌పై తెలంగాణ రాష్ట్రానికి వచ్చారు. తెలంగాణ నాలుగేండ్ల పాటు రహదారులు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. 2024 మార్చి నెలతో డిప్యుటేషన్ గడువు ముగియడంతో పొడిగింపునకు క్యాట్‌ను ఆశ్రయించారు. అనుమతి రాకపోవడంతో ఏపీకి వెళ్లక తప్పలేదు. గత మేనెలలో ఏపీసీఎస్‌కు రిపోర్టు చేశారు. మళ్లీ టీటీడీ ఈవోగా విధులు నిర్వహించేందుకు ఇష్టపడ్డారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం శ్యామలరావును ఈవోగా నియమించింది.2024 జూన్ నెలలో శ్రీనివాసరాజు స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. తెలంగాణలో రేవంత్‌రెడ్డి సీఎం కాగానే ఆయన ప్రభుత్వసలహాదారుగా నియామకమైన విషయం తెలిసిందే.

## పౌర సరఫరాల సంస్థకు ఐఎస్ఓ సర్టిఫికెట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్30:** రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో మెరుగైన సేవలు అందిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు సేవలు అందించడంలో ఆ శాఖ ముఖ్య కార్యదర్శి డీఎస్ చౌహాన్ తీసుకున్న నిర్ణయాలను గుర్తించిన హెచ్‌వైఎం అంత ర్జాతీయ సంస్థ పౌర సరఫరాల శాఖను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా గుర్తించి ఐఎస్ఓ సర్టిఫికేట్ ను అందజేసింది.దేశంలో ముందెన్నడూ లేని రీతిలో విప్లవాత్మకంగా ప్రభుత్వం ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు అందజేయడంతో పాటు సంస్థ తీసు కొచ్చిన పలు విప్లవాత్మక సంస్కరణలను అధ్యయనం చేసిన ఈ సంస్థ నాణ్యత ప్రమాణాలు పాటించడంలో గుర్తించి ఐదు నక్షత్రాల రేటింగ్ కూడిన ఐఎస్ఓ 9001




సర్టిఫికెట్ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌కు అందజేసింది.ఎర్రమంజిల్ పౌర సరఫరాల భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆ శాఖ ముఖ్య కార్యదర్శి డీఎస్ చౌహాన్ ఈ ధ్రువపత్రాన్ని అందుకున్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో దేశంలోనే రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ ఈ అరుదైన సర్టిఫికెట్‌ను సొంతం చేసుకోవడం ప్రత్యేకత సంత రించుకుంది. ఈ విధంగా పౌర సరఫరాల కార్పొరే షన్‌ను తీర్చిదిద్దిన చౌహాన్‌ను మంత్రి ఉత్తమ్ అభినందించారు. ఇది పౌర సరఫరాల శాఖా సిబ్బంది సమిష్టి కృషికి వచ్చిన గుర్తింపు అని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.

## మే డే శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, ఏప్రిల్ 30 ,ప్రభాతవార్త :** మంత్రి సీతక్క మే డే శుభాకాంక్షలుప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కార్మిక ప్రపంచానికి శుభాకాంక్షలు తెలిపారు. శ్రామికుల పోరాట విజయానికి, హక్కుల సాధనకు సంకేతంగా మే డే నిలుస్తోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

అయితే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ ల పేరు తో కార్మికుల హక్కులను కాల రాసేందుకు ప్రయత్నాలు చేస్తోందని, దీని పట్ల కార్మిక లోకమంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు.

## బసవేశ్వరుని ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం: కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్30:** కుల వర్ణ లింగ వివక్షను వ్యతిరేకించిన సామాజిక అభ్యుదయ వాది, వీరశైవ లింగాయత్ ధర్మ వ్యవస్థాపకుడు, బసవేశ్వరుని జయంతిని పురస్కరించుకుని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బసవన్నచేసిన సామాజిక కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. ధార్మిక ప్రవచనాలు, వచన సాహిత్యం, కార్యాచరణ ద్వారా సమానత్వం కోసం పాటుపడిన సామాజిక విప్లవకా రుడు బసవన్నఅని కొనియాడారు.

ప్రజా సంక్షేమం కోసం పాటుపడిన దార్శనిక పాలకుడుగా ప్రజల మన్ననలు అందుకున్నాడని తెలిపారు. బసవేశ్వరుని ఆశయాలు ప్రతి వొక్కరికీ ఆదర్శనీయమని కేసీఆర్ తెలిపారు.

## రజతోత్సవ సభతో రేవంత్‌కు నిద్ర పట్టడం లేదు: హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్30:** సీఎం రేవంత్ రెడ్డి ఎంత దిగజారాడంటే, బసవేశ్వరుడి జయంతిని కూడా చిల్లర రాజకీయాల కోసం వాడుకున్నాడు అని బిఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. సమ సమాజ స్థాపన కోసం, జాతి, కుల, మత, లింగ వివక్షలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు బసవేశ్వరుడు. ఆ మహనీయుడి స్ఫూర్తిని ప్రజలకు చాటాలని, వారి జయంతిని అధికారికంగా నిర్వహించాలని నాడు కేసీఆర్ నిర్ణయించారు. ఇప్పుడు రవీంద్ర భారతిలో ప్రభుత్వం నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి అడ్డగోలుగా రాజకీయాలు మాట్లాడిండు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. పదో తరగతి ఫలితాల విడుదలను కూడా తన రాజకీయ అవసరానికి వాడుకున్నడు. పది గంటలకు విడుదల చేయాల్సిన ఫలితాలను, రెండు సార్లు సమయం మార్చి చివరకు రెండున్నరకు విడుదల చేసిండు. ఫలితాల కోసం ఎదురు చూసే పిల్లల జీవితాలతో వారం రోజులుగా తేదీలు మార్చి, టైమింగ్స్ మార్చి ఆడుకున్నరు. విద్యార్థులను ముందు పెట్టుకొని నీచంగ మాట్లాడి ముఖ్యమంత్రి స్థాయిని, హోదాను దిగజార్చిండు. ఇదేనా విద్యార్థులకు నువ్వు చెప్పేది రేవంత్ రెడ్డి, నువ్వా విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇచ్చేది. రవీంద్రభారతిలో రాజకీయాలు మాట్లాడి దాని గౌరవాన్ని తగ్గించావు అని సీఎంపై హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

విద్యార్థుల మెదళ్లలో విషం నింపుతున్న ముఖ్యమంత్రి ఎక్కడా ఉండడు.. రజతోత్సవ సభను చూసినప్పటి నుంచి రేవంత్‌కు నిద్ర పట్టడం లేదు కళ్లలో, కడుపులో మాత్రమే కాదు నిలువెల్లా విషం నింపుకున్నడు. కడుపులో పెట్టుకున్న విషాన్ని, ఆపుకోలేక ఈరోజు బయట కక్కిండు. కేసీఆర్ గురించి అవే చిల్లర మాటలు మాట్లాడి, కుక్క తోక వంకరే అని రేవంత్‌రెడ్డి మరోసారి రుజువు చేశాడని ఆరోపించారు. కేసీఆర్ అన్నట్లు కాంగ్రెస్ ముమ్మాటికీ తెలంగాణకు విలనే. తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదు, ఉద్యమం చేసి, రాష్ట్రం ఇచ్చే అనివార్య పరిస్థితిని నాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి కల్పించిండు కేసీఆర్. కేంద్రం మెడలు వంచి సాధించిండు కేసీఆర్. అది ఇచ్చినోళ్ల గొప్పతనమా, సాధించినోళ్ల గొప్పతనమా? అని హరీశ్‌రావు సీఎంను ప్రశ్నించారు.

## ఇంటర్ ప్రవేశాల షెడ్యూల్ విడుదల

### నేటి నుంచే అడ్మిషన్లు ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్30:** తెలంగాణలో ఇంటర్మీడియట్ ప్రవేశాల షెడ్యూల్ విడుదలైంది. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ జనరల్,ఒకేషనల్ కోర్సుల్లో ఫస్టియర్ ప్రవేశాల తేదీలను తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి(టిజిబిఐఈ) ప్రకటించింది.

ప్రభుత్వ,ప్రైవేటు, ఎయిడెడ్ తదితర జూనియర్ కాలేజీలకు సంబంధించి మే 1 నుంచి 31 వరకు ప్రవేశాల ప్రక్రియ కొనసాగనుంది. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది. జూన్ 2 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొంది. దరఖాస్తు విద్యార్థుల పదోతరగతి గ్రేడు,రిజర్వేషన్ ఆధారంగా సీటు కేటాయించనున్నట్లు తెలిపింది.

ఇంటర్నెట్ మార్కుల మెమోల ఆధారంగా ప్రొవిజనల్ అడ్మిషన్లు చేయవచ్చునని, ఒరిజనల్ ఎస్ఎస్‌సి పాస్ సర్టిఫికేట్,చివరిగా చదవిన పాఠశాల నుంచి ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ సమర్పించిన తర్వాతే ఈ ప్రొవిజనల్ అడ్మిషన్లు ఖరారు ఉంటుందని పేర్కొంది.

ప్రవేశాలలో రిజర్వేషన్ నియామాలను ఖచ్చితంగా పాటించాలని ప్రిన్సిపాల్స్‌కు ఇంటర్ బోర్డు సూచించింది. అడ్మిషన్ కోసం ఎలాంటి పరీక్షలు నిర్వహించకూడదని, ఇతర విధానాల ద్వారా అడ్మిషన్లు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇంటర్‌బోర్డు హెచ్చరించింది.

## ఇప్పుడిప్పుడే గాడిన పడుతున్నాం.. సమ్మె వద్దు

### ఆర్‌టిసి జెఏసి సంఘాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టిజిఎస్ఆర్‌టిసి) ఇప్పుడిప్పుడే గాడిన పడుతుందని.. .లాభాల బాట పడుతుందని.. ఈ సమయంలో సంస్థలో సమ్మెలు వద్దని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్‌టిసిలోని జేఏసీ సంఘాలకు విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడానికి సిద్ధంగా ఉన్నామని, ఏ సమస్య అయినా పరిష్కారం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆర్‌టిసి కార్మికుల పోరాటంతో తెలంగాణ సాధించబడిందని.. రాష్ట్రం సాధించిన తరువాత 10 సంవత్సరాలు ఏం జరిగిందో చూశామని.. ఆర్‌టిసిని నిర్వీర్యం చేశారని మంత్రి పొన్నం ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు కారుణ్య నియామకాలు చేపట్టామని.. తార్నాక ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీగా మార్చి అందరిని అందుబాటులోకి తెచ్చామన్నారు. వారి పెండింగ్ బకాయిలు, టిఏ, డిఏలు ఇచ్చామన్నారు మంత్రి. కొత్త నియామకాలు చేపడుతున్నామని.. కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు. ప్రయాణికుల సౌకర్యం, కార్మికుల సంక్షేమం, సంస్థ పరిరక్షణ మూడు ప్రధాన అంశాలతో ముందుకు పోతున్నామన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సమ్మెకు పోవడం వల్ల ఇబ్బందులు వస్తాయని.. సంఘాల రెండు ప్రధాన అంశాలు ముఖ్యమంత్రి నోటీసులో ఉన్నాయని.. కూర్చొని మాట్లాడుకుందామని ట్రేడ్ యూనియన్ నాయకులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. సంస్థ శ్రేయస్సు దృశ్య ఇది సమ్మె సమయం కాదన్నారు.

రూ. 1562 కోట్ల పిఎఫ్ బకాయిలను రూ.600 కోట్లకు తగ్గించామని.. సిసిఎస్ బకాలను పూర్తిగా తగ్గించేశామన్నారు. రిటైర్మెంట్ అయిన రోజే వారి బెనిఫిట్స్ ఇవ్వాలని కార్యాచరణ చేస్తున్నామన్నారు. ఆర్‌టిసిలోని 40వేల కుటుంబాలు బాగుపడాలని కోరుకునే ప్రభుత్వం తమదన్నారు. ఈ నేపథ్యంలో ఆర్‌టిసిలో సమ్మెపై జేఏసీ పునరాలోచన చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి


వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(12-05-25) అదిలాబాద్ - ద్వారకా నగర్; PEK4SGL11123649, 1219158. ఆర్మూర్ - అంబేద్కర్ చౌరస్తా; PB56SGL11009082, 1060142, 1120701. బాన్సువాడ - బస్ స్టాండ్; PCV9SGL10934151, 1147957, 1252756. భద్రాచలం - ఆర్‌టిసి బస్ స్టాండ్; PEK5SGL10941461, 0941940, 1021731, 1033770, 1130762, 1205332, 1255663, 1278631. భోంగిర్ - హైదరాబాద్ రోడ్; PCW1SGL11148023, 1247127, 1271671. భూపాల్‌పల్లి - మెయిన్ రోడ్; PCW2SGL10681988, 0974530, 1137570, 1235693, 1255643, 1322690, 1346697. గద్వాల్ - రాజీవ్ మార్గ్; PCW4SGL10988664, 1037221, 1100146, 1089633, 1152517, 1291611, 1306779. (13-05-25): గజ్వేల్ - పిడ్చేడ్; PEJ6SGL11270112. గోదావరిఖని - కల్యాణ్ నగర్; PEK6SGL10964093, 1370137. హాలియా - దేవరకొండ మెయిన్ రోడ్; PGC7SGL11182486, 1324932, 1339842. హుస్నాబాద్ - అక్కన్నపేట చౌరస్తా; PCW5SGL10935909, 1071601, 1180619, 1197616, 1293702. హుజూరాబాద్ - వరంగల్ రోడ్; PJH1SGL10941286, 1099097, 1207101. ఇబ్రహింపట్నం - బిజిఎల్; P19WSGL11306785. (14-05-25): జనగాం - బాలాజీ నగర్; PCW7SGL11310006. కాగజ్‌నగర్ - పటేల్ రోడ్; PGM7SGL10987248, 1077330, 1186213, 1227564, 1246156. కామారెడ్డి - నిజాంసాగర్ రోడ్; P86QSGL10934736, 0955037, 1009069, 1043531, 1063754, 1057507, 1070658, 1108572, 1092911, 1135697, 1167638, 1168491, 1163726, 1181205, 1186272, 1276488, 1312216, 1302502, 1340464, 1338911, 1365092, 1358413. కరీంనగర్ - సివిఆర్ఎస్ రోడ్; PCW8SGL11294092, 1312235, 1331835. ఖమ్మం - గాంధీ చౌక్; PB54SGL10811953, 0937632, 0958080, 0977657, 0993258, 1205482. ఖమ్మం - జమ్మిబండ రోడ్; PGG1SGL10957650, 0988714, 1002694, 1061571, 1077372, 1197462, 1296752, 1284697, 1305930, 1341533, 1361898. (15-05-25): కొండ - మల్లేపల్లి సాగర్ రోడ్; PJV4SGL11340065. కోరుట్ల - బీజిఎల్; PV44SGL11037238, 1361629. కొత్తగూడెం - మధురా బస్తీ; PEJ5SGL10935936, 1009334, 1020868. మంచెరియాల్ - హైదరాబాద్ రోడ్; PCW9SGL10954711, 1314769, 1332657, 1367520. మనుగూరు - అశోక్ నగర్; PCX1SGL10952401, 1009728, 1120155, 1186206. మెదక్ - టిఎల్ బ్రాంహ్మణ్ వీధి; PCX2SGL10988635, 1042589, 1058474, 1271568. (16-05-25) మిర్యాలగూడ - బిజిఎల్; P7B7SGL11038573, 1137065, 1181805, 1256670, 1268167, 1321533. ములుగు - గాంధీ చౌక్; PJV5SGL10960585, 0959052, 1276209, 1311855, 1330566. నాగర్‌కర్నూల్ - బిజిఎల్; P21DSGL11008508, 1167541. నల్గొండ - బిజిఎల్; P558SGL11201401, 1274310. నారాయణ్‌పేట్ - నర్సిరెడ్డి చౌరాస్తా; PJH5SGL11342458. నర్సంపేట్ - జై శ్రీ థియేటర్; PCX3SGL11034469, 1086886, 1124570, 1151414. (17-05-25) నిర్మల్ - గంగా కాంప్లెక్స్; PCX4SGL10987760, 1009599, 1035285, 1035475, 1203548, 1231466, 1273447, 1312298, 1327363. నిజామాబాద్ - కపిలా హోటల్ రోడ్; PB94SGL10934616, 0962516, 0974066, 0992581, 0987244, 1164049. నిజామాబాద్ - వినాయక నగర్; PCX5SGL11235229, 1267826. పర్కల్ - బస్ స్టాండ్; PJG8SGL11054189, 1182375, 1365886. పటాన్‌చెరు - బిజిఎల్; PY29SGL11019494, 1258174. పెద్దపల్లె - సుభాష్ నగర్; PEO3SGL10939385, 0970723, 1078019, 1110503, 1131852, 1145503, 1360378. (19-05-25): సదాశివపేట్ - రాచయ్య నగర్; PCX6SGL11366839. సహద్‌నగర్ - వెంకటేశ్వర కాలనీ; PCX7SGL11291497. సంగారెడ్డి - బిజిఎల్; P4D3SGL11164383, 1168869, 1166848, 1205080, 1248280, 1303030, 1365490. సంగారెడ్డి - పాత బస్ స్టాండ్; PJG6SGL11172019. సత్తుపల్లి - సూపర్ మార్కెట్; PCX8SGL10938923, 1024770, 1068802, 1078508, 1120131, 1362575. శంశాబాద్ - బిజిఎల్; PY30SGL10971117, 1313537, 1328411. (20-05-25) సిద్ధిపేట్ - మెదక్ రోడ్; PGM8SGL10959372, 0988448, 1059658, 1255196. సిరిసిల్ల - మెయిన్ రోడ్; PB66SGL10991543, 1077407, 1087423, 1131574, 1179332, 1206721, 1344775. సూర్యపేట్ - గాంధీ విగ్రహం; PJG4SGL10986406, 1035738, 1078625, 1129168, 1135790, 1258537, 1288191. తాండూర్ - ఇందిరా చౌక్; PDA6SGL11256601. తొర్రూర్ - వరంగల్ రోడ్; PJH3SGL11076780, 1126848. వనపర్తి - రాజీవ్ చౌక్; PCX9SGL11005652, 1135081, 1183786. (21-05-25) వరంగల్ - కెయు క్రాస్ రోడ్; PGP7SGL11117145, 1129845, 1151320, 1275701. వరంగల్ - సుబేదారి; PB55SGL10780286, 0935786, 0975466, 0991364, 1056675. యెల్లందు - బుగ్గవాగు; PGC4SGL11208680. జాహిరాబాద్ - ఆర్‌టిసి బస్ స్టాండ్; PER4SGL11191432, 1294272.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

తెర

# రజనీకాంత్ చెప్పిన మాటే నన్ను సక్సెస్ చేసిందనుకుంటా..వెంకటేశ్



విక్టరీ వెంకటేశ్ తన సినీ ప్రస్థానం, వ్యక్తిగత అభిరుచులపై ఎప్పుడూ ఆసక్తికరంగా స్పందిస్తుంటారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ, కుటుంబ ప్రేక్షకులకు దగ్గరగా ఉంటూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో, తన కెరీర్‌ను, ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేసిన ఓ కీలక విషయాన్ని ఆయన పంచుకున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ తనకు ఇచ్చిన ఓ అమూల్యమైన సలహా గురించి వెంకటేశ్ వెల్లడించారు. తాను చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన తొలినాళ్ల నుంచి రజనీకాంత్‌తో తనకు మంచి అనుబంధం ఉందని వెంకటేశ్ గుర్తుచేసుకున్నారు. రజినీకాంత్ తన తండ్రి రామానాయుడుతో కూడా సినిమాలు చేశారని చెప్పారు. ఆ సమయంలో రజనీకాంత్ తనకు ఒక ముఖ్యమైన మాట చెప్పారని వెల్లడించారు. సినిమా విడుదల సమయంలో నీ పోస్టర్లు వేశారా, భారీ కటౌట్లు పెట్టారా అనే విషయాల గురించి ఎక్కువగా ఆలోచించవద్దు. పోస్టర్‌లో నీ ముఖం సరిగ్గా కనిపిస్తుందా లేదా అని కూడా పట్టించుకోవాల్సిన పనిలేదు. నువ్వు చేయాల్సిందల్లా మంచి కథలు ఎంచుకుని, మంచి సినిమాలు చేయడం. అవే నిన్ను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తాయి అని రజనీకాంత్ హితవు పలికినట్లు వెంకటేశ్ వివరించారు. రజనీకాంత్ చెప్పిన ఆ మాటలనే తాను స్ఫూర్తిగా తీసుకున్నానని వెంకటేశ్ పేర్కొన్నారు. అప్పటినుంచి ప్రచారం, పోస్టర్లు, కటౌట్ల వంటి ఆర్భాటాలకు తాను పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదని స్పష్టం చేశారు. కేవలం మంచి కథలను ఎంచుకోవడం, నాణ్యమైన చిత్రాలు చేయడంపైనే నా పూర్తి ఏకాగ్రత ఉంటుంది. అదే నన్ను ఈ రోజు ఈ స్థాయిలో నిలబెట్టిందని నేను గట్టిగా నమ్ముతున్నాను అంటూ తన విజయ రహస్యాన్ని పంచుకున్నారు. తాను మొదటి నుంచి ఆధ్యాత్మిక భావనలకు అధిక ప్రాధాన్యత ఇస్తానని, ఈ విషయంలో రజనీ కాంత్‌తో తనకు సారూప్యత ఉందని కూడా వెంకటేశ్ ఈ సందర్భంగా తెలిపారు.

# పహాల్గాం దాడి మృతులకు ఫిలిం ఛాంబర్ నివాళి!

ఇటీవల పహల్గంలో జరిగిన ఉగ్రదాడి గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పాకిస్తాన్ ఉగ్రవాదులు చేత కానీ వారిలాగా అమాయకులపై విరుచుకుపడ్డారు. దీంతో దేశ వ్యాప్తంగా ఈ ఘటనపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి భారతీయుడి రక్తం మరిగిపోతుంది. పాకిస్తాన్ ఉగ్రవాదులను కట్టడి చెయ్యాలంటూ దేశావ్యాప్తంగా నిరసనలు మొదలయ్యాయి. ఇప్పటికే అధికారులు ఉగ్రవాదులను కట్టడి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. భారత సైనికులు రంగంలో దిగారు. ఉగ్రవాదుల వేట మొదలు పెట్టారు. ఇకపోతే కశ్మీర్ ఉగ్రదాడిలో చనిపోయిన వారికి ఫిలిం ఛాంబర్ ఆధ్వర్యంలో నివాళి జరిగింది. ఈ క్రమంలో ఎంఎఎ మాజీ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అండ్ సీనియర్ నటుడు మురళి మోహన్ మాట్లాడుతూ, ఈ ఉగ్రదాడి చాలా దురదృష్టకర మైన పరిణామం అన్నారు. ప్రశాంతకరమైన భారతదేశంలో ఇలాంటి దాడులు జరగడం చాలా బాధాకరం అన్నారు. ఈ దాడికి ప్రపంచం మొత్తం కూడా బాధకు గురయ్యింది అన్నారు. మన దేశంలో మంచి మంచి పర్యాటక ప్రదేశాలు వున్నా, పక్క దేశాల వారు రావడానికి ఇష్టం చూపించట్లేదు అన్నారు. దానికి కారణం మనలో మనకే తేడాలు అన్నారు. ఆ తేడాలు పక్కన పెట్టి అందరం ఒకటిగా ఉందాం అన్నారు. భారతీయులంతా ఒక్కటిగా ఐక్యమత్యంగా ఉందాం అని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను కట్టడి చెయ్యడానికి సిద్ధమైన అధికారులకు అండగా ఉందాం అని అన్నారు. టిఎఫ్టిసి కార్యదర్శి ప్రసన్న మాట్లాడుతూ, జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదులపై నిప్పులు చెరిగారు. ఉగ్రవాదులను కట్టడి చెయ్యడం కోసం ఉన్న ప్రోగ్రాంలన్ని క్యాన్సిల్ చేసుకుని ప్రధాని నరేంద్ర మోడీ ఇదే పనిగా పెట్టుకుని ముందుకు సాగుతున్నందుకు ప్రసన్న ఆయనకు కృతజ్ఞతలు చెప్పారు. అలాగే ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి థాంక్స్ చెప్పారు. ఇక తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వల్లభనేని అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు విడిచిన అమాయకులకు సానుభూతి ప్రకటించారు. బాధితులకు తెలుగు చిత్ర పరిశ్రమ, తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఎప్పుడు కూడా అండగా ఉంటుంది భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా అవగాహన కల్పిస్తాం అంటూ హామీ ఇచ్చారు. ఈ ఘటనని సీరియస్‌గా తీసుకొని ముందుకు వెళుతున్న ప్రధాని నరేంద్ర మోడీకి, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎంఎఎ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ మాదల రవి మాట్లాడుతూ, ఉగ్రదాడిపై విరుచుకుపడ్డారు. చనిపోయిన 26 మంది కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఉగ్రవాదులను కట్టడి చేసేందుకు సిద్ధమైన అధికారులకు మన దేశంలో ఉన్న 140 కోట్ల జనాలు సహకరించాలని కోరారు. ఇందుకు మొత్తం తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో భరత్ భూషణ్ దామోదర్ ప్రసాద్, మురళి మోహన్, ప్రసన్న కుమార్, అనుపమ రెడ్డి మాదల రవి, వల్లభనేని అనిల్, శ్రీధర్, తుమ్మలపల్లి రామకృష్ణ, మాణిక్, ప్రకాష్, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# ‘త్రీ రోజెస్’ సీజన్ 2 గ్లింప్స్



ఈషా రెబ్బా, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ త్రీ రోజెస్. ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్‌కు ఇప్పుడు సీజన్ 2 రాబోతోంది. ఈ సిరీస్ ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్‌గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా, కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. త్రీ రోజెస్ సీజన్ 2 నుంచి యాక్ట్రెస్ కుషిత కల్లపు గ్లింప్స్ రిలీజ్ చేశారు. కుషిత కల్లపు క్యారెక్టర్ బోల్డ్, ఫియర్స్, గ్లామరస్‌గా ఉండి ఆకట్టుకుంటోంది. త్రీ రోజెస్ సీజన్ 2 కు ఆమె క్యారెక్టర్ వన్ ఆఫ్ ది అట్రాక్షన్ కాబోతోంది. తెలుగు అమ్మాయిలను ఎంకరేజ్ చేస్తున్న ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ ఈ సిరీస్‌లో కుషితకు కీలకమైన క్యారెక్టర్ ఇచ్చారు. కుషితకు సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. త్రీరోజెస్ సీజన్ 2లో ఆమె క్యారెక్టర్ వైవిధ్యంగా ఉంటూ, యూత్‌ను బాగా ఆకట్టుకునేలా వైరల్ కంటెంట్‌తో ఉండనుంది. ఇప్పటికే త్రీ రోజెస్ సీజన్ 2 నుంచి రిలీజ్ చేసిన హీరోయిన్ ఈషా రెబ్బా గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. త్వరలోనే త్రీ రోజెస్ సీజన్ 2 ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది.

# ‘కిష్కింధపురి’ ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్




యాక్షన్ హాల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ కిష్కింధపురి. రీసెంట్‌గా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సంచలనం సృష్టించింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై డైనమిక్, ప్యాషినేట్ సాహు గారపాటి నిర్మిస్తున్నారు, శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న కిష్కింధపురి ఒక యూనిక్ ప్రపంచంలో సెట్ చేయబడింది, అద్భుతమైన హార్రర్‌మిస్టరీ ఎక్స్ పీరియన్స్ అందిస్తుంది. ఈ చిత్రం ఫస్ట్ గ్లింప్స్ ఇప్పుడు విడుదలైంది. బెల్లంకొండ శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ఒక హాంటెడ్ హౌస్‌లోకి వెళ్ళడంతో కథ మొదలౌతోంది. కొన్ని తలుపులు తెరవడానికి వీలు లేదు అని టీజర్ సూచిస్తుంది. బెల్లంకొండ శ్రీనివాస్ అహం మృత్యువు అనే డైలాగ్‌ని ఇంటెన్స్‌గా చెప్పే టెర్రిఫిక్ మూమెంట్‌లో ట్రైలర్ ముగుస్తుంది. ఫస్ట్ గ్లింప్స్ స్పైన్ చిల్లింగ్ ప్రివ్యూను అందిస్తుంది. ఈ మాన్సూన్‌లో ఈ చిత్రం థియేటర్లలోకి వస్తుందని మేకర్స్ ప్రకటించారు. బెల్లంకొండ శ్రీనివాస్ అహం మృత్యువు అని ప్రకటించే ఒక అద్భుతమైన మూమెంట్‌లో పవర్ ఫుల్ ఇంపాక్ట్ చూపించారు. ఇది వెన్నులో వణుకుపుట్టించి. ఈ గ్లింప్స్ టెక్నికల్‌గా విజువల్ వండర్‌గా ఉంది. దర్శకుడు కౌశిక్ పెగల్లపాటి గ్రిప్పింగ్ కథనం, చిన్మయ్ సలాస్కర్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, సామ్ హాంటింగ్ స్కోర్‌తో అదిరిపోయింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్ నిర్మాణ విలువలు గ్రాండ్‌గా ఉన్నాయి, అతీంద్రియ అంశాల డెప్త్‌ని ప్రజెంట్ చేసే వీఎఫ్‌ఎక్స్ వర్క్ టాప్ క్వాలిటీతో ఆకట్టుకుంది. ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైన్‌ను మనీషా ఎ దత్ నిర్వహిస్తున్నారు, డి.శివ కామేష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. నిరంజన్ దేవరమానే ఎడిటర్. ఈ ప్రాజెక్ట్ క్రియేటివ్ హెడ్ జి. కనిష్క, సహ రచయిత దరాహాస్ పాలకొల్లు, స్క్రిప్ట్ అసోసియేట్ కె బాల గణేష్.

నటీనటులు: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం–కౌశిక్ పెగల్లపాటి నిర్మాత – సాహు గారపాటి, బ్యానర్ – షైన్ స్క్రీన్స్ సమర్పణ–శ్రీమతి అర్చన, సంగీతం: సామ్ సిఎస్ ప్రొడక్షన్ డిజైన్–మనీషా ఎ దత్, ఆర్ట్ డైరెక్టర్– డి శివ కామేష్, ఎడిటర్– నిరంజన్ దేవరమానే, సహరచయిత– దరహాస్ పాలకొల్లు, స్క్రిప్ట్ అసోసియేట్: కె బాల గణేష్ స్టంట్స్– రామ్ క్రిషన్, నటరాజ్, జాషువా కోడైరెక్టర్– లక్ష్మణ్ ముసులూరి క్రియేటివ్ హెడ్ – కనిష్క.జి ప్రొడక్షన్ కంట్రోలర్ సుబ్రమ్మాణ్యం, ఉప్పల పాటి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్– టి సందీప్ పీఆర్వో వంశీ శేఖర్.

# ‘లెవెన్’ గ్రిప్పింగ్ ట్రైలర్



నవీన్ చంద్ర హీరోగా నటించిన బైలింగ్వల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఎలెవెన్. సుందర్ సి వద్ద కలకలప్పు2, వంద రాజవతాన్ వరువేన్, యాక్షన్ వంటి చిత్రాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వం వహించారు. ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హారి నిర్మించిన లెవెన్, విమర్శకుల ప్రశంసలు పొందిన సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్, సెంబి చిత్రాల విజయం తర్వాత వారి మూడవ వెంచర్. ఈ చిత్రం ఈ వేసవిలో అద్భుతమైన సినిమా ఎక్స్‌పీరియన్స్‌ని అందించడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ఉలగనాయకన్ కమల్ హాసన్ ఈ సినిమా ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ఒక మ్యాసీవ్ ఫైర్ యాక్సిడెంట్‌తో మొదలైన ట్రైలర్ అవుట్ అండ్ అవుట్ థ్రిల్లింగ్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. లాస్ట్ ఇయర్ వైజాగ్‌లో వరుసగా ఎనిమిది హత్యలు జరిగాయి. సీరియల్ కిల్లింగ్స్ అనే ఇంటెన్స్ డైలాగ్‌తో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నవీన్ చంద్ర ఆ కేసుని పరిశోధించిన తీరు నెవర్ బిఫోర్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. సైకో కిల్లర్ విత్ అన్ బిలివబుల్ ఐక్యూ అనే డైలాగ్ సైకో కిల్లర్ క్యారెక్టర్ చుట్టూ సస్పెన్‌ని మరింతగా పెంచింది. నవీన్ చంద్ర ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్, సీరియల్ కిల్లింగ్ బ్యాగ్ డ్రాప్, డైరెక్టర్ లోకేశ్ అజ్ల్స్ గ్రిప్పింగ్ టేకింగ్ ట్రైలర్‌ని నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్ళాయి. సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్‌లో నటించిన రేయా హరి, ఎలెవెన్‌లో కథానాయికగా నటించింది. అభిరామి, రవివర్మ, కిరీటి దామరాజు ట్రైలర్‌లో కీలక పాత్రలలో ఆకట్టుకున్నారు. డి.ఇమ్మాన్ బీజీఎం, కార్తీక్ అశోకన్ సినిమాటోగ్రఫీ టాప్ క్లాస్‌లో వున్నాయి. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకాంత్ ఎన్.బి. ఎడిటింగ్ రేసీగా వుంది. రుచిర ఎంటర్టైన్మెంట్స్ ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ ఎన్ సుధాకర్ రెడ్డి ఈ సినిమా థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నారు.



మెహ్రీన్ పిర్జాదా నయా లుక్

# రెగ్యులర్ షూటింగ్‌లో ‘శర్వా 38’



చార్మింగ్ స్టార్ శర్వా, బ్లాక్ బస్టర్ మేకర్ సంపత్ నంది ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ శర్వా38 కోసం ఫస్ట్ టైమ్ కలిసి వర్క్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మించారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. 1960 బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతున్న ఈ సినిమా గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ఈ చిత్రం టైటిల్ ఫస్ట్ స్పార్క్ అనే పవర్ ఫుల్ కాన్సెప్ట్ వీడియో ద్వారా రివిల్ చేశారు. దర్శకుడు సంపత్ నంది విధి, పోరాటం, మార్పు అనే కథను నరేట్ చేస్తుండగా ఈ వీడియో సినిమా ఎసెన్స్ చూపిస్తుంది. శర్వా ఆ కథను ఆసక్తిగా వింటూ, ధైర్యం, యుద్ధాలతో నిండిన ఒక ప్రపంచాన్ని ఊహించుకుంటాడు. కీలక ఘట్టంగా ఒక ఖడ్గం ప్రయాణం మొదలవుతుంది. అలా భోగి టైటిల్ రివిల్ అవుతుంది. ఈ టైటిల్ కొత్త శక్తి, తిరుగుబాటును ప్రజెంట్ చేస్తోంది. వీడియోలో ప్రజెంట్ చేసినట్లుగా శర్వా నెవర్ బిఫోర్ పాత్రలోకి అడుగుపెడుతున్నారు. ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో నిర్మించిన భారీ సెట్‌లో గ్రాండ్ స్కేల్‌లో ప్రారంభమైయింది. వీటిలో కొన్ని భాగాలను కాన్సెప్ట్ వీడియోలో ప్రజెంట్ చేశారు. ఈ విజన్‌ని జీవం పోయడానికి ప్రొడక్షన్ టీం ఆరు నెలలు డెడికేషన్‌తో వర్క్ చేసి, దాదాపు 20 ఎకరాల భూమిని బ్రెత్ టేకింగ్ బ్యాక్ డ్రాప్‌గా మార్చింది. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. 1960ల ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతంలో వింటేజ్ సెట్టింగ్‌తో భోగి టెక్నికల్‌గా నెక్స్ట్ లెవల్‌లో ఉండబోతోంది. కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్ కాగ, సినిమాటోగ్రాఫర్, సంగీత దర్శకుడు, ఎడిటర్‌ను త్వరలోనే అనౌన్స్ చేస్తారు. భోగి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

నటీనటులు: చార్మింగ్ స్టార్ శర్వా, అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి, సాంకేతిక సిబ్బంది: రచయిత, దర్శకత్వం: సంపత్ నంది, నిర్మాత: కేకే రాధా మోహన్, బ్యానర్: శ్రీ సత్యసాయి ఆర్ట్స్, సమర్పణ: లక్ష్మీ, రాధా మోహన్ ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ కుమార్ మన్నె పీఆర్వో: వంశీ శేఖర్.

# ఐబిఎం ప్రొడక్షన్ హౌస్ తొలి చిత్రం!



వరలక్ష్మీ పప్పుల ప్రజెన్స్‌లో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరికొత్త ప్రేమకథతో ఒక చిత్రం రాబోతోంది. యువతను విపరీతంగా ఆకట్టుకునే ప్రయత్నమే ఈ చిత్రం. ఇప్పటివరకు సందేశం, సామాజిక స్పృహతో సినిమాలు చేసిన దర్శకుడు భాను మొట్టమొదటి సారిగా తన పంథాను మార్చుకొని ఒక స్వచ్ఛమైన ప్రేమ కథను డైరెక్ట్ చేశారు. నలభై తొమ్మిది రోజులు నాన్ స్టాప్‌గా షూటింగ్ జరుపుకున్న ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. జూన్‌లో ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. యువతను విపరీతంగా ఆకట్టుకునే ఐదు అద్భుతమైన సాంగ్స్ ఈ సినిమాలో ఉన్నాయి. ఒక పెద్ద సంగీత కుటుంబం నుండి మ్యూజిక్ డైరెక్టర్ ఈ సినిమాతో పరిచయం కాబోతున్నారు, అలాగే ఒక కొత్త టాలెంటెడ్ రైటర్ ఈ చిత్రానికి సంభాషణలు అందిస్తున్నారు. ఈ చిత్రంలో నటించే ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో తెలియను న్నాయి. డెబ్బై ఐదు చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్‌గా చేసిన ఒక అబ్బాయి, పదహారణాల తెలుగు అమ్మాయి ఈ సినిమాలో హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రానికి నిర్వాహణ మర్రి రవికుమార్. ఐబిఎం ప్రొడక్షన్ హౌస్ సంస్థలో నిర్మాత కనకదుర్గారావు పప్పుల ఎక్కడా రాజీ పడకుండా సినిమాను గుడ్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మించారు. త్వరలో ఈ చిత్ర టైటిల్ మరియు ఫస్ట్ లుక్‌ను యూనిట్ సభ్యులు విడుదల చేయబోతున్నారు.

# మనసు తేలికైతే పని సులువు!

ఇంట్లో అమ్మానాన్నతో మాత్రమే కాదు, అన్నా, చెల్లి, అక్కా, తమ్ముడు ఇంకా వదిన ఇలా ఎవరితోనైనా కలిసిపోవాలి. వారితో సంతోషాలను పంచుకోవాలి. చదువుతున్నా, లేదా ఉద్యోగం చేస్తున్నా ఇంట్లో వాళ్లతో కలిసి మెలిసి ఉండాలి. వారితో రోజువారీ వ్యవహారాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవాలి. ఏం చేయగలమో చూడాలి. అంతేగాని ఏదో నామానాన నేను అన్నట్లుగా మన పని చూసుకోవడం. తినడం, పడుకోవడం, ఆఫీసుకు వెళ్లడం. అలా చేయడం వల్ల సమాజంలో ఎలా ఉండాలి అన్న ఆలోచన భయపెడుతుంది. అలా కాకుండా ఇంట్లో చిన్నా, పెద్దవారితో కలిసి మాట్లాడటం, బయటికి వెళ్లడం, కుదిరినప్పుడు వారితో కలిసి పనులు చేయడం వంటివి చేస్తుంటే ఇంట్లోనే కాదు ఆఫీసులో కూడా అంతే ఉత్సాహంగా కొలీగ్స్‌తో కలిసిపోయి పనులు చేయవచ్చు. అలా చేయడం వల్ల రోజంతా హాయిగా అనిపిస్తుంది. ఆఫీస్‌కు వెళ్లాలన్న ఉత్సాహం పెరుగుతుంది. కెరీర్‌పరంగా అభివృద్ధికి దోహదం చేస్తుంది. మనసు ఎంత ప్రశాతంగా ఉంటే అంత చురుగ్గా పనులు చేయగలం. ఇలాంటప్పుడే కొత్తకొత్త ఆలోచనలు వస్తుంటాయి. ఇలాంటి క్రియేటివిటీ చేసే పనికి అవసరం. మనసు ప్రశాంతంగా ఉండాలంటే మనవారితోనే కాదు బయటివారితోనూ స్నేహంగా మెదలాలి. కలుపుగోలుగా ఉంటే మంచి ఆలోచనలు వచ్చి వాటిని ఆచరణలో పెడితే మనలోని నైపుణ్యాలు, ప్రత్యేకతలతో పనిలో మెరుగుదల కనిపిస్తుంది. మంచి పేరు పొందే అవకాశం ఉంటుంది. ఇది కెరీర్ అభ్యున్నతికి దోహదం చేస్తుంది. కొలీగ్స్‌తో స్నేహంగా ఉంటూనే వారి కంటే మరింత మెరుగ్గా పని చేయాలన్న పోటీతత్వాన్ని పని ప్రదేశంలో పెంచుకుంటే చక్కటి అవుట్‌పుట్‌ను సంస్థకు అందించవచ్చు. అయితే నా కంటే వాళ్లు బాగా చేస్తున్నారన్న అసూయ, ద్వేషాలకు తావు లేకుండా అవతలి వారిని ప్రశంసిస్తూ, బెస్ట్‌గా నిరూపించుకోవడం వల్ల పని ప్రదేశంలో ఆరోగ్యకరమైన పోటీతత్వం నెలకొంటుంది. ఇది మనమున్న గ్రూప్‌కు, సంస్థకు మేలు చేస్తుంది. ఎలాంటి ఉద్యోగమైనా పనులు పూర్తిచేయడం అనుకున్నంత సులభం కాదు. ఎందులో ఉండే ఒత్తిళ్లు అందులో ఉంటాయి. వాటిని అధిగమించినప్పుడే పని కష్టమైనదైనా ఇతరుల సహకారంతో సులభంగా పూర్తి చేయవచ్చు. ఇది సాధ్యం కావాలంటే ఇతరులతో సఖ్యంగా ఉంటే వారి సహకారం అందుతుంది. గ్రూప్‌లో ఉన్న వారితో కలిసి ఉండటం వల్ల పని విషయంలో ఏ విషయంలో ఒకరి అభిప్రాయాలు ఒకరు పంచుకోవడం. ఒకరి ఆలోచనలో ఒకరికి చెప్పుకోవడం వల్ల పనిలో లోపాల్ని సరిచేసుకోవచ్చు. పాజిటివ్‌గా వాటిని స్వీకరించవచ్చు. అప్పుడే ఎలాంటి ఒత్తిడి లేకుండా పనిని పూర్తిచేయగలుగుతాం.

ఉద్యోగుల మధ్య మంచి సంబంధాలు నెలకొనాలంటే సంస్థలు తమ వంతుగా కృషి చేస్తే మంచి వాతావరణం ఏర్పడుతుంది. ఉద్యోగులకు కొన్నిసార్లు ఉత్సాహపరిచే కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే వారు పని ఒత్తిడిన అధిగమించి హుషారుగా ఉండగలుగుతారు. ఆటలు, పాటలు, డిబేట్స్ వంటి ఇందుకు దోహదం చేస్తాయి.



**చెలి చిట్కా**

★ కర్పూరం దగ్గుకు, కలరాకు బాగా పనిచేస్తుంది.

★ గాట్లు, దెబ్బలు, కోతలకు తేనె పూస్తే త్వరగా గాయాలు నయమవుతాయి.

# అల్లా అచ్చా కరేగా!

అల్లా అచ్చా కరేగా! ఎంతటి మహనీయుడైనా చేసే అజ్ఞానపు పని అంటూ ఉంటే తన గురువును గూర్చి రాయటమే. ఇది సాయిబాబా విషయంలో అందరకూ అనుభవమవుతున్న యదార్థ విషయం. సాయిబాబా గత శతాబ్దపు విలక్షణమూర్తి. ఈ శతాబ్ధిలో గూడా మహామహిమాన్వితులుగా విశ్వఖ్యాతిని, భక్తి ప్రేమలను పొందిన కారుణ్యమూర్తి, ప్రజల మనిషి. మనిషికి ఎన్ని జన్మలో అన్ని కథలను తన చుట్టూ అల్లుకున్నాడు. అల్లింప చేసుకున్నాడు. అదంతా ఒక సాలెగూడు లాంటిదే. ఆ గూటిలో ఒక్కొక్కదారం ఒక్కొక్క జన్మ. ఆ జన్మలో మనమందరమూ ఉంటాము. అయితే తన స్వభావానికి తగిన కథ అది చూపే మార్గాన్ని పాటిస్తే చాలు. సాయినాథుని అసాధారణ లక్షణాలలో ఒకటి అందరకూ ఎల్ల వేళలా అందుబాటులో ఉండటం. రాత్రింబవళ్లు అందరిపై శ్రద్ధ చూపేవాడాయన. ఈ శ్రద్ధను మానవులకే పరిమితం చేయలేదు. సర్వప్రాణులకు, తన ప్రేమను పంచి ఇచ్చాడు. గురువులకు, దైవానికి సేవ చేసే శిష్యులున్నారు, భక్తులున్నారు. కానీ సాయి వైఖరే వేరు. సేవకుడంటే, శిష్యుడంటే సాయిలాగా ఉండాలనే ముద్ర ఎన్నటికీ చెరిగిపోదు ప్రజల మనస్సు నుండి. మహారాజంతటి సంపాదనతో భిక్ష మెత్తుకు తిరిగే సాయి చేష్టల నుండి అమృత బిందువులను సేవించవచ్చు. చిరిగిన కఫ్నీని, కుట్టుకుని వేసుకునే పేదరికంతో బ్రతికినా చాలు అదీ భగవానుడు ఇచ్చిందనే తృప్తే ఉంటే ఈ విశాల విశ్వమూ మనదే అవుతుంది అని రుజువు చేసిన యుగపురుషుడు సాయి. తన జీవితం ద్వారా ఒకరిపట్ల మరొకరు ద్వేషం పెంచుకోనట్లు, ఒకరినొకరు ప్రేమించుకోవటానికి దోహదం చేసిన మతాతీతుడు. సాయి భగవంతుడే. భగవంతుని అవతారాల్లో దేని పరమార్థం దానికుంది. కానీ, సాయి అవతారంలోని పరమార్థం విశ్వాన్ని శుభ్ర మార్గంలో నడపటం ఒకటి మాత్రమే. నేడు ఈ విశాల విశ్వంలో 'శ్రీ సచ్చిదానంద సమర్ధ సద్గురు సాయినాథ్ మహారాజుకు జై' అనే ధ్వని వినిపించని క్షణం ఉండదు. శ్రద్ధ, సబూరిలుంటే అడుగడుగునా కాదు, అణువణువునా దర్శనమిస్తాడు సాయి.

**నమామీశ్వరం సద్గురుం సాయినాథం!**

**- ఎం.పి.సాయినాథ్**



# పోషకాల పైన్‌ఆపిల్

యూరోపియన్లు ఏ పండునైనా ఆపిల్ అని పిలిచేవారట. ఇది చూడ్డానికి పైన్ చెట్టు కోన్స్‌లా కనిపించడంతో పైనాపిల్ అని పిలవడం మొదలు పెట్టారు. చిన్న పొదలాంటి మొక్కకు కాసే ఈ పైనాపిల్ పుట్టింది దక్షిణ అమెరికాలోనే అయినా తర్వాత అన్ని దేశాలకీ పాకింది. పోషకాల విలువలు తెలుసుకుని అన్ని ప్రాంతాల్లోనూ తినడం మొదలు పెట్టారు. ఇప్పుడు కోస్టారికా, ఫిలిప్పీన్స్ దేశాలు అత్యధికంగా అనాసల్ని పండిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేస్తున్నాయి. మన దేశంలోనూ వీటిని ఎక్కువ మొత్తంలో సాగు చేస్తున్నారు. మనకు కనిపించే సాధారణ పైనాపిల్‌తోపాటు ప్రపంచ వ్యాప్తంగా వందల రకాలున్నాయట. అందులో చెప్పుకోదగ్గ వెరైటీలూ చాలానే ఉన్నాయి. గులాబీ రంగులో మెత్తటి గుజ్జుతో నోరూరించే పింక్ పైనాపిల్ నోటికీ కొత్తరుచిని అందిస్తుంది. కమ్మటి వాసనలతో నోరూరిస్తుంది. పండ్లరసాలూ, స్మూతీల్లో ఎక్కువగా వాడే ఈ పింక్గ్లో పైనాపిల్‌ని ప్రత్యేకంగా జన్యుమార్పిడి చేసి పండించారు. పండును పసుపు రంగులోకి మార్చే ఎంజైమ్‌ను పనిచేయకుండా చేయడం ద్వారా ఈ గులాబీ రంగు పైనాపిల్ జాతిని సృష్టించారట. దీంతోపాటు ఎర్రటి రంగుల్లో ఆకర్షించే ఎన్నో రకాలున్నాయి. వాటిల్లో రెడ్ స్పానిష్ పైనాపిల్ ఆకారమూ, పరిమళమూ అందరికీ నచ్చేస్తాయి. కోస్టారికాలో పండ్ల అలంకరణ కోసం కెంపు రంగులో మెరిసే రూబీగ్లో పైనాపిల్ ఎక్కువగా పెంచుతుంటారు. ఇవే కాదు, ఐస్‌క్రీమ్‌లా తెల్లటి గుజ్జుతో ఉండే షుగర్‌లోఫ్ పైనాపిల్ బయటనుంచి మామూలు వాటిలానే కనిపించే పండును కోయగానే మాత్రం గుజ్జు రంగు వేరుగా ఉంటుంది. నోట్లో పెట్టుకోగానే దాని తియ్యటి రుచి మరింత ఆశ్చర్యపరుస్తుంది. నిజానికి పైనాపిల్‌ని కోయడమంటే ఒక పెద్ద పని. ముక్కలు చేస్తే గానీ అసలు నోట్లో పెట్టలేం. కానీ బోగర్ అనాసని మాత్రం అడుగు తీసేసి, సీతాఫలం పండులా ఒలుచుకుంటూ తినేయొచ్చు. ఏ ముక్కకాముక్కలా వచ్చే దీన్ని స్నాక్ పైనాపిల్‌గా పిలుస్తారు. ఎన్నో ఏళ్లుగా జపాన్‌లో ఈ పండ్లను సాగు చేస్తున్నారు. అరచేతిలో ఓ అయిదారు పట్టేంత పరిమాణంలో ఉండే బుల్లి పైనాపిల్స్ తోలు తీసేసి ఉన్న పళంగా అలా తినేయొచ్చు.



# సెలవులు వికాసానికి నెలవులు



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**వ్యథ**

ప్రశ్న : **మాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. పాప ఏడు, బాబు అయిదవ తరగతి చదువుతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే పూర్తిచేసిపై తరగతులకు వెళుతున్నారు. వేసవి సెలవులు ఇచ్చారు. కాబట్టి వారిద్దరిని మా పల్లెకు పంపుదామని భావిస్తున్నాను. అక్కడ మా అత్త, మామ ఉన్నారు. సెలవుల్లో మా ఆడపడుచు, మరిది పిల్లలు కూడా అక్కడికి వెళుతున్నారు. అయితే మా వారు అందుకు సమ్మతించలేదు. ఆయన ఒక ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగి. నేను డిగ్రీ కళాశాలలో బాటనీ లెక్చరర్‌గా పనిచేస్తున్నాను. మా ఆడపడుచు భర్త, మా మరిది చిన్న ఉద్యోగులు. పైగా పల్లెటూరులో చదువు సాము రాని వారు ఎక్కువగా ఉంటారని, అలాంటి వారి మధ్య రెండు మూడు వారాలు గడిపితే మా పిల్లలు పాడైపోతారని మా వారి వాదన. పల్లెలో మా పిల్లలకు వారి తాతయ్య ఈత, సైకిల్ నేర్పుతానని చెప్పారు. అయితే ఆ రెండు మేమున్న నగరంలోనే నేర్పించవచ్చని మా వారు అంటున్నారు. మా పిల్లలు ఇద్దరు పల్లెకు పోవాలని ఉత్సాహపడుతున్నారు. పల్లెలో బూతులు నేర్చుకుంటారని, ఉన్న మతి పోతుందని మా వారు అంటున్నారు. ఇక్కడే ఉంచుకుని పై తరగతి పుస్తకాలు చదివిస్తే వచ్చే ఏడాది మంచి మార్కులు వస్తాయని అంటున్నారు. మా ఇద్దరి వాదన విన్న పిల్లలు కొంత బాధపడి, వారి నాన్నను బ్రతిమిలాడితే మనసు కరిగి వారం రోజులు అనుమతి ఇచ్చారు. అయితే వారితో పాటు నేను కూడా వెళ్లి వారిని బయట తిరక్కుండా చూడాలని కండిషన్ పెట్టారు. అయితే అక్కడి నుంచి మా పుట్టింటికి వెళ్లి మరో వారం ఉండి వస్తానంటే ససేమిరా అంటున్నారు. మాది మరీ చిన్న పల్లెటూరు కావడమే అందుకు కారణం. మా వారి అభిప్రాయం తప్పని నా భావన. తాను పుట్టి, పెరిగిన ఊరు, అక్కడి మనుషులు, వాతావరణంపట్ల ఆయన ప్రతికూలంగా మాట్లాడటం నాకు నచ్చలేదు. దీనిపై మీ అభిప్రాయం చెప్పండి.**

**- ఒక సోదరి, హైదరాబాద్**

**జవాబు :** అమ్మా! వేసవి సెలవులు పిల్లల వికాసానికి నెలవులు అన్నది నిపుణుల అభిప్రాయం. పిల్లల సమగ్ర అభివృద్ధికోసం సెలవులను వాడుకోవడం మంచిది. పిల్లలను పంజరంలో చిలుకలు లాగ పెంచకూడదు. సమాజం, ప్రకృతితో మమేకం చేయడం ద్వారా వారిలో దాగి ఉన్న సామర్థ్యాలు, నైపుణ్యాలు బయటికి వస్తాయి. నగరాలలోని సిమ్మింగ్‌పూల్స్ లో ఈత నేర్చుకోవడం కంటే పల్లెల్లోని బావులు, చెరువుల్లో ఈత నేర్చుకోవడం వల్ల ఎక్కువ ఆనందం, ఆత్మవిశ్వాసం సొంతం అవుతుంది. పల్లెల్లో నాగరికత తక్కువగా ఉన్నప్పటికీ సంస్కారం, అభిమానం, స్నేహస్వభావం, సేవ, సహకారంలాంటివి బాగా ఉంటాయి. మనిషి సామాజిక జీవి. సమాజంలోని అన్ని వర్గాలు, ప్రాంతాలపట్ల అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యం. ఇటీవల మనం చూస్తున్న పలు వార్తల్లో పల్లెల్లో నుంచి ఉన్నతస్థాయికి ఎదిగిన అనేక మంది కనిపిస్తున్నారు. గొర్రెల కాపరి పిల్లలు, రైతుబిడ్డలు, పేదవారు, కానిస్టేబుల్ స్థాయి నుంచి సివిల్స్ పాసైన వారె వార్తలు వెలుగుచూస్తున్నాయి. కాబట్టి పల్లెల పట్ల చులకన భావం తగదు. నిజానికి భారతదేశం పల్లెల్లో ఉంది. మన జీవనం పల్లె ప్రజలు, రైతులుపై ఆధారపడే ఉంటుంది. నగరాలలో ఉన్న కొందరు పిల్లలకు బియ్యం, పాలు, పెరుగు, నెయ్యి లాంటివి ఎలా వస్తాయో కూడా తెలియదు. కొద్దిరోజులు పల్లెల్లో ఉంటే అన్ని విషయాలు పిల్లలకు తెలుస్తాయి. పల్లెలకు వెళ్లే అవకాశం లేని వారు పట్టణాలు, నగరాలలోని వేసవి శిక్షణా శిబిరాల ద్వారా పిల్లల్లో సామర్థ్యాలు పెంచి వికాసం కల్పించడం మం చిది. పిల్లలను కేవలం చదువులకే పరిమితం చేయడం మంచిదికాదు. కాబట్టి మీ వారితో సున్నితంగా చర్చించి, ఒప్పించి, మెప్పించి పిల్లల వికాసానికి తోడ్పడండి.



# సీమలో రైలు మార్గం పనులు

## - తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే రైళ్లు దారిమళ్లింపు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 30,ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్,గుంతకల్లు/గుత్తి-ధర్మవరం సెక్షన్‌లో జరుగుతున్న రెండో దశ రైల్వే భద్రత,సాంకేతిక పనుల కారణంగా రాయలసీమ మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే మరికొన్ని రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

దారిమళ్లించిన రైళ్లు : మే 10,17వ తేదీల్లో కాచిగూడ నుంచి మధురైకు బయలుదేరి, మే 4,11తేదీల్లో మధురై నుంచి కాచిగూడకు బయలుదేరే నెంబర్ 22715/16 ఎక్స్‌ప్రెస్‌లను డోన్,రేణిగుంట,తిరుపతి పాకాల మీదుగా మళ్లించారు. మే 15నుంచి 20వరకు హుబ్లీ నుంచి మైసూర్‌కు, మే 11నుంచి 17వరకు మైసూర్ నుంచి హుబ్లీలకు బయలుదేరే నెంబర్ 16591/92హంపి ఎక్స్‌ప్రెస్‌లను బళ్లారి,రామదుర్గం, చిక్ జాజూర్, యశ్వంత్‌పూర్‌ల మీదుగా మళ్లించారు. మే 12న యశ్వంత్‌పూర్ నుంచి గోరఖ్‌పూర్‌కు బయలుదేరే నెంబర్ 12592ఎక్స్‌ప్రెస్‌ను యశ్వంత్‌పూర్,చిక్ జాజూర్, బళ్లారి, గుంతకల్లు బైపాస్,రాయచూరుల మీదుగా, మే 14న హౌరా నుంచి యశ్వంత్‌పూర్‌కు బయలుదేరే నెంబర్ 22831ఎక్స్‌ప్రెస్‌ను డోన్, గుంతకల్లు, బళ్లారి మీదుగా, మే 16,12తేదీల్లో బెంగళూరు నుంచి అజ్మీర్‌కు బయలుదేరే నెంబర్ 16532 అజ్మీర్ ఎక్స్‌ప్రెస్, మే 12న అజ్మీర్ నుంచి బెంగళూరుకు బయలుదేరే నెంబర్ 16531అజ్మీర్ ఎక్స్‌ప్రెస్‌లను యశ్వంత్‌పూర్,చిక్ జాజూర్,బళ్లారి,హుబ్లీ మీదుగా మళ్లించారు. మే 14న భగత్‌కికోఠి(జోధ్‌పూర్)నుంచి బెంగళూరుకు బయలుదేరే నెంబర్ 16533ఎక్స్‌ప్రెస్‌ను బళ్లారి, రాయదుర్గం,చిక్ జాజూర్,యశ్వంత్‌పూర్‌ల మీదుగా, మే 16న సాయినగర్ షిర్డీ నుంచి చెన్నై సెంట్రల్‌కు బయలుదేరే నెంబర్ 22602ఎక్స్‌ప్రెస్‌ను గుత్తి,రేణిగుంట మీదుగా మళ్లించారు. మే 8,15తేదీల్లో బెంగళూరు నుంచి గౌహతి, మే 5,12తేదీల్లో గౌహతి నుంచి బెంగళూరులకు బయలుదేరే నెంబర్ 00635/36పార్సిల్ ప్రత్యేక రైళ్లను జోలార్‌పేట్,రేణిగుంట, గూడూరు,విజయవాడల మీదుగా మే 13న తుగ్లక్‌బాద్ నుంచి యశ్వంత్‌పూర్‌కు బయలుదేరే నెంబ్00640పార్సిల్ ప్రత్యేక రైలును గుంతకల్లు బైపాస్,బళ్లారి,యశ్వంత్‌పూర్ మీదుగా మళ్లించారు.

# క్రీడాకారులకు హారిజంటల్ రిజర్వేషన్ - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు 3% హారిజంటల్ రిజర్వేషన్ కల్పిస్తుందని ఏపీ క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. రాత పరీక్షలు లేకుండా ఉద్యోగాలు. మెగా డీఎస్సీ లో 421 ప్రభుత్వ పాఠశాల ఉద్యోగాలు క్రీడా కోట కింద భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు.బుధవారం ఆయన శాప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగాలు అందుబాటులో ఉన్న విద్యా సంస్థలు జిల్లా పరిషత్, మండల పరిషత్ మునిసిపాలిటీ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, ఎపి రెసిడెన్షియల్ విద్యా సంస్థలు ఎపి మోడల్ స్కూల్స్ సోషల్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాలు. ఆన్‌లైన్ దరఖాస్తు తేదీలు మే 2 -మే 31. రాత పరీక్షల అవసరం లేకుండా సీనియర్ క్రీడా విభాగం మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తోందన్నారు.

జిల్లా స్థాయి స్క్రీనింగ్ కమిటీ రాష్ట్ర స్థాయి ఫైనల్ కమిటీల ద్వారా తుది జాబితా ఆమోదించడం జరుగుతుందని తెలిపారు.

# రాష్ట్రంలో విద్యార్థులకు వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యం: మంత్రి నారా లోకేష్

## యువతకు నైపుణ్యాభివృద్ధి, సాధికారతకు యునిసెఫ్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం




లోకేష్ సమక్షంలో యువతకు నైపుణ్యాభివృద్ధి, సాధికారతకు యునిసెఫ్ ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఎంవోయూ చేసుకున్న దృశ్యం

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్యాభివృద్ధితో పాటు సాధికారత కల్పించేందుకు యునిసెఫ్‌తో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ఏపీ ప్రభుత్వం, యునిసెఫ్ 3 ప్రధాన యువశక్తి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్ఎస్ డీసీ, యునిసెఫ్ యువాహ్ ప్రతినిధులు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా యునిసెఫ్, ఏపీఎస్ఎస్ డీసీ పరస్పర సహకారంతో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ యూత్ హబ్, పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ కార్యక్రమాలను అమలుచేయనున్నారు. ఇంటికో వ్యాపారవేత్త, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు ఇవి ఎంతగానో తోడ్పాటును అందించనున్నాయి. యువతలో నవీన ఆవిష్కరణలు, ఇంక్లూజన్, స్థిర జీవనోపాధి అవకాశాలను పెంపొందించనున్నాయి. యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ ద్వారా పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ అభ్యసించే 2 లక్షల మంది యువతకు వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఉద్యోగ సృష్టి, సమస్యల పరిష్కార నైపుణ్యాలను అందించేందుకు యూనిసెఫ్ గ్లోబల్ గిశిళీబిగీగి ఫ్రేమ్‌వర్క్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నారు. యూత్ హబ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ నైపుణ్యం పోర్టల్‌తో అనుసంధానించిన బహుభాషా డిజిటల్ వేదిక ద్వారా యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, వాలంటీర్‌షిప్ అవకాశాలను కల్పిస్తారు. పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ కార్యక్రమం ద్వారా 15 నుంచి 29 సంవత్సరాల మధ్యగల యువతకు ఉచితంగా అంతర్జాతీయ స్థాయిలో డిజిటల్, ప్రొఫెషనల్ నైపుణ్య శిక్షణను అందిస్తారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, యునిసెఫ్ ఏపీ, కర్ణాటక, తెలంగాణ ఫీల్డ్ ఆఫీస్ సీఎఫ్ వో జిలాలిమ్ బిర్హాను టఫెస్సే, ఫీల్డ్ ఆఫీస్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మురళీకృష్ణ మదమంచి, యూనిసెఫ్ ఇండియా అడాలసెంట్ అండ్ యూత్ డెవలప్ మెంట్ స్పెషలిస్ట్ మానస ప్రియా వాసుదేవన్, స్టాక్ హోల్మ్ డిజిటల్, ఏఐ, స్ట్రాటజీ, ఆఫీస్ ఆఫ్ ఇన్నోవేషన్ కన్సల్ టెంట్ రవితేజ బాలే, ఏపీ కర్ణాటక, తెలంగాణ యునిసెఫ్ ఫీల్డ్ ఆఫీస్ ఇన్నోవేషన్ కన్సల్ టెంట్స్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబు దృష్టికి ఆర్డీటి ఎఫ్.సి.ఆర్.ఎ అంశం

## సిఎంని కలిసి వివరించిన ఎమ్మెల్యేలు కాలువ, పరిటాల సునీత, ఇతర ఎమ్మెల్యేలు



సీఎంకు ఆర్డిటిపై వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యేలు

**అనంతపురం, ఏప్రిల్ 30(ప్రభాతవార్త బ్యూరో)** గత కొన్ని రోజులు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆందోళన కల్గిస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్(ఆర్డీటీ) ఎఫ్.సి.ఆర్.ఏ అంశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు వెళ్లింది. రాష్ట్ర ప్రభుత్వ విప్ , రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మాజీ మంత్రి ,రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఇతర ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు( కళ్యాణ్ దుర్గం), దగ్గుబాటి ప్రసాద్(అనంతపురం అర్బన్), బండారి శ్రావణి (సింగనమల)లు విజయవాడలో బుధవారం ముఖ్య మంత్రిని కలి శారు. జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్య మంత్రి కార్యాలయానికి వెళ్లి.. ఆర్డీటీ సంస్థకు విదేశీ నిధులు ఆగడం వలన తలెత్తే ప్రమాదం గురించి సీఎంకు వివరించారు. జిల్లాలో విద్య, వైద్యం, క్రీడలు, ఇతర సంక్షేమ, అభివృద్ధి కోసం ఆర్డీటీ ఎంతో చేస్తోందని ఎమ్మెల్యేలు కాలువ, పరిటాల సునీత, సురేంద్ర, శ్రావణి, ప్రసాద్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ సంస్థ కార్యకలాపాలు ఆగితే వేలాది కుటుంబాలు ఇబ్బంది పడుతాయని అంతేకాకుండా 3వేల మంది ఉద్యోగాలు కోల్పోతారని కాలువ శ్రీనివాసులు తెలిపారు. చాలా కుటుంబాలు ఆర్డీటీ మీద ఆధారపడ్డారని.. ప్రస్తుతం పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించే పథకం కూడా ఆగిపోతుందన్నారు. మొత్తం అన్ని అంశాలు విన్న ముఖ్యమంత్రి చంద్రబాబు..ఆర్డీటీ గురించి నాకు కూడా బాగా తెలుసునని.. నిస్వార్థంగా సేవలందించే ఆ సంస్థకు నిధులు ఆగకుండా చూస్తామన్నారు. దీనిపై కేంద్రానికి లేఖ రాయడంతో పాటు వ్యక్తిగతంగా కూడా మాట్లాడుతామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అంతే కాకుండా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ద్వారా మీరంతా ఢిల్లీలో హోం మంత్రి అమిత్ షాని కలిసి పరిస్థితిని వివరించాలన్నారు. ఆర్డీటీని మరోసారి ఎఫ్.సి.ఆర్.ఏ కోసం దరఖాస్తు చేసుకోవడమా లేక మరో మార్గమా అన్నది చూడాలన్నారు. అప్పటి వరకు ఆర్డీటీ నిధుల వినియోగానికి ఎలాంటి ఆటంకం లేకుండా చూస్తామని ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇచ్చినట్టు కాలువ శ్రీనివాసులు తెలిపారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఆర్డీటీ సేవలు ఎప్పటిలానే కొనసాగుతాయని.. ఇందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కూడా ఈ విషయంలో చాలా సానుకూలంగా ఉన్నారని.. ఇదే అంశంపై పరిటాల శ్రీరామ్ గతంలో రెండు సార్లు ఢిల్లీ వెళ్లి మాట్లాడారన్నారు. త్వరలోనే అందరూ మంచి వార్త వింటారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# వ్యవసాయ విద్యకు పూర్తి స్థాయిలో ప్రోత్సాహం : మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, ఏప్రిల్ 30,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయ విద్యకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోందని రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి కింజరపు .అచ్చెన్నా యుడు తెలిపారు. వ్యవ సాయ విద్యను నాలుగు గోడల మధ్య కాకుండా పంట పొలాల్లో నేర్చుకోవాలన్నారు. గ్రామీణ రైతాంగంతో విద్యార్థులు మమేకం కావాలని సూచించారు. గ్రామీణ జీవన విధానంపై అధ్యయనం చేయాలన్నారు. వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ, మత్స్య, ఆక్వా ఉత్పత్తుల్లో వస్తోన్న మార్పులు, సమస్యలపై దృష్టి సారించాలని కోరారు లాం క్షేత్రంలో ఆచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డైమండ్ జూబ్లి ఉత్సవాలు సందర్భంగా ఆయన కీలక ప్రసంగం చేసారు. ఈ ఉత్సవాలకు తొలిరోజు మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారైనట్లు ఏపీ వ్యవసాయశాఖ కమిషనర్ కార్యాలయంలో ఒక సమాచార పత్రంలో వివరించారు.. ఉత్సవాల్లో మంత్రి వ్యవసాయ ప్రదర్శనను ప్రారంభించారు. పైలాన్‌ను, విశ్వవిద్యాలయం సావనీర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుమారు 150 వరకు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల స్టాళ్లు, విశ్వవిద్యాలయాల స్టాళ్లు, ప్రైవేట్ ఇండిస్టీ నుంచి స్టాళ్లు ఏర్పాటు చేసి వ్యవసాయ సాంకేతికతకు సంబంధించిన ఆధునిక టెక్నాలజీని పరికరాలను ప్రదర్శనలో ఉంచారు. ఉపకులపతి డాక్టర్ ఆర్ శారద జయలకీ దేవి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రపంచంలో అన్ని రంగాల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన స్థానాల్లో ఉన్నారని కొనియాడారు. వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి బి రాజశేఖర్ ,వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు, ఎమ్మెల్యేలు ఏలూరు సాంబశివరావు, బి. రామాంజనేయులు, అలపాటి రాజేంద్రప్రసాద్, నాబార్డు మాజీ చైర్మన్ చింతల గోవిందరాజులు తదితరులు ప్రసంగించారు. మంగళవారం ఉదయం జరిగిన సాంకేతిక సదస్సుకు పలువురు సీనియర్ సైంటిస్టులు, విశ్వవిద్యాలయం మాజీ వైస్‌ఛాన్సలర్లు హాజరయ్యారు. రానున్న కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, వాతావరణ అనుకరణాల నీటిపారుదల వినియోగం, నిర్వహణ, ప్రకృతి వ్యవసాయం, వినూత్న పరిశోధనలపై దృష్టి సారించాలని సూచించారు. 1964 నుంచి ఇప్పటి వరకుసాధించిన ప్రగతి, పరిశోధనలపై చర్చించారు. వైస్‌ఛాన్సలర్ శారద జయలక్ష్మీదేవి నివేదికను సమర్పించారు. కేంద్ర వ్యవసాయ ధరల నిర్ణాయక సంస్థ నుంచి డాక్టర్ విజయపాల్ శర్మ, రైతు సాధికారిక సంస్థ వైస్ చైర్మన్ విజయకుమార్, అగ్రిమిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ ఉన్నారు.

# ప్లేఆఫ్స్ నుంచి సిఎస్కే ఎస్కేప్

## లోపాలను సరిదిద్దుకోని టీమ్

## చెన్నై దుస్థితికి కారణాలెన్నో



**న్యూఢిల్లీ:** ఈ ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) ప్రస్థానం దాదాపుగా ముగిసినట్లే, ఐదుసార్లు చాంపియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్ లోనూ తడబాటు చూపిస్తోంది. 2023 లో చివరిసారిగా చాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు గతేడాది ఐదో స్థానంలో నిలిచి, త్రుటిలో ప్లే ఆఫ్ చాన్స్ పోగొట్టుకుంది. గతేడాది జరిగిన మెగా వేలంలో కొత్తజోష్‌తో కనిపించిన సీఎస్కే ఆ జోరును ఈ టోర్నీలో చూపించడంలో విఫలమైంది. ఇప్పటికే 7 ఓటము లతో -1.302 నెట్ రన్ రేటుతో అట్టడుగున 10వ స్థానంలో నిలిచిన సీఎస్కే మిగతా 5 మ్యాచ్‌ల్లో (ఈ నెల 30న పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌తో సహా) పరువు కోసం బరిలోకి దిగనుంది. తొలిసారి సొంతగడ్డపై 4 మ్యాచ్‌లు ఓడిపోయింది. ఇప్పటివరకు తొమ్మిది మ్యాచ్‌లు ఆడి, కేవలం రెండింటిలోనే గెలిచింది. ఏడు మ్యాచ్‌ల్లో ఓడిపోయి, ప్లే ఆఫ్ అవకాశాలను క్లిష్టం చేసుకుంది. అద్భుతం జరిగితేనే చెన్నై ప్లే ఆఫ్స్‌కు చేరుకునే అవకాశముంది. ఈ దుస్థికి గలకారణాలను, లోపాలను అధిగమించడంలో సైతం ఘోరంగా విఫలమైంది. ఇక వేలంలో సరైన ఆటగాళ్లను తీసుకోక పోవడంతోనే సీఎస్కే ఓటమిపాలైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై తాజాగా ఆ జట్టు కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ కూడా వ్యాఖ్యానిం చాడు. టోర్నీ ఆరంభంలో సరైన ఆటగాళ్లను పిక్ చేయక పోవడం తోనే ఓటములు ఎదురయ్యాయని వాపోయాడు. కొత్త ఆటగాళ్లు సైతం సూపర్ ఫ్లాప్ అయ్యారు. ఈ సీజన్ లో దేశవాళీ సినియర్ ప్లేయర్లయిన రాహుల్ త్రిపాఠి, దీపక్ హుడా, విజయ్ శంకర్ లను తీసుకుంది. అలాగే రవిచంద్రన్ అశ్విన్ కూడా పునరాగమనం చేశాడు. వీరంతా సత్తా చాటడంలో విఫలమయ్యారు. ఏ ఒక్కరూ తమ దైన శైలిలో మ్యాచ్ విన్నింగ్స్ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. వరుస ఓటములు ఎదురైనా కొత్త ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వకపోవడం కూడా ప్రభావం చూపించింది. అంతా అయిపోయాక, షేక్ రషీద్, ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రెవిస్ లాంటి ఆటగాళ్లను చాన్స్ లివ్వడం, వాళ్లు నిరూపించుకోవడం అంతా చూశారు. సరైన గేమ్ ప్లానింగ్ లేకపోవడంతోనే సీఎస్కే ఓటమి పాలైంది. ఇక ఈ ఐపీఎల్ సీజనులో చెపాక్ కోట దాదాపు బద్దలైనట్లే. సొంతగడ్డపై అత్యంత బలమైన జట్లలో సీఎస్కే ఒకటి, దశాబ్దానికి పైగా కొన్ని జట్లు అక్కడ విజయం సాదించలేక పోయాయి. అయితే సీజన్ లో మాత్రం ఈ రికార్డుకు చెల్లు చీటీ పడింది. 17 ఏళ్ల తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, 15 ఏళ్ల తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్, 12 ఏళ్ల తర్వాత సన్ రైజర్స్ హైదరాబాద్ చేపాక్ లో తొలి విజయం సాదించి, చెన్నై కోటను బద్దలు కొట్టాయి. ఇక ఈ సీజన్ లో గాయాలతో సతమతమవడం కూడా జట్టును దెబ్బ తీసింది. గాయంతో రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ దూరమవ్వడం, మోకాలి గాయంతోనే తాజా కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఆడటం, విదేశీ ప్లేయర్లు రచిన్ రవీంద్ర, డేవన్ కాన్వే, శామ్ కరన్ విఫలం కావడం దెబ్బ తీసింది. ఇక ఇప్పటికే ఏడు మ్యాచ్ లు ఓడిన చెన్నై, మిగతా 5 మ్యాచ్ ల్లో విజయం సాధిస్తే, ఏదైనా చిన్న అవకాశం ఉండొచ్చు. అయితే దానికి చాలా సమీకరణాలు కలిసి రావాలి. ఏదేమైనా అసలు తప్పు ఎక్కడ జరిగిందో విశ్లేషించుకుని, తర్వాత ఏడాది బలంగా రావాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## బాక్సింగ్‌లో మరో 21 స్వర్ణ పతకాల కోసం భారత్‌కు అర్హత

### ఇప్పటికే ఖాయమైన 43 పతకాలు



**న్యూఢిల్లీ:** జూనియర్ ఆసియా బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో ఇండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. జోర్డాన్‌లో జరుగుతున్న జూనియర్ ఆసియా చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు దుమ్ము రేపుతున్నారు. ఆరుగురు మహిళలు సహా మొత్తం ఏడుగురు బాక్సర్లు అండర్17 ఫైనల్స్‌లో అడుగుపెట్టారు. ఈ చాంపియన్‌షిప్‌లో భారత్ ఇప్పటికే 43 పతకాలు ఖాయం చేసుకుంది. తాజాగా అండర్15, అండర్17 విభాగాలలో మరో 21 మంది బాక్సర్లు స్వర్ణం కోసం అర్హత సంపాదించి తలపడనున్నారు. అలాగే అండర్ 17 మహిళల కేటగిరీలో అహాన శర్మ (50కిలోలు), ఖుషీచంద్ (44 -46కిలోలు), జనత్ (54కిలోలు), సిమ్రన్‌జీత్ కౌర్ (60కిలోలు), హరిస్కా (63కిలోలు), అన్షిక (80+కిలోలు) ఫైనల్లో ప్రవేశించారు. పురుషుల అండర్ 17 కేటగిరీలో దేవాన్ష్ (80కిలోలు) పసిడి పతక పోరుకు చేరాడు. అలాగే అండర్-17లో మరో ఏడుగురు బాక్సర్లు ఫైనల్‌కు అర్హత సాధించారు. ఇందులో ఆరుగురు మహిళా బాక్సర్లు కూడా ఉన్నారు. దీంతో అండర్-17, అండర్ 15 కేటగిరీలో మొత్తం 21 మంది బాక్సర్లు బంగారు పతకాల వేటలో ఉన్నారు. అండర్-17 మహిళల కేటగిరీలో అహనా శర్మ (50 కేజీలు), అక్మరల్ అమంట్రెవా (కిర్గిస్తాన్)పై నాకౌట్ విజయం సాధించి ఫైనల్లోకి అడుగుపెట్టింది. ఖుషి చాంద్ (44-46 కేజీ) 3-2తో ఒలెక్సాండ్రా చెరెవాటా (ఉక్రెయిన్)పై గెలవగా, జన్నత్, సిమ్రన్జీత్ కౌర్, హర్సికా, అన్షిక తమ ప్రత్యర్థులపై తిరుగులేని విజయాలు సాధించి టైటిల్ ఫైనల్‌కు అర్హత సాధించారు. మెన్స్ అండర్-17లో దేవాన్ష్ (80 కేజీ) 4-1తో ఎనుగుయెన్ ట్రోంగ్ టియెన్ (వియత్నాం)ను ఓడించి ఫైనల్లోకి ప్రవేశించాడు.

## ఇంగ్లండ్ మహిళా టీమ్ కెప్టెన్‌గా సీవర్ బ్రంట్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ మహిళల క్రికెట్ జట్టుకు కొత్త సారధిగా ఆల్ రౌండర్ నాట్ సీవర్ బ్రంట్ ఎంపికైంది. ఇటీవల కాలం లో ఇంగ్లండ్ జట్టు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేక పోవడం తో నాయకత్వ మార్పు అనివార్యమైంది. తొమ్మిదేళ్లుగా హీథ ర్ నైట్ ఇంగ్లండ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా, గత ఏడాది టీ20 ప్రపంచ కప్‌లో ఆ జట్టు గ్రూప్ దశలోనే ఇంటిదారి పట్టింది. ఇక ఆస్ట్రేలియాతో మూడు ఫార్మాట్లలో కలిపి 16 మ్యాచ్‌లు ఆడినా ఒక్క దాంట్లోనూ విజయం సాధించలేక పోయింది. దీంతో ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు హీథర్ నైట్ స్థానంలో మూడేళ్లుగా జట్టుకు వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న సీవర్ బ్రంట్‌కు పగ్గాలు అప్పగించింది. మూడు ఫార్మాట్లలోనూ బ్రంట్ ఇంగ్లండ్ మహిళల జట్టును నడిపించనుంది. కాగా 2013లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన బ్రంట్ ఇంగ్లండ్ జాతీయ జట్టు తరపున మూడు ఫార్మాట్లలో కలిపి 259 మ్యాచ్‌లు ఆడింది. ఈ సంర్భంగా సీవర్ బ్రంట్ మాట్లాడుతూ ఇంగ్లండ్ మహిళల క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక కావడం గర్వంగా భావిస్తున్నట్లు సీవర్ పేర్కొంది. జట్టును విజయవంతంగా నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించింది. జట్టు మెరుగైన ప్రదర్శనతో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేసింది.

## బ్యాడ్మింటన్ టోర్నీలో నాకౌట్ అవకాశం కోల్పోయిన భారత్



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ప్రపంచ మిక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ దిగ్గజాలు వైఫల్యం చెందారు. చైనాలో జరుగుతున్న ఈ మెగా ఈవెంట్‌లో భారత్ జట్టు వరుసగా రెండో పరాజయాన్ని చవిచూసి నాకౌట్ దశకు చేరుకునే అవకాశాన్ని కోల్పోయింది. ఈ టోర్నీలో క్వార్టర్స్ ఆశలను సజీవంగా నిలుపుకోవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్‌కు చుక్కెదురైంది. డెన్మార్క్‌లో జరిగిన గ్రూప్ డి తొలి లీగ్ మ్యాచ్‌లో 1-4తో ఓడిన భారత్ ప్లేయర్లు ఇండోనేషియా జట్టుతోనూ అదే వైఫల్యాలను కొనసాగించారు. దీంతో తాజాగా జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లోనూ 1-4తో ఓటమి పాలయ్యారు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో నెగ్గిన డెన్మార్క్, ఇండోనేషియా జట్లు గ్రూప్ డి నుండి నాకౌట్ దశకు అర్హత పొందాయి. ఇండోనేషియాతో జరిగిన పోటీలో మిక్స్‌డ్ డబుల్స్ తొలి మ్యాచ్‌లో ధ్రువ్ కపిలతనీ-షా క్రాస్టో ద్వయం 10 -21, 21-18, 21-19తో రెహాన్‌గ్లోరియాతో జరిగిన హోరాహోరీ పోరులో గెలిచి భారత్‌కు 10 ఆధిక్యం ఇచ్చారు. కానీ తర్వాత జరిగిన 4 గేమ్‌లలో భారత షట్లర్లు ఒక్క మ్యాచ్ కూడా గెలుచుకోలేదు. అలాగే మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు 12-21, 13-21తో పుత్రి కుసుమ వర్దిని చేతిలో ఓటమిపాలైంది.

కాగా పురుషుల సింగిల్స్‌లో మూడో మ్యాచ్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ 21-19, 14-21, 12-21తో జొనాథన్ క్రిస్టీ జోరుకు తలవంచాడు. మరోపక్క మహిళల డబుల్స్‌లో శ్రుతి-ప్రియామిశ్రా జంట 10-21, 9-21తో ల్యానీ నరటియా-సితి ఫాదియా జంట చేతిలో ఓటమి పాలైంది. ఐదో మ్యాచ్‌లో హరిహరన్-రూబన్ 20-22, 18-21తో షోహిబుల్-డానియల్ చేతిలో పరాజయం పాలయింది. పురుషుల డబుల్స్‌లో హరిహరన్ రుబాన్ 20 -22, 18-21తో ఫిక్రీమార్టిన్ ద్వయం జోరు ముందు నిలువలేకపోయింది.




# నేటి నుంచి మారుతున్న రూల్స్ ఇవే..

**ముంబై, ఏప్రిల్ 30:** దేశీయ మార్కెట్లు బుధవారం స్వల్ప నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ, భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు సూచీలపై ప్రభావం చూపించాయి. ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించడంతో ట్రేడింగ్ ఆద్యంతం సూచీలు తీవ్ర ఊగిసలాటకు గురై చివరికి స్వల్పంగా నష్టపోయాయి. ఉదయం 80,370 పాయింట్ల వద్ద ఉత్సాహంగానే ప్రారంభమైన సెన్సెక్స్ ఆరంభంలో కాసేపు లాభాల్లో పయనించింది. ఇంట్రాడేలో 80,525.61 గరిష్ట స్థాయికి

## ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణ

చేరింది. అయితే ఆ జోరు ఎంతో సేపు కొనసాగలేదు. ఇన్వెస్టర్ల లాభాలు స్వీకరణతో ఒత్తిడికి గురైన సూచి ఒక దశలో 79,879 కనిష్ట స్థాయికి పడిపోయింది. చివరికికాస్త తేరుకుని సెన్సెక్స్ 46.14 పాయింట్లు నష్టపోయి 80,242.24 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా అత్యల్పంగా 1.75 పాయింట్లు తగ్గి 24,334.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 47 పైసలు పెరిగి రూ.84.49గా



కొనసాగింది. మారుతి సుజుకీ, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు రాణించాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, టాటా మోటార్స్, ఎస్‌బిఐ వంటి షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. రియాల్టీ సూచి 2శాతం పెరగ్గా, మీడియా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీలు 2శాతం మేర నష్టపోయాయి.

**ముంబై, ఏప్రిల్ 30:** మే 1 నుండి అనేక పెద్ద మార్పులు జరగ బోతున్నాయి. ఇది మీ జేబుపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. బ్యాంకు ఖాతా నుండి ఎటిఎం లావాదేవీలు, వంట గ్యాస్ ధర వరకు ప్రతిదీ దానితో ముడిపడి ఉంది. అందువల్ల ఈ కొత్త నియ మాల గురించి మీరు ముందుగానే తెలుసుకోవడం ముఖ్యం. తద్వారా మీరు తరువాత ఎటువంటి సమస్యలను ఎదుర్కో వాల్సిన అవసరం లేదు. ఈ మార్పులు మీ లావాదేవీలు, సేవలను నేరుగా ప్రభా వితం చేస్తాయి. ఏటీఎం ఉపసం హరణ పరిమితి, బ్యాంక్ ఛార్జీలు, గ్యాస్ సిలిండర్ ధరలలో మార్పులు వంటివి. ఈ మార్పుల గురించి తెలుసుకుందాం. మే 1, 2025 నుండి ఏటీఎం నుండి డబ్బు విత్‌డ్రా చేయడంపై ఉచిత



లావాదేవీలపై పరిమితి ముగుస్తుంది. ఇప్పుడు మీరు ఏటీఎం నుండి డబ్బు తీసుకునే ప్రతిసారీ రూ.19 చెల్లించాలి. గతంలో ఈ రుసుము రూ. 17 ఉండేది. దీనితో పాటు, మీరు బ్యాలెన్స్ చెక్ చేస్తే, దీనికి కూడా రూ.7 రుసుము చెల్లించాలి. అయితే గతంలో రుసుము రూ.6 ఉండేది. మే 1, 2025 నుండి రైల్వే టిక్కెట్ బుకింగ్ నియ మాలలో కొన్ని మార్పులు ఉంటాయి. ప్రయాణికులు కొత్త వ్యవస్థ ప్రకారం సిద్ధంకావాలి. ఇక నుంచి వెయిటింగ్ టిక్కెట్లు జనరల్ కోచ్‌లలో మాత్రమే చెల్లుతాయి. మీరు స్లీపర్ కోచ్‌లో వెయిటింగ్ టికెట్‌తో ప్రయాణించలేరు.

దేశంలోని 11 రాష్ట్రాల్లో 'వన్ స్టేట్ వన్ ఆర్ఆర్‌బి' పథకం మే 1, 2025 నుండి అమలు చేయబడుతుంది. దీని అర్థం ప్రతి రాష్ట్రంలో అన్ని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు కలిసి ఒక పెద్ద బ్యాంకుగా ఏర్పడతాయి. దీనివల్ల బ్యాంకింగ్ సేవలు మెరుగుపడతాయి. కస్టమర్లకు గతంలో కంటే ఎక్కువ సౌలభ్యం లభిస్తుంది. ఈ మార్పు ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, గుజరాత్, జమ్మూ కాశ్మీర్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్‌లలో అమలు అవుతాయి. నెలా మొదటి తేదీన ఎల్‌పిజి సిలిండర్ ధరలను సమీక్షి స్తారు. ఈసారి కూడా మే 1న గ్యాస్ సిలిండర్ ధరను సమీక్షి స్తారు. మే 1 నుండి మీరు ఎఫ్‌డి, సేవింగ్స్ ఖాతా వడ్డీ రేట్లలో కూడా మార్పులను చూడవచ్చు.

## రోజూ 13,698 వాహనాల విక్రయం!

**ముంబై, ఏప్రిల్ 30:** వార్షిక ప్రాతిపదికన వృద్ధి 2-4 శాతానికి పరిమితమైనా, దేశీయ, విదేశీ మార్కెట్లలో అమ్మకాల దన్నుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్యాసింజర్ల వాహనాల విక్రయాలు 50 లక్షల మార్కును తాకే అవకాశం ఉందని క్రిసిల్ రేటింగ్స్ ఒక నివేదికలో వెల్లడించింది. అంటే రోజూ 13,698 వాహనాలు విక్రయిస్తారని అంచనా వేసింది. తద్వారా వరుసగా నాలుగో యేడాది రికార్డు అమ్మకాలు సాధించినట్లవుతుందని క్రిసిల్ రేటింగ్స్ పేర్కొంది. సాధారణం కన్నా మెరుగైన వర్షపాతం ఉంటుందనే అంచనాలతో గ్రామీణ ప్రాంతాలు కోలుకుంటే ఎంట్రీ-స్థాయి కార్లకు డిమాండ్ మెరుగుపడొచ్చని వివరించింది. ప్యాసింజర్ వాహనాల వృద్ధి ఈ ఆర్థిక సంవత్సరం 2-4శాతానికి పరిమితం కావచ్చు. కానీ కొత్త ఉత్పత్తులతో యుటిలిటీ వాహనాల (యువి) వృద్ధి 10 శాతం స్థాయిలో దూసుకెళ్తుంది. మొత్తం అమ్మకాల పరిమాణంలోను, కొత్తగా వచ్చే మోడల్స్ లోనూ యువిల వాటా 68-70 శాతంగా ఉండనుంది అని క్రిసిల్ రేటింగ్స్ సీనియర్ డైరెక్టర్ అనుజ్ సేథి తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం ప్యాసింజర్ వాహనాల అమ్మకాల్లో దేశీయ మార్కెట్ వాటా 85 శాతంగా ఉండగా, మిగతా వాటా ఎగుమతులది ఉంది. కొత్త మోడల్స్ ప్రవేశపెట్టినా, బ్యాటరీ ఖరీదు తగ్గినా అధిక రేట్లు, ఒక మోస్తరు ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు, రేంజ్‌పరమైన అనుమానాల కారణంగా ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాల వృద్ధి 3-3.5శాతానికి పరిమితం కావచ్చు. పట్టణ ప్రాంత యూజర్లు దీన్ని రెండో కారు కింద ఒక ఆప్షన్‌గా




మాత్రమే పరిగణించ వచ్చు. లో బేస్ కారణంగా గతేడాది ఈవీ సెగ్మెంట్ రెట్టింపయి నప్పటికీ ఆ తర్వాత వృద్ధి నెమ్మదించింది. టెస్లా సహా గ్లోబల్ ఈవీ మోడల్స్ రావడం వల్ల ప్రీమియం సెగ్మెంట్లో పోటీతీవ్రతరమవుతుంది. కస్టమర్ల అంచనాలు పెరిగిపోతాయి. కాబట్టి దేశీయ తయారీ సంస్థలు వేగవంతంగా కొత్త టెక్నాలజీలకు అప్‌గ్రేడ్ కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే ప్రస్తుతం భారీ టారిఫ్‌లు ఉన్నందున దిగుమతులు వెల్లువెత్తకపోవచ్చు. రాబోయే రోజుల్లో వడ్డీ రేట్ల తగ్గింపు వేగం, ఈవీల వినియోగం, సరఫరావ్యవస్థపరమైన షాక్‌లు మొదలైనవి చిప్‌లు, బ్యాటరీ సెల్స్ లభ్యతపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

### అక్షయ తృతీయ రోజు భారీగా

## పెరిగిన పసిడి ధరలు

**ముంబై, ఏప్రిల్ 30:** అక్షయ తృతీయ వేళ బంగారం ధరలు భారీగా పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధరపై రూ.1,050 పెరిగి రూ.99,450కి చేరుకుంది. 99.9 స్వచ్ఛత కలిగిన మేలిమి బంగారం అంతకుముందు ధరపై రూ.1000 తగ్గి రూ.98,400కు పడిపోయింది. అయితే, అక్షయ తృతీయకు ఒక్క రోజు ముందు మళ్లీ పూర్వస్థితికి చేరుకుంది. 99.5 స్వచ్ఛత కలిగిన బంగారంపై ఏకంగా రూ.1,100 పెరిగింది. దీంతో 10 గ్రాముల ధర రూ.99 వేలకు చేరుకుంది. అంతకు ముందు ముగింపు సమయానికి ఈ ధర రూ.97,900గా ఉంది.

గతేడాది డిసెంబర్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ. 78,950గా ఉండేది. ఈ ఏడాది ఇప్పటి వరకు రూ. 20,500 (26 శాతం) పెరిగింది. మరోవైపు, వెండి ధర కూడా భారీగా పెరిగింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.